# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

[*Part II—Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Fourteenth Day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the* 16*th April*, 1957

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

**Questions and Answers**

(See Part I)

## Hunger strike by the Secretary of National Tobacco Company Workers Union.

మిస్టర్ స్పీకర్:—రత్న సభాపతిగారు వెంకటస్వామి అనేటువంటి ఆయన workers యొక్క తగాదాలలో ఉపవాసము చేస్తున్నానని బెదరిస్తున్నారు గనుక ఆ విషయము మంత్రిగారికి నోటీసుకు తీసుకు వస్తున్నానని చెప్పినారు.

" That Shri K. Venkataswamy, Secretary of the National Tobacco Company Workers, Guntur had given a notice that he would go on hunger strike from 12-4-1957 for the redressing the workers' grievances that have been pending for two years and therefore a serious situation might arise involving the life of a man and consequent unrest amongst the labourers."

ఉపవాసము చేస్తున్న విషయము ఏది వచ్చినా అసలు దానిని ఈ సభవారి యెదుట పెట్టడానికి నాకు ఇష్టంలేదు. కనుక ఆ ఉపవాసము అనే మాట లేకుండా వాళ్ళకు ఏమేమి grievances ఏవేవి ఉన్నాయో వాటిని గౌరవ సభ్యులందరు సహకరించి మంత్రులతో చెప్పినట్లయితే బాగుంటుంది. ఇందులో ఉపవాసము అనే మాట ఉన్నది. గనుక దీనిని అసలు ఊరికనే త్రోసి వేస్తున్నాను. ఈ సందర్భంలో నేను ఒకటి మాత్రము suggest చేస్తున్నాను. Industries & Labour Minister గారు రేపు గుంటూరుకు ..

*శ్రీ కె. వి. యస్. పద్మనాభరాజు (రేవిడి) :—అధ్యక్షులవారు ఇప్పుడు ఒక adjournment motion లో ruling ఇస్తూ ఉపవాసాన్ని ఖండిస్తున్నాను, ఎప్పుడు కూడా అటువంటి దానిని allow చేయను అని అన్నారు. అంతేకాదు నిన్న adjournment motions సందర్భంలో కూడ సత్యాగ్రహాలు చేస్తూ ప్రభుత్వాన్ని threaten చేసేటటువంటి విషయాలు నేను ఎప్పుడూ accept చేయను అని అన్నారు. ఇలాంటి rulings ఇచ్చే పరిస్థితులలో మాలాంటి సభ్యులకు చాలా కష్టంగా యున్నది. ఇది మా తాలూకు హక్కులకే చాలా భంగంగా యున్నది. అధ్యక్షులవారు ఇటువంటి రూలింగ్సే ఇస్తాము అనేట్లుగా ఉంటే, దీనికి మా protest కూడ తెలియబరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—తమ protest తెలుసుకొన్నాను. అయితే నా rulings కే నేను గట్టిగా ఉన్నాను. ఇది democracy కనుక violence తో గాని non-violence తో గాని ఏవిధమైన threats ఇచ్చి ప్రభుత్వాన్ని మార్చడానికి వీలు లేదు. ఏ విషయమైనప్పటికీనీ, దానిని గురించి ఆందోళన చేయవచ్చును, తీర్మానాలు పెట్టవచ్చును, ప్రశ్నలు అడగవచ్చును, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకో వచ్చును, అర్జీలు ఇవ్వవచ్చును. అంతేగాని ఈ విధంగా threats చేయడం మంచిది కాదు. మనము క్రొత్తగా democracy ని స్థాపించుకొన్నప్పుడు, నేను సరియైనటువంటి democratic ruling ఇవ్వవలసి వచ్చింది కాబట్టి, ఆ విధంగా ఇచ్చాను. దీనికి మీ protest కూడా విన్నాను. అయితే నేను మాత్రము మీతో ఏకీభవించాను.

*శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ (చినకొండూరు) :— On a point of order, Sir, అధ్యక్షులవారు ruling ఇచ్చిన తరువాత ఏ సభ్యుడుగాని ఆ ruling కు విరుద్ధంగా protest చేయవచ్చునా అనేదానిమీద మీ రూలింగు కోరుతున్నాము. Ruling ఇష్టంలేకపోతే House నుంచి వదలి పోవచ్చును. కాని protest చేయడానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో తమ ruling ఇవ్వవలసిందని కోరుతున్నాను.

*శ్రీ కె. వి. యస్. పద్మనాభరాజు :—అధ్యక్షా, తమరు ఇచ్చినటువంటి రూలింగునకు మా protest తెలియపరచాము. అయినప్పటికీ తమరు అదే ruling follow అవుతామని చెప్పుతున్నారు. కాబట్టి నేను House నుంచి వెళ్ళిపోతున్నాను.

[Sri K.V.S. Padmanabha Raju, Sri B. Rathnasabhapathi and 2 other Members withdrew from the House.]

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, తమరు ruling ఇచ్చేటప్పుడు, మా దృక్పథాన్ని కూడా తెలుసుకొని ruling ఇస్తే బాగుంటుంది. అందువల్ల దీనిమీద ruling ఇవ్వకుండా మేము చెప్పేది కూడా విని తరువాత ruling ఇవ్వవలసిందని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ :—ప్రొటెస్టు అంటే వెంకటేశ్వర్లుగారు అనేది ఏమంటే, మెంబరు ప్రొటెస్టు చేసినప్పుడు స్పీకరు ఏమిచేయవలెను అనే విషయం ఆలోచిస్తాను.

## Business of the House

సంక్షేమలు, కార్మిక శాఖల మంత్రి (శ్రీ వి. బి. రాజు) :—రేపు స్టేటుమెంటు ఇచ్చేసంగతి చెప్పుతామన్నారు.

మిస్టర్ స్పీకర్ :—రేపు లేబరు మినిస్టరుగారు, స్ట్రైకును గురించి ఇచ్చిన నోటీసు విషయమై స్టేటుమెంటు ఇస్తామన్నారు. పేపర్సులో చాలా వార్తలు పడుతున్నాయి. ఆ విషయాలన్నింటి గురించి రేపు సమగ్రంగా లేబరు మంత్రిగారు, హోం మంత్రిగారు కూడా—గుంటూరులో ఉండే strike సమస్యగురించి అక్కడ వర్కర్సు ఏమి అడుగుతున్నారో, ఎవరు కొట్టారో, ఏమి దౌర్జన్యాలు జరుగుతున్నాయో, పేపర్సులో ఏమి వార్తలు పడుతున్నాయో, ఉద్యోగస్థులు ఏమి చేస్తున్నారో స్టేటుమెంటు చేస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను. ఉభయులు రేపు చేస్తారా? లేక ఇంకొకరోజు పెట్టుకుంటారా?

శ్రీ వి. బి. రాజు :—రేపు స్టేటుమెంటు ఇస్తామని చెప్పాముకదా.

మిస్టర్ స్పీకర్ .—ఉభయులూ రేపుయిస్తే సరిపోతుంది.

## Half-an-hour Debate re : Teacher Pupil ratio in Elementary Schools

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా! 251 వ ప్రశ్న ఎలిమెంటరీ స్కూల్సు టీచర్ pupil ratio గురించి Half-an-hour debate కావాలని అర్థించాము. అది allow చేయాలని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్ :—చాలా రోజులుగా ఆ విషయం ఎన్నిసార్లో యీ సభలో వచ్చింది. దానిని గుర్చించి తిరి half-an-hour discussion అవసరం ఉండదు. క్లైమ్ షేస్టు గనుక దానిని 'allow చేయుటలేదు. అది , మామూలుగా గవర్నమెంటువారి పాలసీగా ఉన్నది. • దానిని మార్చవలసినదని సభ్యులు కోరుతున్నారు. వారు నెమ్మదిగా ఆలోచించాలి. ఇప్పుడు half-an-hour discussion వల్ల వచ్చేలాభం ఏమీ లేదు గనుక దానికి time ఇవ్వటంలేదని నేను విచారం తెలియజేస్తున్నాను.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా! మీరు ఈ రూలింగ్ ఇచ్చిన తరువాత ప్రభుత్వపాలసీ అని వారు చెప్పకుండా మీరే చెప్పుచున్నారు ఒక వేళ అట్లాంటి పాలసీ ఉంటే దానివలన retrenchment వస్తుంది గనుక, దానికి మా తీవ్ర అసమ్మతిని తెలియ జేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :—సరే, దానికేమి, వారి ఇష్టం, మీ ఇష్టం.

శ్రీ జి. యల్లమందారెడ్డి (కనిగిరి) :— On a point of submission, Sir, తమకు 74 వ రూలు క్రింద Adjournment Motion, urgent, public important matter అని పంపి ఉన్నాము. ఇప్పటికి అయిదు రోజులు అయినది. అది ఏమి చేసినారు?

మిస్టర్ స్పీకర్ :—సమావేశం ముగిసేలోపల వస్తుంది. దానికి ఈ ఆఫీసునుంచి నోటు పెట్టాలి. మంత్రులకు తెలపాలి. ఎన్నో విషయాలు చూడవలసియున్నది. అందువలన, ఐదు రోజులయింది, ఆరు రోజులయింది అంటే నేనేమి చేయలేను. అవి వరుసగా వస్తాయి.

ఇక పాలసీ విషయంలో ఒక ఏర్పాటు ప్రభుత్వం చేసుకొన్నప్పుడు దానిని అది మార్చుకో వచ్చును. దానికి అభ్యంతరం లేదు. అది వేరే సంగతి. పాలసీ కాదు అని నేనుకాక ఎవరుచెప్పతారు? పాలసీ అవునా కాదా అని నేనే చెప్పాలి. రూలింగ్ ఇవ్వమని అడుగుతారు. అదీ అడగకముందే నేను చెప్పాను. ఇన్నిఏండ్లు ఇట్లా ఉండవలెను, ఈ విధముగా ఉండవలెను, అని ఉన్న Cabinet, అన్నికూడా పాలసీ విధానమేతప్ప ఇంకొకటని గ్రహిస్తే అది పొరపాటు, అదినా రూలింగ్. ఇప్పటికీ అదే రూలింగ్.

## Modification Ten-Year Rule for admission to First Form

మిస్టర్ స్పీకర్ :—తరువాత విషయం—10 సంవత్సరములలోపు వాళ్ళను చేర్చుకోకుండా ఏజ్ లిమిట్ పెట్టారని, అందులో చాలా చిక్కులు వస్తున్నాయని నరసింహాప్పారావుగారు చెప్పు చున్నారు. ఇదివరకు చాలాసార్లు వస్తున్న విషయమే అదీ. దానిని గురించి ఎజుకేషన్ మినిస్టరుగారు చెబితే బాగుంటుంది. లేదా ఇప్పుడు హోం మినిస్టరుగా ఉంటున్నవారి కాలంలో యిది జరిగింది. వారైన చెప్పితే బాగుంటుంది.

"Owing to several representations made to me by many citizens, and in the interests of a popular Government, it is highly desirable to modify the present orders of fixing 10 (Ten) ages limit for boys seeking admission into Secondary Schools privately in a suitable manner for the following reasons :—

(1) The intelligent children who are below 10 years cannot seek admission privately till they complete 10 years.

This is a great injustice done by the Government to these innocent children, and it is quite unjust to check the progress of these pupils who are the future citizens of Bharat.

(2) Free scope should be given to the parents for educating their children even in a free democratic country like India, but not imposing hard and fast rules in fixing the age at the first stage of Secondary Education because it does not serve any useful purpose.

(3) Everywhere in the State there is discontent among the parents who are also part and parcel of the State.

(4) Age restriction is quite necessary only for those seeking an appointment, but it is unsound to demand a certain age in the line of education especially at the First Form stage.

(5) In no other State this fixation has generally been observed.

Hence I request the hon. Minister for Education to review the whole thing once, and modify the orders in a convenient manner for students of below 10 years seeking admission privately at First Form stage at least next School year June 1957.

హోం మంత్రి (డాక్టర్ బి. గోపాలరెడ్డి).—అధ్యక్షా! ఈ విషయంలో చర్చలు, కర్నూలులో శాసనసభ ఉన్నప్పుడు చాలా జరిగినాయి. ఇది కేవలం ఆంధ్ర దేశమునకు సంబంధించిన విషయమేకాకుండా యావద్భారత దేశమునకు సంబంధించిన విషయం. School Final కు వచ్చేటప్పటికి 15 సవత్సరములు ఉండాలని అక్కడి Government of India వారి Educational Council యొక్క నిర్ణయం జరగడం, తరువాత ఇక్కడ Local Educational Advisory Committee వారిని సంప్రదించి ఈ రకంగా చేయటం జరిగింది. 1st form కు వచ్చేటప్పటికి 9 సంవత్సరములు ఉంటే చాలుననే భావం కూడా All India Council వారు నిర్ణయించిన దానికి తక్కువగా ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయం చేసినారు. అందువల్ల ఇబ్బందిలేదు. సరియైన age లో చదువుకొనుట మంచిది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా! ఇప్పుడే మీరు ఒక రూలింగ్ ఇచ్చారు, ఇటువంటి విషయాలన్నీ ఆలోచిస్తున్నామని; ఇవన్నీ adjournment motions కావని త్రోసేస్తున్నామన్నారు. మినిస్టరుగారిని అడగవలసిన అవసరంలేదని చెప్పారు. కాని అప్పారావు గారు అడిగిన విషయానికి ఇంకొక procedure కనిపిస్తోంది. ఇటువంటి విభిన్న procedure వలన మాలో ఇబ్బందిగా confusion గా ఉంటోంది. ఒక దానికి

ఒక పద్ధతి, ఇంకొక similar case లో ఇంకొక పద్ధతి అవలంబిస్తున్నారు. దీనివలన discrepancy కనబడుతోంది. ఇది సర్యైన పద్ధతికాదని అభిప్రాయ పడుతున్నాము. మాదానికి కూడ అదే పద్ధతి, అదే procedure అవలంబిస్తే మంచిదని సూచిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :—ఇటువంటివి ఉంటే ఛేంబరులోకివచ్చి నాతో మాట్లాడవలసినదే గాని ఈ సభలో raise చేస్తే contempt of the Speaker కూడా అవుతుందని మేస్ పార్లమెంటరీ ప్రాక్టీస్‌లో ఉన్నది. అందువల్ల స్పీకరు ఒక సారి చెప్పిన తరువాత దానిని protest చేయటం, తప్పు అని అనటం—సభ్యులెవరికీ వాక్కులేదు. గాని నాతోవచ్చి చెప్పవచ్చును. ఏమైనా లోపాలు ఉంటే సర్దుకుందాము. నాకు అభ్యంతరంలేదు. అటువంటివన్నీ ఛేంబరులోవచ్చి నాతో మాట్లాడవలసినదని గౌరవ సభ్యులను నేను కోరుతున్నాను. దీని విషయం ఏమైనా మార్పులు చేయాలంటే చేస్తాను. నాకు అభ్యంతరంలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా ! మీరు అనుకొన్నట్లు స్పీకరుగారి ఆర్డరును ఉల్లంఘించటంగాని, contempt అని తీసుకువచ్చి పెట్టడంగాని జరగలేదని విన్నవించు కొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :—అదీ ఒప్పుకొని ఆ subject close చేస్తున్నాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి (ఎమ్మిగనూర్) :—స్పీకరుగారు చెప్పినట్లు ఆ విధంగా వారు raise చేస్తే contempt క్రింద వస్తుంది, కనుక, ఆ విధంగా raise చేశారు— స్పీకరుగారు రూలింగ్ ఇచ్చిన తరువాత దానిని అమలులో పెట్టరా ?

మిస్టర్ స్పీకర్ :—అది అవసరంలేదు. సభ్యులకు చెప్పాము. ఇకముందు జాగ్రత్తగా చూసు కోవాలి. ప్రతిదానికి సీతారామయ్య కేసు మాదిరి పెడితే చాలా చిక్కులు వస్తాయి. Let us pass on to the next subject. ఇప్పుడు డిప్యూటీ స్పీకరును స్పీకరును ఎలెక్ట్ చేసుకొనవలసి యున్నది.

## Election of Deputy Speaker

*Mr. Speaker* :—Under Rule 8 read with Rule 7 (4) of the Andhra Legislative Assembly Rules, I have to first read out to the House the names of Members who have been duly nominated for the office of the Deputy Speaker, together with those of their proposers and seconders. They are :

| S. No. | Member nominated | Proposer | Seconder |
|---|---|---|---|
| 1. | Sri Konda Lakshman Bapuji. | Sri P.V. Narasimha Rao. | Sri B. Rajaram. |
| 2. | Sri Konda Lakshman Bapuji. | Sri Pidathala Ranga Reddi. | Sri K. Seethaiah Gupta. |

As only one Member, namely, Sri Konda Lakshman Bapuji has been nominated, under Rule 8 read with Rule 7 (4) of the Andhra Legislative Assembly Rules, I declare that Sri Konda Lakshman Bapuji is duly elected to the office of Deputy Speaker. (Cheers).

ఇప్పుడు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీగారు డిప్యూటీ స్పీకరుగా ఎన్నిక అయినారు. నేను వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. కొన్ని సంవత్సరాల నుంచి నేను వారిని ఎరుగుదును, కడు సమర్థులు, లాయరు, యీ ప్రొసీజరు మొదలయినటువంటివి తెలిసిన వారు చాలా ఉత్సాహవంతులు, కష్టపడి పని చేస్తారు. ప్రజాసేవలో బాగా నిమగ్నులై ఉన్నటువంటివారు. వారు డిప్యూటీ స్పీకరుగా ఉండటం నాకు సంతోషం. ఎందుకంటే నాకు కుడి భుజముగా వారి సహాయము పొందవలసి యున్నది. అది నాకు వ్యక్తిగతంగా సంబంధించిన విషయం వారు ఏకగ్రీవంగా డిప్యూటీ స్పీకరుగా ఎన్నుకొనబడినందుకు నా సంతోషమును వెలిబుచ్చుచూ వారిని నేను అభినందిస్తున్నాను.

రివెన్యూ మంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి) :—అధ్యక్షా, గౌ. సభ్యులైన శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీగారు సుప్రసిద్ధులైన క్రిమినల్ లాయరు ప్రారంభంనుంచి, ఇంతవరకు కూడా వారు గొప్ప క్రిమినల్ లాయరని ప్రసిద్ధిచెందినవారు. అంతేకాకుండా హైదరాబాదు స్వాతంత్ర్య ఉద్యమములో వారు చాలా గట్టిగా పనిచేసి దేనికీ వెనుదీయకుండా ధైర్య స్థైర్యములతో పని చేసినవారు. ప్రజాహిత కార్యములలో అనేక రంగాలలో పని చేస్తూ వచ్చారు. మొన్నటి ఎన్నికలలో వారు తీసిన కరపత్రమువలన 30 కంటే ఎక్కువ ప్రజాహిత సంస్థలతో వారు పని చేసిన విషయం అందరికీ స్పష్టంగా తెలిసినదే. వారు ఏ పనినైనా మంచిగా పరిష్కారం చేసి సాధించుటకొరకు, ప్రయత్నం చేయ తలబెట్టితే, దానికి ఎన్ని కష్టాలు వచ్చినా వెనుదీయక సాధించుటకొరకు ప్రయత్నంచేసే అలవాటు కలవారు. వారు హైదరాబాదులో క్రిమినల్ లాయరుగాను, మరియు చేనేత పారిశ్రామిక రంగములో ప్రముఖ పాత్రను వహించియుండి యున్నారు ప్రత్యేకంగా Deputy Speaker పదవికి ఆత్మవిశ్వాసము, ధైర్యము అవసరము గనుక యీ రెండు గుణములు కూడ సంపూర్ణముగా వారికి వున్నవని అంటున్నాను, వారు యీ సభకు

Deputy Speaker గా ఎన్నుకున్నందులకు వారికి నా అభినందనములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :—అధ్యక్షా, ఈ సభలో Opposition Party గా వున్న మా పార్టీ తరపున కొండా లక్ష్మణ్ గారిని యీ సభకు Deputy Speaker గా వారిని హృదయ పూర్వకముగాను, ఏకగ్రీవముగాను ఎన్నుకున్నందులకు వారిని నేను అభినందిస్తున్నాను. వారు ఈ స్టేటులో క్రిమినల్ లాయరు అని చెప్పారు. అందువల్ల మనకు వుండే యీ సభా కార్యక్రమములు జరపడములో కూడ వారు మనకు ఎంతో ఉపయోగ కరముగా ఉంటారని ఆశిస్తున్నాము. వారు ఎక్కువగా May's Parliamentary Procedure యితర దేశములలో ఏ విధంగా నడపబడుతున్నదో అదీ అంతా బాగుగా చదివి తెలుసు కోటానికి వారికి ఎక్కువ ఓపిక, అవకాశములు కూడ వున్నవని నేను పూర్తిగా ఆశిస్తున్నాను వారు ఈ సభలో అన్ని విధములుగా సభాకార్యక్రమములు నడపడములో మాకు ఎక్కువగా సహాయపడుతూ ప్రజాస్వామ్య సూత్రాలను ఎక్కువగా అమలు జరుపుతారని ఆశిస్తున్నాను. ముఖ్యంగా నేను వారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటేన యీ రోజున Speaker గా గాని Deputy Speaker గా గాని అధ్యక్ష స్థానములో కూర్చున్నప్పుడు ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులకు హక్కులను రక్షించి కాపాడవలసిన అవసరమున్నది. కాని వారు ముఖ్యంగా కాపాడవలసినదీ ప్రభుత్వపక్ష సభ్యులయొక్క హక్కులు మాత్రము కాదు. వారికి అలవిమాలిన బాధ్యత ఈ సభలో వున్నది. అందువల్ల, వారి విషయము వారే చూచుకోగల స్థితిలో వారు వుంటారు ప్రతిపక్ష సభ్యులయొక్కయు మిగిలిన సభ్యుల యొక్కయు హక్కులను కాపాడవలసిన బాధ్యత స్పీకరుమీద వున్నదని మాత్రము నేను వారికి తెలియజేస్తున్నాను. సభ్యుల హక్కులను వారు ముఖ్యంగా గుర్తించి, అవి దృష్టిలో పెట్టుకొని వాటిద్వారా మాకు చేదోడువాదోడుగా వుంటారని ఆశిస్తూ మరొకసారి వారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినందులకు వారిని నేను అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ పి నరసింహాప్పారావు (పాలకొండ) :—అధ్యక్షా, ఈ రోజున మా పార్టీతరఫున శ్రీ కొండాలక్ష్మణ్ గారిని యీ సభకు డిప్యూటీ స్పీకరుగా ఎన్నుకున్నందులకు వారిని నేను అభినందిస్తున్నాను.

( Interruption ) మీ పార్టీతరఫునా ?

శ్రీ పి. నరసింహాప్పారావు :—అవును మా పార్టీతరఫుననే. శ్రీ కొండాలక్ష్మణ్ గారు చాలా కుర్రవాడు, కుర్రతనములో ఉండిననూ వారు యీ డిప్యూటీ స్పీకరు పదవిని బాగా నిర్వహిస్తారని మాకు గట్టి నమ్మకము వున్నది. వారు 24 గంటలు పని చేయగలరని మా విశ్వాసము. అంతే కాకుండా వారు Backward Classes నుంచి వచ్చారు. ఆయన అన్ని విధాలుగా కూడ కమ్యూనిస్టులకే హెచ్చు సదుపాయములు కలుగజేసి, వారిని మాకు సభాకార్యక్రమ నిర్వహణలో అన్ని విధములా సౌకర్యాలు కలుగజేస్తూ, మాకు చేదోడువాదోడుగా తోడ్పడ గలరని ఆశిస్తూ, వారిని మా పార్టీతరఫున నేను అభినందిస్తున్నాను.

శ్రీ బసవ మానయ్య (అందోలు) :—అధ్యక్షా, శ్రీ కొండాలక్ష్మణ్ గారు నవయువకులు, నాకు చిరకాల పరిచితులు. ఈ సభలో సభ్యులుగా వున్న అయిదు సంవత్సరములనుంచే కాకుండా

ప్రకృతియుక్తమైన భావాలు కలవారు. [illegible] సహాయం పడేవారు. పార్టీ విచక్షణ లేకుండా ఉండే వారు. యువక భావాలు కలిగిన వారు. ప్రకృతియుక్తమైన విచారణలు చేసేవారు, పేదలపైన ఆదరణ, న్యాయ బద్ధముగా సహాయము చేయుటలో పక్షపాతము లేనివారు. ఇలాంటి విశేషమైన సద్గుణములుగల వీరు ఈ సభకు Deputy Speaker గా ఏకగ్రీవముగా ఎన్నుకో బడుట మనము మిక్కిలి హర్షించదగ్గ విషయము వారికి నాకు ఉన్న చిరకాల పరిచితముబట్టి వారిని నేను స్వాగతము చెప్పుతున్నాను వారు ప్రజలయందు ఆదరాభిమానములతో, ప్రగతి యుక్తముగా నిష్పక్షపాతముగా వ్యవహరించేవారు. వారిని ఈ సభకు డిప్యూటీ స్పీకరుగా ఎన్నుకున్నాము గనుక వారు ఈ సభాకార్య క్రమములు జరిపించడములో పార్టీ విచక్షణ లేకుండా, పక్షపాత రహితముగా తమ విధులను నిర్వహిస్తారని ఆశిస్తూ, వారియొక్క యశస్సును అభివృద్ధిని కోరుతూ విరమిస్తున్నాను

శ్రీమతి సీతాకుమారి (బొబ్బిలివాడ) —అధ్యక్షా, శ్రీ కొండాలక్ష్మణ్‌గారిని యీ రోజున ఈ శాసనసభలో ఉపాధ్యక్ష పదవికి ఏకగ్రీవముగా ఎన్నుకొన్నందులకు మా స్త్రీ మెంబర్లు అందరి తరఫున నేను వారిని అభినందిస్తున్నాను ఒక విధముగా మేము కూడా వెనుకబడిన వర్గానికి చెందినవారము. మెంబర్లుగా ఇక్కడ వుంటున్నాము. గనుక వారు మా యందు దయయుంచి మాకు కూడ సభా కార్యక్రమ నిర్వహణంలో తగినంత ఉత్సాహము నిస్తూ, కార్యక్రమములు చక్కగా జరుపుతారని ఆశిస్తున్నాము.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—అధ్యక్షా, మిత్రులు శ్రీ కొండా లక్ష్మణ్‌గారు యీ సభకు డిప్యూటీ స్పీకరుగా ఎన్నుకోబడినందులకు వారిని నేను అభినందిస్తున్నాను. ప్రజాహిత రంగములో వారికిగల చిరకాల అనుభవములను గురించి మన రెవెన్యూమంత్రి వెంకటరంగారెడ్డిగారు వివరముగా చెప్పారు మనకు ఆంధ్రప్రదేశ్ స్టేటు నిర్మాణము తోటి కొండాలక్ష్మణ్‌గారి పరిచయము కాకుండా, చాలాకాలముగా వారికి నాకు వున్న పరిచయమును బట్టి వారు ఏ కార్యక్రమమునైన చేపట్టినా అదీ అతి సమర్థతతో నిర్వహించటానికి ప్రయత్నించే వారిలో వారు ఒకరు. అంతేకాకుండా యీ డిప్యూటీ స్పీకరు పదవి కూడ వెనుకబడిన వర్గమువారైన వారికే లభించినది. ఈ పదవిని వారు తగు శక్తి సామర్థ్యములతో నిర్వహిస్తారా, లేదా అనే అనుమానానికి ఆస్కారము లేకుండా వారు ఈ సభాకార్య క్రమములు విధులు మొత్తము సభ్యులందరు సంతోషించేరీతిగా నిర్వహించగలరని నాకు సంపూర్ణమైన విశ్వాసము వున్నది. ముఖ్యంగా అధ్యక్షులవారైన మీకు కూడ వారు చేదోడువాదోడుగా యుండి మీమీదయున్న ఈ కార్యభారాన్ని తగ్గించగలుగుతారని నా నమ్మకము. వారికి యీ డిప్యూటీ స్పీకరు పదవి లభించిన ఈ సదవకాశముతో ప్రభుత్వ పక్షము అనే ధోరణి లేకుండా సభ్యులయొక్క హక్కులను సభాకార్యక్రమ నిర్వహణలో పరిరక్షించటానికి పూనుకుంటూ రావాలని కోరుతున్నాను. వారు ఆ విధంగా చేస్తారని నేను విశ్వసిస్తున్నాను.

శ్రీ పి శ్రీరాములు (దుగ్గిరాల): —అధ్యక్షా, శ్రీ కొండాలక్ష్మణ్‌గారు తెలంగాణా నియోజక వర్గమునుంచి ఎన్నికైన సభ్యులు. అందులో వారు వెనుక బడిన జిల్లాలనుంచి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా వారు ఈ సభకు డిప్యూటీ స్పీకరుగా ఏకగ్రీవముగా ఎన్నిక అయినందులకు మనందరము హర్షించదగ్గ విషయము. అందుకు నేను వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

వారు వృద్ధులుగా వుండే ఈ సభకు అధ్యక్షులుగా వున్న సమయములో, శ్రీ లక్ష్మణ్‌గారు డిప్యూటీ స్పీకర్ పదవిలో ఉండి మీకు చేదోడువాదోడుగా సహాయ పడుతూ ఉండ గలరు. వారు యువకులు, ఉత్సాహవంతులు, సమర్థులు కూడా. మీకు కావలసినంత సహాయము వారు చేయటానికి మంచి అవకాశము ఏర్పడింది కనబడుతున్నది కూడ. అటువంటి సమర్థులు డిప్యూటీ స్పీకరుగా మీకు దొరకడము మీ అదృష్టము, మా అదృష్టము కూడా అని నా భావన. అందుచే వారిని నేను ప్రత్యేకముగా అభినందిస్తున్నాను.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ :—అధ్యక్షా, ఈ సభకు నన్ను డిప్యూటీ స్పీకరుగా ఏకగ్రీవముగా సభ్యులందరు ఎన్నుకున్నందుకు, వారందరికీ నేను హృదయపూర్వకమైన ధన్యవాదముల తెలియ జేస్తున్నాను ఈ సందర్భములో కొందరు మిత్రులు, పెద్దలు నాయొక్క మంచి గుణములు యోగ్యతలను గురించి చెప్పారుకాని యీ సమయముచెడులను చూపించేది కాదు. ఎప్పుడైతే నేను అధ్యక్ష స్థానములో కూర్చుని సభా కార్యక్రమములను నిర్వహించే అవకాశము నాకు కలుగుతుందో, అట్టి సమయములో నేను చేసే కార్యనిర్వహణ ఏమెంబరుకైనా సమాధానముగా వుండేట్లు సాగించలేకపోతే అప్పుడు నాలోవున్న లోపాలు కనిపిస్తాయని నేను అనుకుంటున్నాను. అయితే యీ సమయములో మాత్రము ఎక్కువ లోపాలు నాలో కనబడకుండా నడచుకొనటానికి ప్రయత్నము చేయగలనని నేను సభ్యులందరికి హామీ ఇస్తున్నాను.

ఇక పోతే, పార్లమెంటరీ వ్యవహారములలో నాకు చాలా అనుభవము ఉన్నదనే విషయము కాదు. కాని అధ్యక్షులవారి అభిప్రాయమును గమనించుకొని నేను తప్పకుండ నా అనుభవమును ఉపయోగించుకునే ప్రయత్నము చేయగలను నాకు వున్న కొద్ది అవకాశములోనే నేను ఈ కార్య భారమును సభ్యులనుంచి ఏవిధమైన అపోహలు రాకుండా నిర్వహించే అవకాశము కలుగుతుందో లేదో గాని, నేను మాత్రము నా విధులను పక్షపాతము లేకుండ నిర్వహించగలనని నేను మరొకసారి సభ్యులందరికి హామీ యిస్తున్నాను అయితే ప్రతిపక్షసభ్యులు వారియొక్క హక్కులు ఎక్కువగా కాపాడాలని కోరుతున్నారు వారి హక్కులను కాపాడే ప్రయత్నము నేను చేస్తానుకాని దానితోబాటు Treasury benches ఉన్నవారికి నేను కేవలము పక్షపాతముతో opposition side వారికే ఎక్కువగా సహాయపడుతూ వ్యవహరిస్తున్నానన్న భావము వారిలో కలగనివ్వకూడదని నా అభిప్రాయము. నేను మాత్రము సభ్యులను ఏ పక్షమువారైనను, అందరిని సమాన దృష్టితో న్యాయము కలిగేటట్లు అన్ని విధముల ప్రయత్నము చేస్తాను. ఈ దినము నన్ను మీరందరు ఏకగ్రీవముగా యీ సభకు డిప్యూటీ స్పీకరు పదవికి ఎన్నుకున్నను, ఈ ఎన్నికతో సరిపోదు. మీ అందరికి నచ్చేటట్లుగా బజావుచేసే ప్రయత్నము నా చర్యలవల్ల చేస్తానని మరొకసారి మీకు తెలియజేస్తూ నన్ను ఏకగ్రీవముగా ఎన్నుకున్నందులకు మీకందరికి నా ధన్యవాదములను తెలియ జేస్తున్నాను.

## The Andhra Pradesh General Sales Tax Bill, 1957.

ఆర్థిక మంత్రి (శ్రీ కె. వెంకటరావు) :—మొన్న నేను మాట్లాడడం ప్రవేశపెట్టడము జరిగింది. ఇక సభవారు discussion చేసి దానిని Select Committee కి పంపించేటట్లు, ఆపేర్లు తమకు పంపిస్తున్నాను.

*Sri M. Rajeswara Rao* (Divi-Reserved):—Sir, I rise on a point of order. I think the motion relating to the Andhra Pradesh General Sales Tax Bill was moved, and it is now before the House. Under Article 371 of the Constitution of India read with Section 22 of the States Reorganization Act, the President of India has to constitute regional committees for the States of Andhra Pradesh and Punjab. We, the members of the House, do not know whether such Committees have since been constituted. As per the terms of the agreement entered into between the leaders of Andhra and Telangana and embodied in a paper placed on the tables of both the Legislatures, we were told that any legislation affecting the interests of Telangana will have to be referred to the Regional Committee before it is introduced in the House. I would like to know from the Chair whether the proposed Bill which, I suppose, would materially affect the interests of Telangana, has been referred to the Regional Committee, if constituted; if not, whether we can properly deal with the Bill before the same is referred to such a Committee. I would like to have a ruling on this point.

*Mr. Speaker*:—I would request the hon. Finance Minister to tell the House something about this.

*శ్రీ కె వెంకటరావు:—దానిలో చెప్పినటువంటి విషయాలు చాల సుస్పష్టంగా ఉన్నాయి. ఆంధ్రకు ఉపకారం జరిగి తెలంగాణాకు అపకారం జరుగకుండాను, తెలంగాణాకు ఉపకారం జరిగి ఆంధ్రకు అపకారం జరగకుండా ఉండే విషయంలో gentlemen's agreement గాని, రెంటిని కలిపి ఒకేరకమైన పద్ధతిలో వ్యవహారం చేసేటప్పుడు అసలా agreement యొక్క ఊహేలేదు అందుచేత దీనిని గురించి గౌరవ సభ్యులకుగల conception నే wrong. అందుచేత ఈ సందర్భములో తమరు చర్యతీసుకోవలసిన విషయంకాదు. పైగా Constitution కు సంబంధించినటువంటి విషయం కూడాకాదు.

*శ్రీ వి. బి. రాజు:—ఇప్పుడువారు point of order క్రింద తీసుకొచ్చిన విషయం ఏమిటంటే—Constitution లోను States Reorganisation Act లోని provisions కు సంబంధించి ఈ బిల్లు Regional Committee కి పంపబడ్డదా? లేదా? అని Gentlemen's agreement కు ఈ విషయానికి సంబంధములేదు. Gentlemen's agreement అనేది private agreement. House ముందు రాలేదు. House ముందు ratify కాలేదు. Table మీద కాగితం పెట్టబడింది. House లో ఈ విషయం చర్చించవలెనా, లేదా, అని మేము చర్చించినాము పార్లమెంటులో. కాగితము బల్లమీద పెట్టారని అన్నారు. దాని విషయంతో ప్రభుత్వము, ముఖ్యమంత్రి అందరు కూడా

తెలంగాణాకు ఏమి నష్టము కలుగకుండా చేస్తారు దీనిలో constitution point ఏమీలేదు. Regional Committee ఏర్పడినప్పుడు దానికి సంబంధించిన rules తయార్లు చేయాలి. అదంతా వారు చేయనంతవరకు ఇక్కడే ఈ వ్యవహారం అంతా అయిపోవాలనేటటువంటి ప్రమేయం ఏమీలేదు. ఇక్కడ జరగవలసిన కార్యకలాపం జరగుతూ ఉంటుంది. ఇప్పుడు మనముందుకు తేబడిన బిల్లు constitution కు విరుద్ధముగా లేదు. Constitution కు లోబడే ఉన్నది.

*Sri M. Rajeswara Rao* :—I would like to clarify the position, because they have thought that I have raised a constitutional point. That is not the case.

*Mr. Speaker* : If necessary, I shall call upon the hon. Member to speak further Let him resume his seat.

*నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు (శ్రీ జె. వి. నరసింగరావు) :— Regional Committees constitute అయ్యేవరకు రాజుగారు చెపినట్లుగా Regional Committee ఎదుటకు ఆ విషయంపోవలెనాలేదా అనే ప్రశ్న ఉద్భవించదు.

మిస్టర్ స్పీకర్ :—ఈ సందర్భముతో ఇప్పుడు ruling ఇవ్వమంటున్నారు gentlemen's agreement, equity ఇవన్నీ న్యాయమే. ఇతర ప్రజలక నష్టము కలగకుండ, తెలంగాణ ప్రజలకు నష్టము రాకుండా వారు చూచుకుంటారు. ఇప్పుడు దేని ప్రకారం దీనిని ఆపవలెనో నాకు అసలు అర్థంకావడంలేదు. మామూలుగా Constitution లో తెలంగాణా అనే మాట లేదు ఏదో Regional Committee ఏర్పాటు అవుతుందని అన్నారు. ఏర్పాటు కానివ్వండి దానికి rules ఏవో వస్తాయి. Constitution ప్రకారంగాని S. R. Act క్రింద ఉన్న rules ప్రకారం కూడా దీనిని ఆపడానికి నాకేమి అధికారంలేదు ఈ ప్రకారం ఈ బిల్లు జరగవలసిందేనని ruling ఇస్తున్నాను.

*శ్రీ పి. సత్యనారాయణ (సామర్లకోట) :—అధ్యక్షా! ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టి నటువంటి అమ్మకము పన్ను చట్టమును Select Committee కి పంపించాలనే ప్రతిపాదనను నేను కూడా బలపరుస్తున్నాను కాని ఈ 4, 5 రోజులలోనే Select Committee విచారణ అంతా పూర్తిచేసి ఇది చట్టంగా కావాలని తొందర చేయడము నేను హర్షించ లేకపోతున్నాను. ఇప్పుడున్నటువంటి అమ్మకపు పన్ను చట్టములో, ప్రాంతీయ వస్తువులరీత్యా అమ్మకము పన్ను రేటును చూచిన, చాల లోతుకుపోయి చర్చించవలసిన విషయాలు చాల ఉన్నాయి. భారత దేశంలోని వివిధ రాష్ట్రాలలో పన్నుల యొక్క వ్యవస్థ ఏ విధంగా ఉన్నదో, ఈ పన్నుయొక్క వ్యవస్థ ఏ విధంగా ఉన్నదో సభ్యులు కొంతవరకైన మనస్సులో పెట్టుకొని, దీనిని గురించి తమ అభిప్రాయాలు చెప్పడం సమంజసంగా ఉంటుంది.

[*Mr. Deputy Speaker in the Chair*].

మన దేశ మొదటివారంలో పన్ను సంగ్రహణ కాబోతున్నాము. కాబట్టి ఇప్పుడు శాసనము చేసేటట్లయితే పాతదానిని నేను సూచిస్తున్నాను సిద్ధాంతరీత్యా ఇందులో ని విరుద్ధమైనటువంటి తేడాలుండేవు. ఈ sales tax అనేది ఎవరు వ్యాస్యమని, ... ప్రయోగాన్ని కాదమైనటువంటిదని, ముఖ్యంగా దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఉపయోగపడునటువంటి వనరులకు ఎక్కువ ప్రయోజనం, నాణకాలు కలిగించేటువంటి శాసనమని చాలకాలం క్రిందటనే తేలిపోయింది.

అంతే కాకుండా శాసనాలను అమలు జరిపేటప్పుడు చాలా తక్కువ ఖర్చుతో ప్రభుత్వం ఎక్కువ ఆదాయం తీసుకోడానికి వీలయ్యేటటువంటి వ్యవహారం యిది అంటకూడ తేలిపోయింది. అందుచేత ఇప్పుడేదైనా చర్చించవలసి వుంటే వివరాలలోకి పోయి ఒక్కొక్క item ను తీసుకొని దానియొక్క యోగ్యతను బట్టి దానిని చర్చించవలసి వుంటుంది. అందువల్ల time ఎక్కువకాక తప్పదు. అయితే కొన్ని అనాది విషయాలలో కాలానుగుణంగా వైఖరిలో మార్పు తీసుకు రావలసిన అవసరం గురించి చెప్పవలసి వుంటుంది. ఇప్పుడు రెండవ పంచవర్ష ప్రణాళిక ద్వారా dynamic గా పునర్నిర్మాణం చేసే విషయంలో ఒక అపూర్వమైన ప్రయత్నం మన భారత దేశంలో చేస్తున్నాము. మొదటి పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రాలలో వున్నటువంటి అమ్మకంపన్నుకు ఒక అర్థం వచ్చివుంటే రెండవ పంచవర్ష ప్రణాళికలో దాని అర్థం కాస్త విస్తృతం అవుతుంది. ఏదో ఖజానాకు 4 పైసలు ఎదనంగా రావడమే ప్రధానోద్దేశ్యముగా పెట్టుకొని ఈ అమ్మకంపన్ను అనేది మొట్టమొదట పెట్టి వుండవచ్చు. అలాగే కొంతకాలం అమలు జరిగి వుండవచ్చు. మొన్న మొన్నటివరకు ఆంధ్రరాష్ట్రంలోనూ హైదరాబాదు రాష్ట్రంలోనూ కూడా ఆ వైఖరిలోనే దానిని అమలు జరుపుతూ వుండవచ్చు కాని ఈవేళ అంతకంటె ఎక్కువ విలువ అయినటువంటి వైఖరికూడా దానిపట్ల మనం తీసుకో వచ్చు. పునర్నిర్మాణానికి కావలసినటువంటి అదనపు ధనమును సేకరించడము మాత్రమేకాకుండా వివిధ వర్గాలు ఉపయోగించేటటువంటి ముఖ్యమైన వస్తువుల ధరలకు దేశశ్రేయస్సు దృష్ట్యా ఏవిధంగా వాటిలోని హెచ్చుతగ్గులను తీసుకు రావడం అవసరం అని మనకు తోస్తుందో ఆ హెచ్చు తగ్గులను క్రమబద్ధం చేయడం విషయంలో ఇది చక్కని ఆయుధంగా మనకు పనికి వస్తుంది. ఈ price regulation రంగములో కూడ యిది ఒక చక్కని ఆయుధముగా కూడ పనికివస్తుంది. ఈ aspect ను అంత ఎక్కువగా గణనలోకి తీసుకొన్నట్లు ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి 4 schedules కూడా చూస్తే అందులో కనిపించలేదు. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ దృష్టి చాలా అవసరం. ఒక విధంగా చూస్తే socialist idealogy అంగీకరించినవారు సేల్సుటాక్సును ప్రప్రథమంగా ప్రపంచంలో ప్రవేశపెట్టడం దానినుంచి ఎక్కువ ప్రయోజనం పొందడం జరిగింది. 1930 వ సం. లో సోవియట్ యూనియన్ లో ప్రవేశపెట్టారు. 1939 సం. లో మనం మద్రాసులో ప్రవేశపెట్టాము. ఈ అమ్మకం పన్ను అనే టటువంటి వ్యవహారం దాదాపు సోవియట్ స్టేటుయొక్క ఆదాయంలో నూటికి 60 వంతులు వరకు వచ్చేటటువంటి ఆదాయం అనే విషయం కూడా తెలుస్తోంది. Excise పన్ను మొదలైన వన్నీ కూడా Sales Tax క్రింద

turn over tax' క్రింద అక్కడ మార్చేసినారు ఈ point నేను ఎందుకు చెబుతున్నానంటే సోషలిజమును స్థాపించడమనే విషయంలో సోవియట్ యూనియన్ కూ మనకూ ఉన్న పద్ధతి వేరు కావచ్చు. కాని మొత్తం మీద ఒక common factor ఉన్నది. అదీ సోషలిజం వైపుకు పురోగమిద్దామనే ఆశయం. వారంతా 30 సంవత్సరముల అనుభవంలో ఈ tax అంతా చక్కగా పెట్టుకొని ఇతర దేశాలకంటె కూడా త్వరత్వరగా ముందుకు ఎక్కువగా క్రొత్త పరిశ్రమలు, క్రొత్త ప్రాజెక్టులు పెట్టడం విషయంలోనే కాకుండా వర్గాలమధ్య సాంఘిక అసమ్మతిని తొలగించడంలో సాధ్యమైనంతవరకూ వర్గరహిత సమాజ నిర్మాణంలో ఈ పనిముట్లు ఏ విధంగా ఉపయోగపడుతుందో ఆలోచించాలి. ఇప్పుడు ప్రపంచంలో మూడింట ఒక వంతు సోషలిస్టు వ్యవస్థ అమలులో వున్నది. కాబట్టి కొంతవరకు దానిని కూడా మనం ఆచరించడం మంచిదని దానివల్ల ప్రయోజనం వుంటుందని మనవి చేస్తున్నాము. ఇప్పుడు మనం ఏ ఆహార దినుసుమీద కూడ ఏమీ మినహాయించకుండా పన్నులు వేస్తున్నాము. ఇది చాలా దీర్ఘమైన చర్చలకు గుర్తైనది. Taxation Enquiry Committee వారు చర్చించారు పార్లమెంటులో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించాయి సిద్ధాంతరీత్యా చర్చలు మాత్రమే కాకుండా భారతదేశంలో వున్నటువంటి ప్రజలు తక్కువ ఆదాయంగలవారు, కార్మికులు చిన్న రైతులు, వ్యవసాయ కూలీలు, కుటీర పరిశ్రమలవారు, వారందరికీ ఇప్పుడు ఉండేటటువంటి ఆర్థికస్థాయి ఏమిటి? పన్నులభారం వారిమీద ప్రత్యక్షంగా లేకపోయినా పరోక్షంగా నైనా పెట్టడం practical గా చూచినప్పటికిన్నీ సమర్థత అనే కోణం నుంచి చూచి కేంద్ర ప్రభుత్వంకూడా declared list లో దీనిని చేర్చి retrospective effect మాత్రం ఉండదని చెప్పారు. అలాగే Taxation Enquiry Committee వారుకూడా పన్నులు వేయకుండా సాధ్యమైనంతవరకూ తప్పించడమే మంచిదనే సూచన చేశారు. దేశంలో వుండే పరిస్థితులుకూడా ఈ విధంగానే కనబడుతున్నాయి. ఇప్పుడు మనం ధరలను stabilise చేయలేక పోతున్నాము ½న్నర సంవత్సరముల నుంచి ధరలు పెరుగుదలమీద వున్నవి. ఇవి ఇంకా పెరుగుతుందని నిపుణులు చెప్పుతున్నారు. మంత్రివర్యులు కాదనలేక పోతున్నారు. నిరుద్యోగాన్ని పూర్తిగా నివారణ చేయలేమంటున్నాము. వ్యవసాయ కూలీలకు, గాని, వారికిగాని minimum wages ను fix చేయాలని చెబుతున్నారు. ఇవన్నీ దృష్టి లో పెట్టుకొన్నప్పుడు ఆహార పదార్థాలమీద ప్రస్తుతంలో మనం ఈ పన్నులను వుంచడం న్యాయమేనా? ఉంచితే ఈ రేటు ఉంచడం న్యాయమేనా? యిటువంటి విషయాలన్నింటిని మళ్ళా పునరాలోచించడం చాలా అవసరం. Sales tax ను అమలులో పేట్టే టప్పుడు, సవరించేటప్పుడు, వెనకాల రెండు శక్తులు దోహదం చేస్తూంటాయి. సోవియట్ సిస్టం అమలులో వున్నటువంటి, సోషలిస్టు సిద్ధాంతం అమలులో వున్నటువంటి దేశాలలో పునర్నిర్మాణమే ప్రధానంగా పెట్టుకొని వర్గాల మధ్య అన్యాయమైనటువంటి సంబంధాల కల్పింపబడాలనేటటువంటి విషయం మాత్రమే అక్కడ ప్రధానంగా పనిచేస్తూంటుంది. కాని మనదేశం చాలా పరివర్తన దశలో వున్నది. ఈ దశలోనే వ్యతిరేకమైనటువంటి శక్తులు కూడి ఇక్కడ పనిచేస్తున్నాయి. 1939 వ సంవత్సరంనుంచి మద్రాసు రాష్ట్రంలో అమలు జరుగుతున్న

ఒమ్మకంపన్ను ఒకమారు సమీక్ష చేసుకుంటే ఒకనగ్నమైన సత్యం బయటకు వస్తుంది. ప్రభుత్వం యొక్క అవసరాలు పెరుగుతున్నాయి. వనరులను పెంచుకోవడానికి రెండు పక్షాలు పోట్లాడు తున్నాయి. మామీద పన్నులభారం వేయకూడదు, పరోక్షపు పన్నులను ఇంకా పెంచరాదని భాగ్యవంతులు అంటున్నారు. మామీదకూడా పరోక్షంగా పన్నులభారం పెంచ వద్దని మిగతావర్గాలవారు పోట్లాడుతున్నారు

ఇందులో ప్రధానముగా భూస్వాముల పెట్టుబడిదారుల, అర్హత గలిగిన వర్గాలవారి పలుకుబడి ప్రభుత్వాలమీద ప్రబలముగా ఉండడమువల్ల ఈ పన్నుభారము క్రమక్రమముగా పరోక్షపు పన్ను రూపముదాల్చి ప్రజలమీద దొర్లుతూ వస్తోంది. ఈ 20 సంవత్సరాలనుంచి భారత దేశములో జరుగుతూవున్న అమ్మకపుపన్ను పరిణామాలు చూస్తే ఈ కారణము మనకు స్పష్టమవుతుంది. ఈ పరిణామానికి full stop చెప్పవలసిన అవసరం ఉంది. దానియొక్క గమనాన్ని ఇదివరలో ఉండేపద్ధతిలో కాకుండా వెనుకకు తిప్పవలసిన ఆగత్యము మనకు చాలా కన్పిస్తున్నది. శ్రేయోరాజ్యము అంటూ ఇపుడు మనం తేబోయే శ్రేయస్సు సంఘంలో అట్టడుగున ఉన్నవారికే చేకూర్చగలమేమో ఆలోచించవలసి ఉన్నది. సంఘంలోని పైతరగతుల వారిపైనా, క్రింది తర గతులవారిపైన సవరించే పన్నులకు తప్పకుండా సంబంధం ఉంది. పైనుండే వర్గాలకు ఎంత తక్కువ పన్నులు వేస్తామో, అంత తక్కువగానే క్రింది వర్గాలకు ఉపకారం చేయగలుగుతాము ఈ పద్ధతుల మీదవేసే అమ్మకం పన్ను విషయములో కేవలము ఈ political కారణము మాత్రమే కాకుండా ఇంకొక కారణం కూడా మనం ఆలోచించుకోవాలి. సాధారణముగా పన్నుల వ్యవస్థీకరణ చేసేవారు, మూడు పూటల భోజనములేని వారిమీద ఈ పరోక్షపు పన్నులు విధించడము న్యాయముకాదనే విషయాన్ని అంగీకరిస్తారు. ఇపుడు law of diminution of utility అనేది మనం తరచుగా వింటూంటాము. నిత్య జీవితావసర వస్తువులలో అనేకం తగ్గించుకొని కాలక్షేపము చేస్తూవుండే లక్షలాది, కోట్లాది ప్రజలమీద పరోక్షపు పన్నులు వేయడము practical గా అంత సమర్థనీయము కాదు. అయితే ఖజానా భర్తీచేయడమెట్లా? చాలాలోటు వస్తుందనే ప్రశ్నవుంది Motor cars మీద మన మంత్రిగారు రూపాయకు 5 పైసలు పన్ను అని సూచన చేశారు. నూటికి 5 రూపాయల పన్ను అని సూచన చేశారు. మనం ఇంగ్లండు దేశపరిస్థితి చూచినట్లయితే మనదేశం ప్రపంచ వ్యవస్థలో ఎంతో వెనుకబడిన దేశములలో లెక్కకు వస్తుంది. వారిది ముందువున్న దేశాల లోకి లెక్కకు వస్తుంది. అక్కడ 5 రకాల luxuries ఏర్పరిచారు. sales tax విధింపు విషయములో మొదటి రకము luxuries లో Motor cars చేర్చారు. Motor cars మీద నూటికి నూరు రూపాయలు Sales tax అన్నారు. ఇంక రెండవ రకము luxuries కి నూటికి రూ. 66–10–8 ఇది పాతలెక్కలు అనుకోండి మూడవ తరగతి luxuries మీద 33-⅓%, నాలుగవ తరగతి వాటిమీద 16-⅔%, 5 వ తరగతి వస్తువు లన్నింటిని మినహాయించారు. అంతముందు వున్న ఇంగ్లండువారి దేశములో luxuries మీద అంత high rate tariff ఉన్నప్పుడు మన దేశములో motor cars మొదలైన వినోద వస్తువుల మీద నూటికి రూ. 5 విధించుట ఇది ఏ విధముగా సమర్థనీయమో నాకేమీ అర్థము కావడములేదు. అక్కడ

Socialist ప్రభుత్వం మెమీరాలేదు అక్కడ labour ప్రభుత్వం మెమీరాలేదు. చర్చిల్, ఈడెన్, మాక్మిలనులే motor cars మీద చూటికి నూరు పన్ను వేస్తూంటే కళా వెంకటరావుగారు 5% తో ఎలా సంతృప్తి పడ్డారో నాకు బోధపడడములేదు

శ్రీ కె వెంకటరావు :—ఇంగ్లండు motor cars ను తయారు చేస్తుంది. అందుచేత వాళ్ళు అంత tax వేసుకోవచ్చును. మనం Import duty ఇచ్చుకోవాలి. ఇంకా అనేక రకాలైన taxes ఇచ్చుకోవాలి. ఇన్ని ఇచ్చిన తరువాత ఇంకా tax bear చేయగలరా లేదా అనే విషయము ఆలోచించుకోవాలి. కాని ఇంగ్లండును, మన ఇండియాను ఈ విషయములో ఇంత బుద్ధిమంతులైన శ్రీ సత్యనారాయణగారు పోలుస్తారని అనుకోలేదు.

శ్రీ పి. సత్యనారాయణ :—ఇంగ్లండులో cars ఉత్పత్తి అయినప్పటికీ, మనము ఇక్కడ దిగుమతి చెల్లిస్తున్నప్పటికీ, మనం కూడా వారివలెనే అంత tax పెంచడానికి అవకాశం ఉందని అనుకొంటున్నాను. వారు చెప్పిన వాదము వారికి సమ్మతముగా ఉండ వచ్చును. కాని సభ్యులలోనే చాలా మందికి సమ్మతముగా ఉండదు.

శ్రీ కె. వెంకటరావు :—చాల మందికికాదు. కొద్ది మందికి మాత్రము సమ్మతముగా ఉండకపోవచ్చు.

శ్రీ పి. సత్యనారాయణ :—కేంద్ర ప్రభుత్వము రాష్ట్రాల అమ్మకపు పన్ను వ్యవస్థలో పటుతరముగానే జోక్యము కలుగచేసుకొని ఆటంకాలు పెట్టుచున్నట్లు కన్పిస్తున్నది. ముఖ్య ముగా ఆంధ్ర ప్రదేశ్ అయిన తరువాత మన రాష్ట్రములో అమ్మకం పన్ను మూలంగానే ఆదాయము హెచ్చుఅయ్యే సావకాశాలు కొన్ని ఏర్పడినాయి. కాని కేంద్రము యొక్క జోక్యమువల్ల కొన్ని కోల్పోవలసి వస్తోంది. ఉదాహరణకు మన రాష్ట్రములో coal ఉండేస్థానము ఏమిటి? దానిమీద ఎంత వరకు పన్ను వేయడము సమర్థనీయము? ఎంతరేటు వేయడము సమర్థనీయము? మనం ఇష్ట పడినట్లు కాకుండా మనం ఎంతనష్ట పడిపోయినప్పటికీ, కొన్ని పరిమితులలో ఉండిపోవలసిన అవసరము తటస్థించింది. అట్లాగే mica, oil seeds, iron ore, manganese purchase tax on Virginia tobacco మొత్తంమీద నాలుగవ Schedule అంతా కేంద్రం యొక్క జోక్యమువల్ల అనేక కోట్ల రూపాయల ఆదాయము కోల్పోవలసి వస్తోంది. తద్వారా మనం ప్రజలకు చేయగలిగిన మేలు చేయలేక పోతున్నాము. వీరు అడ్డు కున్నారు. మనం ఏమీ చేయలేమని ఊరుకోవడమేనా? దీనిలో మనం ఏచర్యలు తీసుకొంటే బాగుంటుంది. అని ఆలోచించవలసిన విషయం నాకు తెలిసి నంతవరకు, కేంద్ర ప్రభుత్వము యొక్క జోక్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను సూచన ప్రాయముగా Taxation Enquiry Committee వారు చేశారు అని అనుకొంటున్నాను ఏరాష్ట్రాలనుంచి ముడివస్తువులు పరరాష్ట్రాలకు పోతవో దానిమీద Sales tax ఏ విధముగా ఉండవలెనో అనే విషయములను ఆ రాష్ట్రము యొక్క ఆదాయ వ్యయాలు మనస్సులో పెట్టుకొని ఆ వస్తువుమీద tax వేస్తే ఆ రాష్ట్రములోని ప్రజలమీద ఏవిధముగా దాని ప్రభావం పడుతుందనే విచారణచేసి, నిర్ణయించుకొనే హక్కు ఆరాష్ట్రాలకు విడిచిపెడితేనే బాగుంటుందనే సూచన Taxation Enquiry Committee వారు చేసినట్లు తోస్తున్నది.

ఇది కొంత మనకు బలం. దీనిని పురస్కరించుకొని మనం కేంద్రప్రభుత్వం పెట్టే అడ్డంకుల విషయంలో ఖచ్చితమైన వైఖరి ఏ విధంగా తీసుకోవలసి వుంటుందో లోతుగా ఆలోచించుకోవలసి ఉంటుంది. మనంతటమనమే చేసుకోవలసిన పనులున్నాయి. వీటి విషయంలో చాలా readjustment జరగవలసిన అవసరం కనిపిస్తోంది. మొన్న మాట్లాడి నపుడు సెలక్టు కమిటీ కూడా అవసరంలేనంత తొందరగా బండి నడిపిస్తారేమో అని భయం వేసినది. అపుడు మేము చాలా ఆందోళన పడ్డాము. చివరకు సెలక్టు కమిటీకి పంపడానికి ఒప్పుకున్నారు, కాని బండిమాత్రం రెండు మూడు రోజులలోనే సాగిపోవాలి; ఆవతలగట్టుకు చేరాలనుకుంటున్నారు. విషయాలు చాలా ప్రధానమైనవి వున్నాయి. పంచదార అనేది కేవలం విలాసం luxury మాత్రమే కాకుండా, సౌకర్యం మాత్రమే, కాకుండ ఆరోగ్యరీత్యా ప్రతివారికి చాలా అవసరమని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఈ బిల్లులో పంచదార మీద, 8%, మోటారుకారులమీద 5%, వజ్రములమీద 5% అమ్మకపు పన్ను వేశారు. 20వ నవంబరు గుడ్డ మధ్య రకం medium లోనికివస్తుంది. దానిని సామాన్యప్రజ lower middle class ఉపయోగిస్తారు. దీనిపై కూడా 6% అమ్మకపు పన్ను వేశారు. సిమెంటుమీద మాత్రం 5% వేశారు. ఐదణాల కన్న ఎక్కువ ఖరీదైన సిగరెట్లమీద 16% పన్ను వేశారు. ఇవన్నీ చూస్తే వీటి వెనుక ఏదో అయోమయమైన సిద్ధాంతం వున్నట్లు కనిపిస్తుంది. ఎప్పటికప్పుడు పనిచేస్తుండే శక్తులనుబట్టి ఏ వర్గంవచ్చి ఎటు గట్టిగా లాగితే అటు ప్రభుత్వం పోతున్నట్లు కనిపిస్తోంది. అంతే తప్ప ఖచ్చితమైన సిద్ధాంతంతో పని చేస్తున్నట్లు కనిపించడంలేదు, bullion మీద ½% వేశారు. దీనిని పెంచినట్లయితే, ఒక్కొక్క వస్తువే రూ. 1000 ఖరీదు ఉంటుంది కాబట్టి అమ్మకపు పన్నువల్ల ఇంకా అపారంగా ధర పెరిగితే వర్తకం దెబ్బతింటుందనే భావం ఈ నిర్ణయం చేసేటప్పుడు పనిచేసి ఉండవచ్చును. కాని ఇంతకంటే ప్రధానమైన విషయం మనం ఒకటి మరచిపోతేము. ఈ రోజున ఆదాయపు పన్నులో ఎగవేత ఉండే evasion చాలా ఎక్కువగా వున్నది. ప్రతి సంవత్సరము 150 కోట్ల రూపాయలు ఎగవేస్తున్నారు. అమ్మకపు పన్నులో కూడా చాలా ఎగవేత evasion ఉన్నది. ఒకానొక మంత్రిగారే గత సంవత్సరం ఏదో ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ ఇందులో 80% వరకు leakage వుంటుందని అనుకుంటున్నానని చెప్పడం తటస్థించింది. Leakage లో పోయిన ఆదాయపుపన్ను, అమ్మకపు పన్ను ఏ రూపం తీసుకుంటుంది? సాధారణంగా ఇటువంటి డబ్బు బంగారం రూపం తీసుకుంటుంది. దీనిని మరల ఏ ఐదు సంవత్సరాలో పోయిన తరువాత అమ్మి నట్లో, కొనినట్లో పద్దు సృష్టించుకుంటారు. ఈ నాటకం ఆడుతూన్నారు. అందువల్ల bullion మీద చాలా కఠినమైన వైఖరినే తీసుకోవలసి వుంటుంది. ఈ రకంగా చేస్తే కేంద్ర ప్రభుత్వం వారికి కూడా సహాయము చేసిన వారము అవుతాము. ఆదాయపు పన్నులో మనకు వచ్చే వాటా ఇంకా ఎక్కువ రావడానికి కూడా సావకాశం ఉన్నది. పన్నుల ఎగవేతలో ఉండే చాలా పిల్లకాలవలు ఈ bullion అనే సముద్రంలో కలుస్తాయి. దీని విషయమై పరిపాలనా విధానంలో procedure లోను prolicy లోను కూడా కఠినమైన వైఖరిని తీసికోవడమే చాలా అవసరమని నా అభిప్రాయం. మరొక విషయం

చాలా ఎక్కువ ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వగలిగినదీ ఉన్నది. ఎందుచేత పోగొట్టుకుంటున్నారో నాకు అర్థం కావడంలేదు. ఒక వైపు Cotton spinning mills ఉన్నాయి. మరొకవైపు పంచదార మిల్లులున్నాయి, ప్రత్తి మిల్లులలో ప్రత్తి మీద కొనుగోలు పన్ను వేస్తున్నాము; తరువాత బట్టగా తయారైన తరువాత ఎక్సైజు పన్ను వేస్తున్నాము. బట్ట మార్కెటులోకి వచ్చిన తరువాత అమ్మకపు పన్ను వేస్తున్నాము. ప్రత్తిమీద ఒక అమ్మకపు పన్ను, బట్టగా రూపాంతరం పొందిన తరువాత ఎక్సైజు డ్యూటీ, తిరిగి బట్ట మార్కెటులోనికి వచ్చిన తరువాత రెండవ దఫా అమ్మకపు పన్ను వేస్తున్నాను. పంచదార విషయం తీసుకుందాము, చెరుకుమీద ఏమీ వేయడంలేదు పంచదారమీద ఎక్సైజు పన్ను వేస్తున్నాము, మార్కెటు లోనికి వచ్చిన తరువాత అమ్మకపు పన్ను వేస్తున్నాము, ఉత్తరప్రదేశ్‌లోనూ, బీహారులోనూ మాదిరిగానే చెరుకుమీద కొనుగోలు పన్ను వేస్తే చాలా ఎక్కువ ఆదాయం రావడానికి తగిన అవకాశాలున్నాయని నాకు తోస్తున్నది. అయితే ఇంత ప్రధానమైన బిల్లును శ్రీ వెంకటరావుగారు తెచ్చినపుడు దీనికి అవసరమైన వివరాలతో data కూడిన కరపత్రమైనా మనకు యివ్వకపోవడము వల్ల మేము కొంతవరకు చీకటిలోనే వుండి మాట్లాడవలసి వస్తోంది. దీనిని ప్రవేశపెట్టేటప్పుడు కనీసం సుదీర్ఘమైన Explanatory ఉపన్యాసమైనా చేసివుంటే కొంత వెలుతురు వచ్చి వుండేది. Formal గా ప్రవేశ పెట్టినారు అంతే. ఇది అనేక రకాలైన ధర్మ సందేహాలకు తావు ఇస్తోంది, మన రాష్ట్రంలో పంచదార మిల్లులు తీసే లాభాలు చాలా అపారం. అక్కడ చెరకుపై కొనుగోలు పన్ను వేస్తే 5% వేసినా సరే imperceptible గానే వుంటుంది. లాభాలమీద ఈ విషయం మనం ఎందుకు ఆలోచించకూడదో నాకు బోధపడడం లేదు. మరొక విషయం అమ్మకపుపన్ను చట్టాన్ని అమలు జరిపినప్పుడు అందరికీ తలనొప్పి పుట్టించే విషయం, పన్ను విధించవలసిన కనీస మొత్తం గురించి Taxable minimum అనేక సామాజిక, చారిత్రిక కారణాలు దీనివెనుక పని చేస్తాయి. నాదగ్గర అంకెలు లేవు. కాని మనకు అమ్మకపు పన్ను ఇచ్చునటువంటి వారి సంఖ్య 100 వుంటే అందులో 30 మంది అయినా నాలుగవ క్లాసు వరకైనా చదువుకోని వర్తకులుంటారు, రూ. 1000 అయినా స్వంత పెట్టుబడి లేకుండా వ్యాపారం చేసేవారుంటారు, వ్యాపారం వల్ల గుమస్తా జీతము గిట్టితే చాలును అని సంతృప్తి పడదామనీ వ్యాపారం చేసేవారుంటారు, వీరందరిపై మనం పన్నులు అపారంగా విధించడంతో వారు అనేకమైన returns, accounts తయారు చేయాలి. వారు మనం ఎక్కడకు పిలిస్తే అక్కడకు రావాలి; ఎన్నిసార్లు పిలిస్తే అన్నిసార్లు హాజరు కావాలి, ఈ ఓపిక వారి దగ్గర వున్నదా అనే విషయం మనం ఆలోచించాలి. అయితే వీరందరినీ మినహాయింపు చేస్తే తద్వారా పోయేటటువంటి aggregate turnover కోట్లాది రూపాయలున్నదికదా దానినుంచి వచ్చే ఆదాయం పోతుంది కదా; రాష్ట్ర క్షేమాన్ని మరచి పోగలమా అనే ప్రశ్న వస్తుంది. రాష్ట్ర క్షేమాన్ని మరచిపోనక్కరలేదు. దానికి క్రొత్తగా ఉపాయంకూడా ఆలోచించుకోనక్కర లేదు. ఇదివరకు మన చేతులలో ఆయుధం వుండనే వున్నది. లైసెన్సు రుసుము అనేది ఒకటి ఉన్నది. దీనిని కావాలంటే పెంచుకోవచ్చు.

శ్రీ కె. వెంకటరావు :— Licence fee should not be a basis of income అనేది మూల సిద్ధాంతం.

శ్రీ పి. సత్యనారాయణ :—ఇది ఎంతవరకు మూల సిద్ధాంతమో, ఎంతవరకు ఇది నిలుస్తుందో నాకు తెలియదు. దీనిని నేను కాదనడం లేదు. కావాలంటే వేరొక పేరు పెట్టి అయినా ఇంత పరిమితి లోపల ఉంటే turnover ఇంత fixed rate అని పెడితే బాగుంటుంది. ఇటువంటిది అనేక చోట్ల ఆచరణలో వున్నది. ఉదాహరణకు వ్యాపారంలో మనకంటే ఎన్నోరెట్లు అభివృద్ధి పొందిన బొంబాయి రాష్ట్రంలో అనేక విషయాలలో 30 వేల రూపాయలు కనీసంగా పెట్టినట్లు ఒక మిత్రుడు చెప్పాడు.

అయితే రెండువర్గాలున్నాయి. కొన్నిటికి 10 వేల రూపాయలనీ మరికొన్నిటికి 30 వేల రూపాయలనీ నిర్ణయించినట్టివి. వ్యాపార రంగంలో విద్యాగంధం వుండేటటువంటివారు బొంబాయి రాష్ట్రంలోకంటె మనరాష్ట్రంలో చాలా తక్కువమంది ఉన్నారు పెట్టుబడి తక్కువగల వారు కూడా మన రాష్ట్రంలోనే ఎక్కువమంది వున్నారు. ఇది ఒక పెద్ద ప్రశ్న గనుక యితర రాష్ట్రాలలో ఏ వైఖరి తీసుకున్నారో చూచి దానినిబట్టి మనంకూడా కొంతవరకు సానుభూతితో వ్యవహరించవలసి వుంటుంది. ఇప్పుడు సేల్సుటాక్సు యిచ్చేటటువంటి వారందరి పట్ల ఒకే వైఖరి తీసుకొనడానికి వీలులేదు. కొందరిపట్ల చాలా కఠినంగా ఉండవలసి వస్తుంది. కొందరి పట్ల చాలా సానుభూతిగా ఉండవలసి వస్తుంది. కేవలము దేశ అవసరాలకోసము వారిని బల వంతంగా పిండుతున్నాము కాని వారికి న్యాయంగా స్టేటుయొక్కబరువును మోయగలిగిన తాహతు వారి భుజాలకు వున్నదని కాదు మనము పన్ను వేస్తున్నది. మరికొంతమంది ఇచ్చుకోగలిగిన అర్హత ఉండికూడా తప్పించుకొంటున్నారు. ఎగ గొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీకింకా ఎంతసమయం అవసరం వుంటుంది?

శ్రీ పి. సత్యనారాయణ :—5 నుండి 8 నిమిషాల వరకు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—12–30 వరకు ఉపన్యాసములు ఇవ్వవచ్చు. ఎవరైనా మాట్లాడదలచుకుంటే తెలియజేయవలసినదని కోరుతున్నాను. 12–30 కు ఉపన్యాసములు ముగించబడిన తరువాత ఆర్థిక మంత్రిగారు మాట్లాడెదరు. ఒక్కొక్క గౌరవ సభ్యునికి 5 నిమిషములకంటె ఎక్కువ వ్యవధి ఇవ్వడానికి వీలులేదు.

శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు :—నిన్న స్పీకరుగారు 11 నుంచి 1 వరకు భద్రాచలం బోటు ప్రమాదం గురించి చర్చచేస్తాం అని నిర్ణయించారు.

శ్రీ కె. వెంకటరావు :—అది 17 వ తారీఖునకాని 16న కాదు.

శ్రీ పి. సత్యనారాయణ :—అందుచేత ఇది ఆంధ్ర ప్రదేశ్ యొక్క పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే 20 వేల రూపాయలకు తక్కువ టర్నోవరుండేటటువంటి వారిమీద మనం సేల్సు టాక్సు వేయకూడదనే వైఖరి తీసుకుంటే బాగుంటుందని నాకు తోస్తున్నది. అయితే ఇది సెలెక్టు కమిటీకి వెళ్ళేముందు సెలెక్టు కమిటీ సభ్యులకు, ఆ తరువాత మళ్ళా ఈ బిల్లును చర్చించే

టప్పుడు మిగతా సభ్యులందరికీ అవసరం ఉంటుంది గనుక వారికిన్ని కొన్ని వివరాలు ఆర్థిక మంత్రి గారిస్తే బాగుంటుందని నేను సూచన చేస్తున్నాను. ఏ ఏ వస్తువుల మీద ఎంతెంత ఆదాయం వచ్చింది? ఏరేటు మీద? లేదా ఒకపేళ ఆంధ్ర ప్రదేశ్ కు మాత్రమే అంకెలుంటే దానికే ఇవ్వండి. రెండింటికీవుంటే ఇవ్వండి. అసలు పన్ను చెల్లించే వారెంతమంది? అందులో మళ్ళీ 20 వేల రూపాయలులోపు టర్నోవరు కలిగిన వారినుంచి ఎంత ఆదాయం వస్తుంది? దాని శాతము ఎంత? ఇంతేకాకుండా మనం వినియోగించే వస్తువులలో ఆర్గనైజు ఫ్యాక్టరీలనుంచి వచ్చిన పారిశ్రామిక వస్తువులు, కుటీర పరిశ్రమల వస్తువులు ఉన్నాయి. వీనినుంచి ఎంత ఆదాయం వస్తుంది? దానినుంచి ఎంత ఆదాయం వస్తుంది? ఈరకమైన అంకెలు వీలైనంతవరకు సేకరించి సభవారి ముందుపెడితే చర్చలో పాల్గొనడానికి వీలుంటుంది.

శ్రీ కె. వెంకటరావు :—ఏ వస్తువుమీద ఎంత పన్ను వేస్తారో లెక్క కట్టడం అసంభవమైన విషయం. టర్నోవరు మీద ఎంతపన్ను వస్తుందో చెప్పవచ్చుగాని వస్తువుల commodities మీద ఎంతపన్ను వస్తుందో విడదీసి చెప్పడం అసంభవమైన విషయం.

శ్రీ పి. సత్యనారాయణ :—ఎంతమాత్రం అసంభవమైన విషయంకాదు. 1953 లో టాక్సేషను ఎంక్వయిరీ కమిటీవారు ఇచ్చిన నివేదిక చూచినపుడు ప్రతి కమర్షియల్ టాక్సు శాఖలో విషయ సేకరణశాఖ పెట్టి వస్తువులవారి అంకెలు తేల్చమని కోరారు. అనేక రాష్ట్రాలలో చేస్తున్నారని విన్నాను. హైదరాబాదు రాష్ట్రం ఇదివరకు వెనుకబడి ఉన్నందున ఇవ్వలేమని చెప్పవచ్చునుగాని, భారత దేశంలో ఏరాష్ట్రంలో లేదని చెప్పడానికి వీలులేదు. టాక్సేషన్ ఎంక్వయిరీ కమిటీ హెచ్చరికచేసిన తరువాత కూడా సాధారణంగా అలావుండదు. తరువాత అంశం అడ్వయిజరీ కమిటీలు, ఇప్పుడు అధనపు రెవిన్యూ లాండు రెవిన్యూ కంటె అదనం కాబోతున్న ఈ ప్రధాన అంశంలో రాబడిన వసూళ్ల (receipts) లో లాండు రెవిన్యూలో ఉండే టటువంటి చిక్కులకంటె ఏమాత్రము తీసిపోవు. అంతకంటె ఎక్కువ జటిలమైన సమస్యలుండే ఈ విషయంలో అడ్వయిజరీ కమిటీలు లేకుండా మాత్రం ఆలక్షేపం చేయడం కష్టం. ఈ బిల్లులో అడ్వయిజరీ కమిటీకి సంబంధించిన ప్రతిపాదన ఏమీ కనిపించదు. అందుచేత అదీ కూడా ఖచ్చితంగా బిల్లులోనే జోనిపితే బాగుంటుందని నాకు తోస్తున్నది. సాధ్యమైనంత మట్టుకు మల్టీపాయింటు తగ్గించి సింగిలు పాయింటు పెట్టినట్లయితే దీనిలో వచ్చినటువంటి కొన్నిలోట్లు అడ్వయిజరీ కమిటీలు పటుతరంగా పనిచేసుకోవడం ద్వారా కొంతమట్టుకు భర్తీ అవుతుందేమోనని నాకు తోస్తున్నది. ఇదివరకు సేల్సుటాక్సు ఎంక్వయిరీ కమిటీ ఒకదానిని ఆంధ్ర రాష్ట్రంలో వేసుకున్నాం. వారేదో ఒక నివేదిక నిచ్చారు. ఆ నివేదిక నకలు అడిగితే అటు లైబ్రరీలోగాని ఇటు సెక్రటరీగారుగాని ఇవ్వలేక పోయారు. ఈమాత్రం వెలుతురు కూడా లేకుండా మేము మాట్లాడవలసి వస్తుంది. అంతా చీకటిగా ఉన్నది. ఆ నకళ్ళు తాము సంపాదించి రేపో ఎల్లుండో సభ్యులకందజేస్తే కొంతమట్టుకు సంతోషకరంగా ఉంటుంది. ఇక ఆఖరు వ్యవహారం ట్రిబ్యునల్సు విషయం. ఇది చాలా ప్రధానమైనటువంటి విషయము. కొంచెం పెద్దపన్ను ఇచ్చేటటువంటివారు దీని యొక్క అవసరాన్ని చాలా పొందవలసివస్తోంది. ట్రిబ్యునల్సు విషయంలో చాలా అస్పష్టంగా vague గా చెప్పారు. ఒకరు మాత్రం

జిల్లా జడ్జికి తక్కువ ర్యాంకుగాని వారుంటారని మీతా వారిని ప్రభుత్వం తమకు ఇష్టం వచ్చిన వారిని వేస్తారని ఉన్నది. కావ బడుకొనేల తోస్తున్నది. అయితే వారియొక్క హోదా ప్రభుత్వం తరువాత నిర్ణయిస్తుందని చెప్పారు. దానిని గురించి ఇప్పుడు యాక్టులోనే ఖచ్చితమైన వైఖరి తీసుకుంటే బాగుంటుందని తోస్తున్నది. దీనికి రెండు ప్రతిపాదనలున్నాయి. ఒకటి పూర్తిగా జ్యుడిషియల్ బాడీగా ఉండాలి—ముగ్గురు జ్యుడిషియల్ మెంబర్లు ఉండాలని. రెండోది ఒక చార్టర్డు ఎక్కౌంటెంటు కూడా ఇందులో ఉండాలని. చాల లోపములు అకౌంట్సులో పుడుతున్నాయి. గనుక ఇది ప్రత్యేకమైన సాంకేతిక విషయం కనుక ఇద్దరు జడ్జిలు ఒక చార్టర్డు అక్కౌంటెంటు ఉండాలని నా ప్రతిపాదన ఏమయినప్పటికి నేను చెప్పిన విషయాలే కాకుండా లోతుగాపోయి తేల్చుకోవలసిన విషయాలున్నాయి. ఆహార పదార్థాలను ఏ విధంగా మినహాయించవలెనో చేనేత గుడ్డ కుటీర పరిశ్రమలను ఆ విధంగానే మినహాయించాలి. ఎలాగూ నయాపైసా వలన ఆదాయంలో 80 లక్షల రూపాయలు అదనంగా వస్తుంది కనుక ఉపయోగం ఎంతవరకు ఉందో అదికూడా ఒక aspect మాత్రమే ఆలోచించారు. కనుక ఈ నాలుగు రోజులలోనే దీనిని రషప్ చేయకుండా అవసరమైతే సెలెక్టు కమిటీ ఒక సెటింగ్ వేసుకుని వచ్చే మే నెలలో finalise చేయాలనే వైఖరి తీసుకుంటే బాగుంటుందని నేను సూచన చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—10 మంది ఉపన్యాసకు లున్నారు. మొత్తం నూరు నిమిషాలు మాత్రం కాలము మిగిలి ఉన్నది. కావున ఆఖరున శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు తమ ఉపన్యాసం ఇవ్వదలచు కున్నారు. వారితో కలిసి 11 మంది ఉపన్యాసకులైనారు. కావున ఇష్టం వచ్చినట్లు వ్యవధి ఇవ్వడానికి వీలులేదు. ప్రతివారికి 5 నిమిషాలు మాత్రము కాలము నిర్ణయించ బడుతుంది. ఎవరికైనా అంతకంటె అవసరం ఉన్నచో వారిధోరణి, అవసరం గమనించి ఇంకో రెండు నిమిషాలు ఎక్కువ ఇవ్వడానికి ఎప్పటికప్పుడు ఆలోచించి నిర్ణయించ బడును. కావున ఇప్పుడు శ్రీ పి. నరశింగరావుగారు ఉపన్యసించెదరు.

*శ్రీ పి. నరశింగరావు (పాలకొండ) :—ఉపాధ్యక్షా, ఇంతవరకు ఆంధ్రప్రాంతములోను తెలంగాణ ప్రాంతములోను వేరువేరు శాసనములద్వారా అమలుపర్చబడుతున్న అమ్మకపు పన్ను బిల్లు ఈ నాడు House ముందుకు తీసుకురాబడింది. ఇది చాలా మంచి విషయమే. కాని ప్రతి మార్పిడిలో ఏదో ఒక విధమైన పన్ను భారమును ఎక్కువగా బీదవారి మీద పడవేయుటం, ఈ ప్రభుత్వ పాలసీగా కన్పిస్తున్నది. తెలంగాణ ప్రాంతములోని గ్రామాధికారులు, రికార్డుల లో ఏమార్పు చేయవలసివచ్చినా, ప్రజలను దోచుకోవటము ఏ విధముగా అలవాటు అయినదో, అదే విధముగా ఏదైనా బిల్లులో, శాసనములో తీసుకురావలసి వచ్చినప్పుడు దేశంపేరుతో, బీద వారి మీద ఎక్కువగా పన్ను భారమును వేయుటమే ఈ ప్రభుత్వానికి నీతిగా వున్నట్లు ఈ బిల్లు ధృవపరుస్తున్నది. కాణీనుండి నయాపైసవరకు పన్నుల మార్పిడి జరిగింది. దీనివల్ల consumers పైన ఎక్కువ భారము పడుతుందని దీనివల్ల ధృవపడుతున్నది. ఇక్కడ రెండు విషయాలు వున్నాయి. పన్ను ప్రత్యక్షముగా వుండాలా, లేక పరోక్షముగా ఉండాలా ? అని ప్రత్యక్షముగా ఎంత proportion వుండాలి ? పరోక్షముగా ఎంత proportion వుండాలి ? అనేదానితో

అభిప్రాయ భేదాలు వున్నాయి. సత్యనారాయణగారు మాట్లాడుతూ సోవియట్ రష్యాలో 60% వరకు sales tax వుందని అది అక్కడ incomes లో వుండే భేదాలను regulate చేస్తుందని సెలవిచ్చారు. అక్కడి ఆర్థిక వ్యవస్థకు, మనదేశ ఆర్థిక వ్యవస్థకు చాలా తేడా వున్నది. అక్కడవుంటే means of production అక్కడ వుండే wholesale trade కూడా ప్రభుత్వ యజమాన్యాన నడుస్తుంది. కాబట్టి అక్కడి పన్నులను sales tax ద్వారా regulate చేయడము సాధ్యమైనది. అది మంచి విషయమేగాని, దానిని ప్రమాణంగా తీసికొని పరోక్షమైన పన్నులను మన దేశములో ఎక్కువగా వేయటము అన్యాయమని నేను భావిస్తున్నాను. వీలైనంతవరకు పరోక్షంగా వేసే పన్నులు తక్కువగా వుండాలని మా పార్టీ అభిప్రాయము. అయితే ఈ పన్నువిధింపులో మనముందు. 5 షెడ్యూల్స్ వున్నాయి. మొదటి షెడ్యూలుకు సంబంధించినంతవరకు మాకు అభ్యంతరము లేదు. 2, 3, 4 షెడ్యూల్స్‌లో ఏదైతే పన్ను రేటు విషయం వచ్చిందో అందులో చాలా అభ్యంతరమైన విషయాలున్నాయి. ముఖ్యముగా షెడ్యూలు మనము 2 లో గమనించ వలసినది. ముతక వస్త్రముల గురించి medium cloth కు సంబంధించినంతవరకు దానిని ఎక్కువగా మధ్యతరగతివారు చిన్న ఉద్యోగస్తులు సామాన్య ప్రజలు ఉపయోగిస్తారు. ధరలు విపరీతముగా పెరుగుతున్న ఈ రోజులలో మధ్య తరగతివాళ్ళ పరిస్థితి కూలీల పరిస్థితికన్న అధ్వాన్నంగా వుంది. మానవులకు తిండి, బట్ట ప్రధాన అవసరాలు. న్యాయముగా ఆలోచిస్తే ఈ ప్రధానావసర వస్తువుల మీద ఏ విధమైన sales tax విధించ కూడదు. విధించినా, ఆ వర్గంవారు ఎంతవరకు మోయ గలుగుతారు? పన్ను భారము మోసే శక్తి వారికి వున్నదా? లేదా అనే విషయములు ఆలోచించటము అవసరము. సూపర్‌ఫైన్ క్లాత్ మీద 9 నయాపైసలువేసి, మీడియమ్ క్లాతు మీద ఆరు నయాపైసలు వేసినారు. అయితే ఇది ఆరు పైసలనుండి 3 పైసలకు తగ్గిస్తే ఈ భారము మోయగల్గుతుందని నా అభిప్రాయము. రెండవది కోర్సుక్లాతు మీద 3 పైసలు వేయటము జరిగింది. కోర్సు క్లాతు, ముతక బట్టకు సంబంధించినంతవరకు బీదవారు, కూలీలు, సామాన్యరైతులు, గ్రామ ప్రజలు ఎక్కువగా వాడుతూ వుంటారు. కనుక అటువంటి బట్టలమీద పన్ను ఏ మాత్రం వేయవద్దు అని నేను కోరుతున్నాను. ఇక firewood మీద 3 నయాపైసల పన్ను విధించటము జరిగింది. firewood సామాన్య ప్రజలకు చాలా అవసరమని నేను భావిస్తున్నాను. ఈ firewood మీద వేస్తున్న పన్ను వేయకూడదని నేను చెబుతున్నాను. షెడ్యూల్స్‌లో వ్యవసాయాభివృద్ధికొరకు, పంటలు ఎక్కువగా పండించటానికి, అవసరమైన కెమికల్ ఫర్టిలైజర్స్, బోన్‌మీల్ వీటన్నిటి మీదా నయాపైసలు వేస్తున్నారు. వాటి ధరలు ఎక్కువగా వున్నాయి. వాటిని రైతులు కొనేస్థితిలో లేరు. ఒక ప్రైపున పంటలు ఎక్కువగా పండించాలని కెమికల్ ఫెర్టిలైజర్స్‌ను ఎక్కువగా ఉపయోగించాలని ప్రచారము చేస్తూ, వాటిమీద పన్ను విధించడము అన్యాయమైన విషయము. కాబట్టి కెమికల్ ఫెర్టిలైజర్ మీద, బోన్‌మీల్‌మీదా sales tax విధించ కూడదు.

Ground nut oil వుంది. ఇది సామాన్య ప్రజలకు అవసరమైనది. దానిపై 2 నయాపైసలు విధించబడుతున్నది. సెంట్రల్ ఎక్సైజు కూడా దానిమీద ఉంది. నూనె ధర కూడా విపరీతముగా పెరిగిపోయింది. కనుక దానిమీద పన్ను వేయకూడదు. షెడ్యూలు

3 లో మైకా, మాంగనీసు ఐరన్ ఓర్ (iron ore) ఈ మూడు ఆంధ్రప్రాంతమునుండి ఎగుమతి అయ్యే వస్తువులు. వాటిమీద 3 నయాపైసలు మాత్రమే పన్ను విధించటము జరిగింది. ప్రధానావసరాల వస్తువులమీద పన్ను తగ్గించి ఈ మైకా, మాంగనీసు iron ore మీద పన్ను 3 నయాపైసలనుండి 6 నయాపైసలకో, 9 నయాపైసలకో ఎక్కువచేసినట్లయితే ప్రభుత్వానికి వచ్చే నష్టం పోతుంది. చివరకు 3వ షెడ్యూలులో paddy rice మీద పన్ను విధించుటము జరిగింది మనిషికి ప్రధానంగా కావలసింది తిండి. కాబట్టి ఈ paddy rice మీద పన్ను తగ్గించాలి. ఏ విధంగానైనా ఈ బిల్లు సెలెక్టు కమిటీ ముందుకు పోతుంది, కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం శ్రద్ధ తీసికొంటుందని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*Sri Gopalrao Ekbote (High Court)*: Mr. Deputy Speaker, Sir.

*Mr. Deputy Speaker*: When any person is in the Chair, he should be addressed as 'Mr. Speaker, Sir,' and not as 'Mr. Deputy Speaker, Sir' or in any other way.

*Sri Gopalarao Ekbote*: I don't want to enter into any controversy. I thought I was not very much wrong in calling you as 'Mr. Deputy Speaker, Sir'. But, when the Chair thinks that it would be better if I address him as 'Mr. Speaker, Sir' I do not hesitate to do it.

*Mr. Speaker*, Sir, I do not wish to dilate upon how the Bill affects the consumers, not only because there is some increase on account of conversion into decimal coinage but also because, in order to bring uniformity into the two regions some increase has to be made in regard to certain commodities. As it has already been the subject of discussion at the hands of several speakers, I would refer to few of the points which I think the Select Committee should consider

The first point which I would like to refer to is with regard to Clause 3 of the Bill. It has been mentioned in clause 3 that there would be a Chairman and two other members in the Appellate Tribunal. As far as the Chairman is concerned, the qualification is already specified in clause 3. But with regard to the qualification of the other two members, it has been left to the discretion of the Government to fix, as they think proper. What I would suggest in accordance with Sec. 5 (*a*) of the Income-tax Act is that qualification of other members also should be conveniently fixed in the Act itself, Instead of delegating the power of specifications of

qualification to the Government, it would be better if the Assembly itself fixes the qualification as has been done in the Income-tax Act. The Income-tax Act very clearly mentions the qualification with regard to all the members of the Tribunal. It has been clearly stated in that Act that there would be an equal number of judicial officers as well as Accounts Members, and the qualifications also have been fixed with regard to Accounts Members. I would therefore suggest–and the Taxation Enquiry Commission also has suggested with regard to independent nature of these Appellate Tribunals, the qualifications therefore should be specified in a manner which will bring out this point very clearly. I would therefore suggest that, as the Chairman's qualification has been specified the qualifications with regard to the other two members also should be specified in the light of the suggestion given by the Taxation Enquiry Commission and keeping in view the minimum qualification specified in the Income-tax Act with regard to the accountancy or the business experience of the other two members.

Then, the other point which I would like to bring to the notice of the hon. Minister for Finance is with regard to Clauses 19, 20, 21, 22 and 23. To a great extent they have been borrowed from the Hyderabad and Madras Acts. But, by consolidating the provisions regarding appeals in these two Acts, there has crept in a certain amount of confusion, a certain amount of overlapping, and if I may say so the procedure would be a little cumbersome also. For example, clause 19 allows first appeal against the order passed by the assessing authority. Another clause provides a second appeal to the Appellate Tribunal, *i.e.* clause 21 (*b*). Then the High Court also gets the powers to revise the decision given by the Appellate Tribunal. If this alone had been provided in the Act, of course it would have been in accordance with the practice prevalent or allowed in the Income-tax Act also. Normally there should be two appeals and ultimately the highest tribunal of the land should have the power to decide whether the authorities below have disposed of the dealer's dispute in accordance with the law or not. But, Clause 20 brings in the Board of Revenue with certain powers of revising the orders passed by the subordinate authority. It also confers on certain other prescribed authorities the same concurrent power. If clause 20 is read along with clause 21 (*b*) and clause 23, the only result would be that there will be two concurrent authorities enjoying the powers of revision,

as far as the Board of Revenue is concerned, and according to clause 22 some other authority also could be constituted and powers vested in that authority to revise the order. According to clause 21 (*b*) if the authority happens to be Deputy Commissioner or above Deputy Commissioner, the appeal would lie to the Appellate Tribunal. But if the authority happens to be lower than that, clause 20 itself provides that revision would lie with the Board of Revenue, and a special appeal against the order of the Board of Revenue has been provided with the High Court. With these two parallel remedies afforded to the dealers and also to the prescribed authorities, I am afraid there would be lot of confusion and overlapping. If straightway clauses 20 and 23 could be deleted and the provisions of appeal could be brought on par with the Income-Tax Act, by providing two appeals, one with the prescribed authority according to clause 19 and another appeal with the Appellate Tribunal and then a broad-based revisional power vested in the High Court, that would be more convenient and without any confusion the dealers would get justice ultimately from the Highest Tribunal of the land. I would therefore suggest that the hon. Finance Minister should consider the request I am making, that clauses 20 and 23 should be dropped out altogether and an amendment made to clause 21 (*b*), which would provide two appeals and one revision and would naturally meet the objection often raised with regard to the Board of Revenue or other executive authority. It has been suggested by the Taxation Enquiry Commission that in many existing States the appeal or revision lies with the highest executive authority and that it does not create necessary confidence in the minds of the dealers and the public. They have therefore suggested that the final appeal should lie with an independent Tribunal constituted for the purpose and the power of revision would naturally lie with the highest tribunal of the land which should get an opportunity of finally disposing of the case on the question of law.

The next point which I would like to bring to the notice of the Finance Minister and also the Select Committee is in the respect to clauses 39 and 9. Clause 39 of the Bill provides that any amendment in the schedule should be made by the State Government by notification in the official gazette. The proviso however suggests that such notification should not be issued unless the draft is approved by the Assembly,

the consequence of which is that no amendment in the schedule could be made unless it is approved by the House. The only convenient procedure thought of in the Bill is that instead of a particular amending bill coming before the House and undergoing the entire parliamentary procedure of first, second and third readings, a more convenient and straight procedure would be to place on the Table of the House a draft notification, get the assent of the Legislative Assembly and amend the Schedule accordingly. But, if we read clause 9, we find that it confers powers on the Government to exempt and reduce certain taxes. In clause 9 there is no mention as to why the same procedure should not be followed even in regard to the provisions as is made in clause 39, if the Government wants to exempt certain specified classes of persons or reduce the tax mentioned in one of the schedules. Similarly in the case of clause 9 also, the draft notification which the Government would issue in pursuance of clause 9 should be placed on the Table of the Legislative Assembly. Otherwise Clauses 9 and 39 would be mutually conflicting and while clause 39 concedes supremacy of the Legislative Assembly, clause 9 usurps that supremacy, and any reduction in the rate of tax or any exemption in regard to certain specified classes of taxes or persons could be effected even without referring the matter to the Legislative Assembly. I would therefore suggest that the same proviso obtaining in clause 39 should be added to clause 9 also so that the supramacy of the Legislature could be conceded as far as clause 9 also is concerned.

Then, I would also suggest the constitution of Sales Tax Advisory Committee which has already been recommended in the Taxation Enquiry Commission Report. In certain States where such Advisory Committees are constituted, it has been found that they are of considerable help ; there will be some liaison between this Sales Tax Department and the Commerce and Industry. It would be certainly very helpful to the Government if the Chambers of Commerce or commercial bodies or associations are associated with the activities of the Sales Tax Department. They need not discuss the individual assessment or individual grievance of a particular dealer, but they are only to advise the Government on various other general matters pertaining to the Sales Tax Act. And it has been found in certain States that such Advisory bodies are very helpful to the Government. I would therefore suggest the early constitution of Sales Tax Advisory

Committees in Andhra Pradesh also. I was told that there was such Advisory Committee in the former Andhra State, but that Advisory Committee did not meet. But as far as Hyderabad State was concerned, there was no Advisory Committee at all. As this is a suggestion which was also made by the Taxation Enquiry Commission, I suggest early constitution of such Advisory Committee in Andhra Pradesh also.

Then, the other point which I would like to bring to the Notice of the Finance Minister is in regard to Clause 41. Clause 41 relates to power to remove difficulties. This clause confers on the State Government, if I may be allowed to say, some blanket power to make new provisions and add them to the Act and give it the effect of law under the garb of removal of difficulties. Hon. Members of the House probably know that similar powers are conferred on the President of India under Article 392 of the Constitution of India. But that power also was confined to the transitional period and it has been very specifically mentioned that no such order shall be made by the President after the Parliament is constituted under Chapter V and meeting for the first time. So that power of removal of difficulties was vested in the President only for a temporary period and every such order made by the President was enjoined to be placed before the Parliament. In this Bill I do not find any such provision in clause 41. It would be advisable if a similar provision is made in this Bill also. I do understand that there will be some difficulties in working it out in the Act practically.

I do not dispute the Clause itself, but what I would like to suggest is that, when the Government exercises powers under Clause 41, the Assembly should also be kept in touch; and, as and when provisions are made or notifications issued under Clause 41, they should be placed also on the Table of the House, so that the House would be in touch with the difficulties that have arisen and would know how the Government have removed those difficulties. I would therefore suggest that a proviso should be added to Clause 41 making it obligatory on the part of the Government to see that, whenever any notification etc., is issued under that clause, it is laid on the Table of the House.

The last point I would like to suggest is with regard to Clause 34 of the Bill which relates to the appearance before

any authority,—I mean, the Sales-tax authorities. Probably, there is some printing mistake. Or a mistake seems to have been committed while borrowing from Section 9 of the Hyderabad Act, so far as Clause 34 of the present Bill is concerned. I think it is a drafting mistake or an error.

*Sri K. Venkata Rao*: An amendment is tabled and circulated already.

*Sri Gopalrao Ekbote*: I have not received it. Not only that. With regard to certain other things also, I would like to invite your attention. If Clause 34 is compared with Section 9-A of the Hyderabad Act, it will be seen certain very important provisions of Section 9-A. are dropped out. I wouldtherefore invite your attention to Section 9-A. On a comparative study I suggest that what is contained in Section 9-A may be incorporated in the present Clause 34. Sub-clause (*b*) of the present Clause 34 should be removed, and legal practitioners also should be allowed to appear before such authorities. If an amendment is already circulated to that effect, I have no objection. If a provision to that effect is incorporated in Clause 34, I think it would be all right.

*Sri K. Venkata Rao*: The amendment circulated is:

At page 49, in clause 34, for " (*b*) to require to production of any document; ", read " (*b*) by a legal practitioner; or "

*Sri Gopalrao Ekbote*: I did not get a copy of that amendment. I am glad that an amendment has already been tabled.

With these few suggestions, I would conclude my speech.

*శ్రీ పప్పూరి రామాచార్యులు (ధర్మవరం-జనరల్) :— అధ్యక్షా, ఈ అమ్మకపు పన్నును కల్పవృక్షము కామధేనువులతో పోల్చినారు. నిజమే దీనివలన ఆదాయము రాను రాను హెచ్చుచున్నది. రైతులమీద పన్ను భారము తగ్గించునుద్దేశముతో యీ పన్ను కనిపెట్టబడినది. వాస్తవమునకు ఆహార ధాన్యములను పండించు రైతులమీద భూమిశిస్తును పూర్తిగా తీసివేయుట న్యాయము. ఇప్పుడు పన్నును గూడ హెచ్చించుచున్నాము. ఇందువలన ప్రజలమీద పన్నుల భారము ఇనుమడించుచున్నది.

రాయలసీమలో ముఖ్యముగా అనంతపురం జిల్లాలో రైతులకు డబ్బునిచ్చు పంటలు రెండే ఒక్కటి ప్రత్తి, రెండవది వేరుశనగ. ప్రత్తిమీద అమ్మకపు పన్ను కడపటి కొనుగోలు దారుని మీద వేయ బడినది. ఇది యుక్తమే. కాని వేరుశనగ పన్ను మొదటి కొనగోలుదారుని మీద వేయబడినది.

రైతులు వేరుశనగనే పండించరు. ఉన్న భూమిలో కొంత వేరుశనగ కొంత ఆహార ధాన్యము వేసెదరు. ఇంతో అంతో వేరుశనగను పండించు రైతులు నేరుగా మిల్లునకు దాని నమ్మరు. కాని తమ ఊరిలోని వ్యాపారస్తులలో తోటి రైతులకో అమ్మెదరు. వారు ఒకటి రెండు బండ్లలోనో, లారీలలోనో తగినంత సరుకు వేసికొని మిల్లు యజమానులకు అమ్మి వేసెదరు.

ఇప్పుడున్న రీతిగా మొదటి కొనగోలుదారుడే అమ్మకపు పన్ను చెల్లింపవలెనన్న చిన్న రైతులుగూడ లెక్క పుస్తకములను పెట్టుకోవలెను. వారికి చదువురాదు. లెక్కలు పెట్టుకొనుట తెలియదు. కావున ఈ చిన్న రైతు వ్యాపారస్థులు కమర్షియల్ టాక్సు ఉద్యోగులవారికి చిక్కి కష్ట పడవలసివచ్చును. అట్లుగాక యీ పన్నును మిల్లునుండి వసూలు చేయుపట్ల సర్కారునకు ఎక్కువ లాభమువచ్చును. మొత్తముగా మిల్లు యజమానుడే పన్నునంతయు చెల్లించును. ఇందు వలన రైతులకుగాని, చిల్లరవ్యాపారస్థులకుగానీ కష ముండదు. సెలక్టు కమిటీవారు దీనిని ఆ విధముగా సవరింప కోరుచున్నాను.

రెవిన్యూ డిపార్టుమెంటులో ఎందరు రెడ్లు, కరణములు రెవిన్యూ ఇన్‌స్పెక్టరులు తహశీలు దారులు, కలెక్టరులుండి భూమి శిస్తును వసూలు చేయుచున్నారు. యీ రెవిన్యూ సిబ్బంది ఖర్చే నాలుగైదు కోట్లు అగుచున్నది. తక్కువ సిబ్బంది ఖర్చుతో సేల్సుటాక్సు మూలముగా ల్యాండు రెవిన్యూ కంటే ఎక్కువ పన్ను వసూలు కాగలదు. వర్తకులే ఈ పన్నును వసూలు చేయు భారమును వహించి వాయిదా తప్పకుండ చెల్లింపగలరు.

కామధేనువునైనను దానిని గీరి, దువ్వి, బుజ్జగించిన యడల ఎక్కువ పాలిచ్చును. కాని కాళ్ళు కట్టివేసి చెలకోలతో కొట్టి పితికిన యడల ఇయ్యవలసిన పాలియ్యక ఎగజేపును. ఆ విధ ముగా మనము వర్తకుల ఎడల గౌరవ మర్యాదలు చూపిన యడల వారు సరిగా లెక్కలు పెట్టి మనకు పన్నులు చెల్లింతురు.

కాని, ప్రభుత్వమువారు అట్టి వర్తకుల ఎడ మర్యాద చూపుటలేదు. వారి అపీసులలో ఇండ్లలో దూరి వస్తువులను పుస్తకములను శోధింపవచ్చునని 28 వ సెక్షనులోని 3, 4 క్లాజులు చెప్పుచున్నవి. అంతేకాదు, వారికి అనుమానముతోచిన యడల ఏ పుస్తకములనైన తమ అవసరము తీరువరకును యీ అధికారస్తులు తమ వద్దనే ఉంచుకోవచ్చును అని యున్నది.

ఇందులోనే ప్రమాదమంతయునున్నది. అధికారి కోరినయడల ఏ వర్తకునినైనను చిక్కులలో పెట్ట వచ్చును. వానిలెక్కల పుస్తకములనుపట్టుకొని పెళ్ళిలేనవద్ద ఉంచుకొన్న యడల ఆ వర్తకుని వ్యాపారమంతయు కట్టుబడ్డి పోవును. జమా లెక్కలు తెలియక ఎవ్వడెంత తనకియ్యవలెనో, ఎవ్వనికి

తానెంత యియ్యవలెనో చెప్పువాడు లేక అంధకారములో చిక్కిపోవును. ఆ లెక్కలపుస్తకములో ఖాతాదారు లియ్యవలసిన మొత్తములు బిల్లుమీద వారి సంతకములతో ఉండును. ఆ పేజీలను అధికారులు గాకున్న ఆఫీసు నౌకరులు చించివేసిన దిక్కెవరు? వాయిదాలు పోయినను అడుగువారెవ్వరు?

కావున యీ క్లాజు ఉద్యోగులకు నిరంకుశాధికారము నిచ్చి వారిని దుర్మార్గములకు పేరి రేపించుచున్నది. ఇప్పుడున్న ఉద్యోగులందరును మంచివారే అనుకొందాము. ముందు మంచి వారు రాకపోవచ్చును. ఉన్నవారికే ఏవర్తకుని మీదనైన ఏకారణముచేతనైనను కోపము రావచ్చును. తాను కోరిన పని చేయలేదనియో, పంపమన్న వస్తువు పంపలేదనియో ఆ అధికారికి వర్తకునిమీద కోపము వచ్చినప్పుడు అతడు వానిని నాశనము చేయుటకు అధికారము అవకాశ మిచ్చుచున్నది. మనము చేయు చట్టములోనే ఇట్టి అవకాశములు కల్పించినప్పుడు అధికారులు లంచగొండులు దుర్మార్గులైనచో అది వారి తప్పుకాదు. కావున అట్టి అవకాశము లేకుండ యీ క్లాజులను సవరింప గోరుచున్నాను.

అధికారులు ఇష్టమువచ్చి లెక్కలు పరిశీలింపనీ, కాపీలు వ్రాసుకొనని అనుమానమున్న యెడల ఆ లెక్కల పుస్తకములకు తమ సీలు వేయనీ, కాక, పేజీ పేజీకి ఆ యధికారి సంతకములు చేయనీ, లేదా లెక్కలు తెమ్మనప్పుడు ఆ వర్తకుడు కోరినచో ఆ లెక్కలను తానే వచ్చి స్వయముగా చూపి, ఆ పుస్తకములను తెచ్చుకొననీ, ఇన్ని సదుపాయలున్నప్పుడు వానిని పోగొట్టి యీ టాక్సు ఉద్యోగులు వర్తకుల లెక్కల పుస్తకములను సంగ్రహించుకొని పోయి తమ ఇష్టము వచ్చినన్నాళ్లు ఉంచుకొననిమ్మనుట న్యాయముకాదు. అందువలన ఆ బాధలు పడలేక అధికారులకు వర్తకులలోనై లంచములిచ్చెదరు. ఇరువురును ఏకమై సర్కారునకు వచ్చు ఆదాయమును అపహరించెదరు. సెలక్టు కమిటీవారు యీ విషయమును ఆలోచింపదగును.

ఇంకొక్కటి తెలంగాణాములో అమ్మకపు పన్ను కొన్ని వస్తువులమీద మినహాయింపబడినది. ఆంధ్రదేశములో మరికొన్ని వస్తువులమీద మినహాయింపబడినది. యీ రెంటిని సమన్వయపరచి యీ క్రొత్త బిల్లు ఆ వస్తువులను పేర్కొన్నవో లేక అది పేరు, ఇది పేరుగా నున్నవో ప్రభుత్వము పరిశీలింపదగును. నాకిచ్చిన కాలపరిమితి ముగిసినది. పై విషయములను ప్రభుత్వము వారు జాగ్రత్తగా పరిశీలింపదగునని కోరుచున్నాను.

*శ్రీ గొత్తూరు సీతయ్యగుప్త (ముషీరాబాదు):—అధ్యక్షా! ఈ బిల్లులో బియ్యమునకు మాత్రం సింగిల్ పాయింట్ టాక్సు ఒప్పుకున్నారు. ఇంకా పేదే బీదవారు ఉపయోగించే ఆహార పదార్థాలు—జొన్నలు, తమిదలు మొదలైనవి కూడ, బియ్యమునకు టాక్సు విధించిన ప్రకారము ఆ షెడ్యూలులోనే చేర్చటం సమంజసమని మనవి చేసుకొంటున్నాను. ఈ సేల్సు టాక్సు యొక్క ఉద్దేశమేమంటే, అమ్మకం అయిన వస్తువుల మీదగాని, ఖరీదుచేసిన వస్తువుల మీదగాని, టాక్సు వేయాలి. కాని ఈ బిల్లులో తదితర ఖర్చులు ఏవైతే ఉంటాయో వాటిపైన కూడ టాక్సు వేయాలని ఏదైతే ఉన్నదో ఆ యొక్క ఉద్దేశం మారిపోతుంది. కాబట్టి దీనిపైన కూడ ఆలోచన చేయవలసి యుంటుంది.

3 వ సెక్షన్ ట్రిబ్యునల్ గురించి ఉన్నది. ట్రిబ్యునల్ కు ఛైర్మన్ గా ఒక జ్యూడిషియల్ ఆఫీసరు ఉంటాడు. ఇద్దరు మెంబర్లు కలిగిన ట్రిబ్యునల్ లో, ఇంకొక మెంబరును ఛైర్మనే కాన్ స్టిట్యూట్ చేస్తాడని ఇందులో ఉన్నది. ముగ్గురున్నది బాగానే ఉన్నది, కాని ఇద్దరు కూర్చున్నప్పుడు ఛైర్మన్ అయినవాడు అందులో ఉండాలి. ఒక్క మెంబరు అని ఏదైతే ఉన్నదో, అది ఉచితంకాదు. ఏమాత్రం కూడ అది ఉండనేరదు.

సెక్షన్ 19 క్రింద డిప్యూటి కమీషనర్ గారికి, సెక్షన్సు 20, 21 క్రింద ట్రిబ్యునల్ కు, సెక్షన్ 22 క్రింద హైకోర్టుకు అప్పీల్ చేసుకొనవచ్చునని ఉన్నది. అయితే లోగడ, అనగా ఇంతవరకు ఉన్నటువంటి బిల్లులో, అడ్మిటెడ్ టాక్సు, పుస్తకాల ప్రకారం చూపించబడు లెక్కలకు టాక్సు చెల్లించి అప్పీలు చేసుకొనవలెనని ఉండెడిది. కాని ఇప్పుడు ఆఫీసరు ఏ టాక్సు వేస్తాడో, దానిని పూర్తిగా చెల్లించి అప్పీలు చేసుకొనవలెనని ఉన్నది. అప్పీలుకు, టాక్సు చెల్లించేదానికీ ఏమాత్రం సంబంధములేదు కాబట్టి ఆఫీసరు ఏటాక్సు వేస్తాడో దానిని గవర్నమెంటు రాబట్టవలసిన విధి. కాని అప్పీలు చేసుకొనుట ఫండమెంటల్ రైట్. కాబట్టి ఇప్పుడు ఇది ఏమాత్రం కూడ చెల్లనేరదు.

సెక్షన్ 29. ఇది ప్రొసీజర్ వవర్సుకు సంబంధించినది. ఇది పౌర గౌరవానికి హాని అని మనవి చేసుకుంటున్నాను. ఎందుకంటే, ఒక ఇంటిలోకిగాని, ఎక్కడికైనా పోయి, వస్తువులు తలాష్ చేసి, వాని ఇష్టము వచ్చినట్లు రాసుకువచ్చే అధికారం ఆఫీసరుకు ఇచ్చారు. ఇందులో కొంత అమెండ్ మెంట్ కావలసి యున్నది. ఆ ఇంటిప్రక్క ఉండే ఇద్దరు పెద్దమనుష్యులను పిలిచి వారి ఎదుట పంచనామాచేసి రిపోర్టు ఇవ్వాలని నా మనవి.

సెక్షన్ 30 సింపుల్ ఇంప్రిజన్ మెంటుకు సంబంధించి ఉన్నది. అంటే 6 మాసములు శిక్షగాని, లేక 2 వేల రూపాయలు జరిమానాగాని విధించే అధికారం ఇచ్చారు. ఈ ప్రకారంగా మన భారత వర్షములో ఎక్కడాలేదు. ఎక్కడో పాకిస్తానుకు దగ్గరగావున్న బౌండరీ ప్రాంతాలలో తప్ప, ఇతర దేశాలకు పోయే చోట్లతప్ప తతిమ్మా ప్రాంతాలలో సేల్సు టాక్సుకు సంబంధించి ఎక్కడాలేదు. కాబట్టి ఇంప్రిజన్ మెంట్ అనేది ఇందులో ఉండకూడదని మనవి చేసుకొంటున్నాను.

ఏ వస్తువులపైన ఎక్కువ పన్ను వేయవలెను, ఏ వస్తువులపైన తక్కువ పన్ను వేయవలెన అనే విషయం అపోజిషన్ గౌరవ సభ్యులు అభిప్రాయం వెలిబుచ్చారు. దానితో నేను ఏమాత్రం సహకరించను. ఎందుకంటే ఇతర దేశాలలో రష్యా, ఇంగ్లండ్, అమెరికా మొదలైన దేశాల్లో చాలా సౌకర్యాలు ఉన్నాయి. ఇంగ్లండులో పుట్టగానే ప్రతివానికి జీవనోపాధి కోసం గవర్నమెంటు ఒక వ్యవస్థ చేస్తుంది. ఇంకా ఎన్నో సౌకర్యాలున్నాయి. అటువంటి సౌకర్యాలు మన దేశంలోలేవు. మనది వెనుకబడ్డ దేశమని ఒప్పుకుంటున్నాము. అందులో తెలంగాణా ప్రాంతం అన్నిటికన్న వెనుకబడ్డ ప్రాంతమని ప్రత్యేకంగా చెప్ప నక్కరలేదు. అటువంటి తెలంగాణాలో నూటికి నూరు వంతులు టాక్సు, 66 వంతులు టాక్సు, 44 వంతులు టాక్సు—ఈ ప్రకారంగా టాక్సులు వేయడం ప్రజా ప్రతినిధులమైన మనం ఆ ప్రకారం అభిప్రాయాలు వెలిబుచ్చడం ష

మాత్రం సమంజసంకాదని మనవి చేసుకుంటూ, ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలనిగౌరవనీయ మంత్రిగారు వెలిబుచ్చిన అభిప్రాయంతో ఏకీభవిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఈ సేల్సుటాక్సు బిల్, ఆంధ్ర, తెలంగాణా కలిసిన తరువాత, యింత త్వరగా తేవడం సంతోషించ దగిన విషయమే. అయితే ఈ రెంటిలో వున్నటువంటి, అనగా హైదరాబాదు యాక్టు, ఆంధ్రయాక్టులలో ఉన్న మంచి ఒక మూలకు పోయి రెంటిలో వున్న చెడుగు యేకమై దీని రూపంగా వస్తుందేమోనని, కొంత భయముగా వున్నది. అది జరగకుండా ఉండుటకు ప్రయత్నించాలి. అసలు ఈ సేల్సుటాక్సు అనేది prohibition అమలు పరచవలసి వచ్చినప్పుడు, ఆ లోటును పూడ్చటానికి తగిన డబ్బును సమకూర్చుటకు తేసుకు రాబడినది. దానివలన, అప్పుడు ఏ కొద్ది మొత్తమో కావస్తుందని అనుకొన్నారు. కాని ఈనాడు మొత్తంగా ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితిలోకి దీనిని లాక్కుపోయేందుకు ఆలోచిస్తున్నట్లు కనబడుచున్నది. అయితే సేల్సుటాక్సును ఎవరిమీదవేయ వచ్చును, ఏఏవస్తువులమీద వేయ వచ్చును అనే ప్రాతిపదిక వున్నది. ఈ బిల్లును యధాతధంగా ఎవరూ oppose చేయుటలేదు. సేల్సుటాక్సు వేయటానికి ఎవరూ oppose చేయరు కాని అది ఎవరిమీద పడుతుందో, ఎవరికి తగులుతుందో తెలియదు. చేతిలోనివాళ్ళు విసిరి పుచ్చుకు వేస్తే ఎవరికి ఏవిధంగా తగులుతుందో తెలియదు, కొందరికి తగలవచ్చు, కొందరికి తగలకపోవచ్చు. తగిలిన తరువాత ఏడ్చినవాళ్ళను లాగి వేద్దాము, తగలకపోతే తరువాత చూద్దాము, అనే లెక్కలో వస్తుంది. ఈ బిల్లులో అయిదురకాల షెడ్యూల్సును జతపరిచారు. ఆఖరు షెడ్యూలులో Sales Tax తగిలినవారందరినీ చెబుతూ వ్రాశారు. ఇందులో గుడ్డలు అమ్ముకునేవారు సాధారణపు "Cloth woven and hand spun and handloom yarn" అని వున్నది. దానితోబాటు గుడ్డల వ్యాపారము చేసుకునేవారున్నారు. అయితే యీ tax గుడ్డకే exemption వస్తున్నదా, లేకపోతే యితరవాటికికూడావా? ఇదిగాక యింకొక సమస్య ఉన్నది. Virginia tobacco మీద కూడా tax వేస్తున్నాము. పొగాకు మీదవేస్తే అభ్యంతరము లేదు. యీ tax వేయడమనేది Central Government చేస్తున్నది గనుక దానికి అవకాశము కలిగిందని అనుకుంటున్నాము. ఈ tax ను పుగాకుకు వున్న ఖరీదుకంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు.

శ్రీ కె. వెంకట్రావు:—వచ్చే జులైనుంచి యీ tax వేయడము Central Government కు వెళ్ళి పోతున్నది లెండి ఇక మనకాబాధ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—సరే, అయితే బాధ వదిలేపోయే విషయము కాదు. మొత్తము మీద ఈ పుగాకు వగైరాలమీద tax వేయడము అంతా Centre కు పోతుందని చెబుతున్నారు గనుక, యిక దానిని గురించి చర్చలు వారే చేసుకుంటారు. ఇక మీదట ఆ భారము మనరాష్ట్ర ప్రభుత్వమునకు తప్పిపోయినట్లే, అందుకు చాలా సంతోషము. ఇక పోతే తక్కినవి బియ్యము, తిండి ధాన్యముల మీద వేయవద్దు అని Central Government వారు essential articles కు సంబంధించిన ఒక యాక్టు

ప్యాసు చేశారు. దానికి అంతర్రాష్ట్రీ సేల్సుటాక్సుబిల్లు వ్యవహారము వచ్చినప్పుడు, ఆలోచించి అది అవసరము లేదని చెప్పారు. మన ప్రభుత్వానికి వచ్చే ఆదాయము కొస్త Central Government అజ్మాయిషీలోనికి పోయింది. పోతే prohibition జయప్రదముగ అమలు జరుపుతున్నాము గనుక దానికి ప్రత్యామ్నాయముగా కావలసిన ఆదాయమును సరిపుచ్చుకోడానికి వేరే ఏదైనా వేస్తామని చెబుతారా? ఈరోజున మనము Social Welfare State లో ఉన్నాము. Prohibition మన రాష్ట్రములో ఎంతవరకు అమలుజరుగుచున్నదో మనకు తెలుసు. ఒకవైపున అది అమలు జరగకుండా ఉంటే, యీ ప్రాంతములో Sales Tax ను వసూలు చేస్తున్నాము. Prohibition అమలు జరగవలసిన ప్రాంతములో అది సరిగా అమలుజరుపుకోలేక పోతున్నాము. Sales Tax మాత్రము జయప్రదముగా అమలు జరుగుతున్నది. Sales Tax జయప్రదముగ అమలు జరిగే ప్రయత్నము చేసుకుంటున్నప్పుడు Social Welfare State కు కావలసిన పద్ధతులలో అది అమలు జరుగుచున్నదా అనేదే ప్రశ్న. లేదు. అది అమలు జరిపితే వృధాఅయింది గనుక అది, యిది రెండు ఆదాయములు ఉపయోగ పడుతాయి గనుక తీసుకుంటామని అంటారు? అట్లాఅయితే ఆ పద్ధతులతోనైనా తీసుకోండి. అది కాకుండా యిది కాకుండా, యిక్కడ తీసుకుంటున్నాము. అసందర్భముగా ఉంటే సౌకర్యాలు అన్నీ యాక్టులోనికి వస్తున్నవి. సందర్భముగా ఉండి రాగలిగినవన్నీ జారిపోతున్నవి. ఈ విధానములో మార్పు రాకపోతే విలులేదని చెబుతున్నారు. అయితే అది Sales Tax Committee కి పోతాయి గనుక, అక్కడ ఈ విషయము సమగ్రంగా చర్చించటానికి అవకాశమువుంటుంది.

తరువాత luxury articles ఉన్నవి. ఇవి చాలా పెద్దపెద్దవాళ్ళు ఉపయోగపరుచుకునేవి ఉన్నవి. వాటిమీద ఏ విధముగ వేస్తే మంచిది అని ఆలోచిస్తే, వాటికి టాక్సులు ఎక్కించుతా మంటారా? ఎక్కిస్తామని అంటే, ఎక్కించే పద్ధతి ఏమి కల్పించడము లేదు. ఉదహారణ చెప్పాలంటే, previous stones అంటే వజ్రాలు వైడూర్యాలు, గోమేధికములు పుష్యరాగలు వగైరాలు అన్నింటిమీద వేయడము అవసరమే. ఏదో ఒక రకము మీద కాకుండా అన్నింటిమీద వేశామని అంటున్నారు. తుపాకులు కొన్నే పెద్దమనుష్యులు ఉన్నారు. వారికి కొస్త ఎక్కువగా వేస్తే కొంతవరకు మంచిదని అనుకుంటాను. అందువల్ల యిప్పుడు వేసే టాక్సు డబుల్‌గా వేస్తే ప్రభుత్వానికి యింకా కొంత ఆదాయము వస్తుంది. అసలు యీ టాక్సుద్వారా వచ్చే ఆదాయము తక్కువేనని అంటున్నారు. ఈ టాక్సులు ఎక్కువ చేయదలిస్తే కాఫీహొటల్సుమీదకూడ వేస్తే, తప్పకుండా ఎక్కువ ఆదాయము వస్తుందని నాకు బాగా తెలుసు. కాఫీహొటల్సుమీద వేస్తే, ఆహారపదార్థముల మీద వేయడము తప్పిపోతుంది. ఈ tax వేసేటప్పుడు 7,500 రూ. లు వ్యాపారము చేస్తే దానిమీద రూపాయికి రెండు నయాపైసలు tax వేస్తామని చెప్పారు. బియ్యము వగైరాలు అమ్మితే ఆ వస్తువుల మీద కూడా దామాషా ప్రకారము మరల tax వేయవచ్చునన్నారు. ఇది నిజము అవునో

కాదోనని అనుమానము తగిలింది. ఈ విధముగా అయితే యిది double taxation కాకుండావుంటుందా అని అనుమానము వచ్చింది గనుక అది నివృత్తి చేయమని కోరుతున్నాను.

ఇక పోతే, నయాపైసల వ్యవహారము వస్తే అది accounting కు చాలా సులభము గా వుంటుందని చెప్పినందున, ప్రజలకు కూడ ఎక్కువ ఉపయోగముగాను, సౌకర్యముగాను ఉంటుందని అనుకున్నాము. నిజమే అయితే కావచ్చు. కాని అవి వచ్చి యిప్పటికి పదిహేను రోజులు అయినా కాలేదు. ఇంతవరకు జరిగిన అనుభవమును బట్టి చూస్తే, వాటివల్ల ప్రతివాడికి రోజు రోజుకు ఖర్చు ఎక్కువగా పెరిగి పోతున్నది. కాని అది అట్లా జరగదని అన్నారు. అది భవిష్యత్తులో అలా జరగదేమోకాని, ప్రస్తుతము మాత్రము ఖర్చు పెరిగినట్లు కనబడుతున్నది. మంత్రిగారు యీ బిల్లును ప్రతిపాదిస్తూ యీ నయాపైసల వల్ల కలిగిన తేడాలవల్ల ప్రభుత్వానికి సుమారు 80 లక్షలు కొత్తగా ఆదాయము వచ్చే పద్ధతి వచ్చిందని అన్నారు. Exchequer కు అది డబ్బుగా కనబడవచ్చుగాని, శాసనసభ్యులకు మాత్రము యిది గడ్డు సమస్యగానే ఉన్నదని చెప్పవచ్చు. గ్రామాలకుపోయి చూస్తే, యీ నయాపైసల వల్ల కలిగే తేడాలవల్ల సుమారు యాభై లక్షల దాకా అమాయక ప్రజలవద్ద నుంచి కాజేస్తున్నారు. దీనికి ఏమిచేస్తున్నారని అంటే, ఏమి చెప్పాలో తెలియడము లేదు. ప్రజలకు యీ నయాపైసల లెక్కలు తెలియకుండా వున్నవి. ప్రభుత్వము యీ నయాపైసలను ప్రవేశపెట్టింది. భారము ఎక్కించటానికా తగ్గించ టానికా ?

శ్రీ కె. వెంకటారావు :—గోపాలకృష్ణయ్యగారు ప్రజలవద్దనుంచి కాజేస్తున్నారని అంటు న్నారు. అది బహుశ Finance Minister యింట్లోకి వెళ్లుతున్నదనా ? కాజేస్తు న్నారన్న భాషకు అర్థము ఏమిటి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Appropriation అంటే కాజేయడమే. ఆ డబ్బు తీసుకుంటున్నారుగదా ! నేను misappropriation అని అనలేదు. తీసుకుంటున్నారన్న మాటగా అన్నాను. కాజేయడమంటే, ప్రింగారని చెప్పడము లేదు. ఆ డబ్బును exchequer లోనికి ప్రభుత్వము తీసుకుంటున్నారు. అదికాదు అని చెప్పినట్లైతే నేను ఏమి చెప్పనక్కర లేదు. Finance Minister యీ డబ్బును తనకోసము తీసుకోవడములేదు. ఆయన తీసుకునేది యిందులో ఏదిలేదు. ఇది public గా తీసుకుంటున్నారు. ఆ డబ్బు public గా appropriation క్రిందకు వస్తుంది. కనుక తీసుకుంటు న్నారని చెప్పినప్పుడు, అది Finance Minister తీసుకుంటారని నేను ఎట్లా చెప్పేది ? వారు మాత్రముఎట్లా అనుకుంటారు ?

శ్రీ కె. వెంకటారావు :—గోపాలకృష్ణయ్యగారు డబ్బుకాజేస్తున్నారన్న మాట ఉపయో గించారు గనుక అంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కాజేయడమనేది, ప్రజలవద్దనుంచి కాజేయడమే జరుగుతున్నది. ఎందువల్ల అంటున్నానని అంటే, యీ బిల్లును తీసుకుని వచ్చునప్పుడు శాసన

సభ్యుల అందరి exchequer కు అని ఆలోచించినప్పుడు యిది బాగానే ఉంటుంది అనుకున్నాము కాని, కాజేస్తున్నాము అనే అభిప్రాయము వీరికి కలుగదేమో అని మనవి చేస్తున్నాను.

(Interruption by the Sri K. Venkata Rao:— అది ఏదో అంతవరకే జవాబు చెప్పుతాను.)

అందువల్ల యిప్పుడు ఉన్న పద్ధతిలో నయాపైసలవల్ల వచ్చే మార్పులవల్ల సామాన్య ప్రజా నీకము మీద ఏ మాత్రము భారము పడకూడదు. కొత్త ప్రయత్నము ప్రభుత్వానికి ఉండకూడదు.

తరువాత Purchase Tax అని, Sales Tax అని యాక్టులు వచ్చినవి. ఒకచోట Purchase Tax వేయడము జరుగుతూంటే, యింకొకచోట Sales Tax వేయడము జరుగుతున్నది. ఈ రెండుకూడ ఒకేసారి ఒకేవ్యక్తిమీద రాకుండా జేయుమని అంటే, చూస్తున్నామని అంటున్నారు. వడ్లమీద, బియ్యముమీద రెండు విధాలుగా, రెండు సార్లు tax వేయడము అవుతున్నది. ఇది మనకందరికీ తెలుసు. ఆ విధముగా రెండుసార్లు tax తగలకుండా అరికట్టి గలుగు తుందా ప్రభుత్వము అనేది నాకు ప్రస్ఫుటముగాలేదు. ఒకవేళ అందులో అదీ గర్భియుతంగా ఉంటే, ఆతరువాత వచ్చినప్పుడు, దాన్ని గురించి తెలుసుకోవాలని నాకు కోరిక ఉన్నది.

సహకార శాఖమంత్రి (డి . సంజీవయ్య):—క్రిందటిసారి ఆ బిల్లు తెచ్చి ప్రవేశపెట్టినప్పుడు ఒక చిన్న amendmentను కూడ ప్రవేశపెట్టి ప్యాసు చేశాము. ఏదైనా ఒక particular quantity of paddy మీద tax వేస్తే, తరువాత ఆ paddy నే బియ్యముగా చేసి అమ్మితే, అది ఆయన బుజువుచేయగలిగితే, ఆ బియ్యముమీద tax ఉండకూడదు అని బిల్లులో మార్పు చేశాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది నిజమే ఒప్పుకుంటాను. కాని ఆ బుజువు చేసే భారము ఎవరిమీద ఉన్నదనేదే ప్రశ్న. ఆ డబ్బు యిచ్చుకునేవాడిమీద కాదు. ఈ tax వేశారేమండి అని దాగిపోయేవాడు అంటాడు. అలాంటి వాడిమీద వేశారు. వాడు లెక్కలు తెచ్చి ఎట్లా యివ్వగలడు? వాడు ఆ విషయములో జాగ్రత్తగానే ఉంటాడు. కాబట్టి జాగ్రత్తగా ఉన్నవాడు ప్రతిసారి లెక్కలు తయారు చేయటానికి వచ్చినప్పుడే తీసుకోగలడు. అందువల్ల ఎవరైతే అది చేస్తారో వారికి రక్షణ ఉన్నది. ఎవరైతే చెప్పారో వాటాని అడగటానికి వాళ్లకు అవకాశము లేని రక్షణ ఉంది. అందువల్ల దానిని సరి జేసుకునేటటువంటి evasion ఏది అయితే ఉన్నదో దానిని సరియైన పద్ధతిలో అమలు జరపటానికి కావలసిన ప్రాతిపదిక అందులో వేశారంటే, అప్పుడు సంతోషిస్తాము.

శ్రీ డి. సంజీవయ్య :—ఇప్పుడు యీ బిల్లులో ఉన్నది ఏమిటంటే, ఎవరైనా బియ్యము తీసుకుని వెళ్లుతారో వారివద్ద దానికి ఒక certificate ఉండాలి. అంటే, ఈ బియ్యము కొన్నట్లు దానికి సంబంధించి యిచ్చిన Purchase Tax పత్రము తన వెంబడి తీసుకుని పోవలసి ఉంటుంది. ఆ పత్రము చూపించకపోతే ఆయనమీద మరల టాక్సు పడుతుంది. అందువల్ల రెండుసార్లు tax కట్టనవసరము లేకుండా ఆ పత్రము తప్పకుండ తనవెంట బెట్టుకొని వెళ్లుతాడు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అంతవరకు చాలా సంతోషమే. అయితే దీనిని గురించి ఎక్కువగా చర్చించ దలచలేదు. కాని యీ వచ్చే ఆదాయంతో ప్రభుత్వము యొక్క ఖర్చు పెరిగి పోతున్నప్పటికినీ దానితో సరిపుచ్చుకుందాము అనే పద్ధతి తీసుకుని వస్తాము అనిచి అంటే, దానికి ఎవరు కూడ చెప్పేది ఏమీ లేదు. కాని prohibtion కొరకు మొట్టమొదట తీసుకొని వచ్చిన కామధేనువును (Interruption)

శ్రీ కె. వెంకటరావు :—అది ఎప్పుడో ఇరవైఏండ్ల నాటి మాట. దాని సంగతి మరచి పోయినాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది ఎప్పుడూ జరిగే పద్ధతే. మనము ఎందుకైతే ఏదైనా అడగదలుస్తామో, అది మరచి పోతాము. కాని వచ్చిన డబ్బును మాత్రము ఖర్చు చేస్తూ ఉంటాము. అసలు మూలవిరాట్టు సంగతి మరచిపోయి, తక్కినవి ఎట్లా వచ్చినదని అడిగితే, అది ఎట్లా చెప్పతేమో, యిదికూడ అట్లాగే జరుగుతుంది. మళ్లీ prohibition అమలు జరప టానికి వచ్చేటప్పటికి, దానికి డబ్బు లేదు, ఆగమని చెబుతున్నారు. నేను మనవి చేసేది యిక్కడ తెలంగాణ విషయము. తెలంగాణాలో prohibition అమలు జరపాలనే ప్రశ్నవస్తే, అది సాధ్యమవుతుందా, లేదా అని మంత్రివర్గమువారు ఆలోచిస్తున్నారు. అసలు యిక్కడ prohibition జయప్రదము అవుతుందా, కాదా అనే ప్రశ్న ఒకటి ఉన్నది.

*Mr. Deputy Speaker :* the hon. member should address the Chair.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మేము మాట్లాడేటప్పుడు conversation తో మిత్రులను చూస్తూ address చేయవచ్చుకాని, తక్కిన సైమతో సభ్యులనుగాని, మంత్రులనుగాని, ఎవరిపైనా చూస్తూ మాట్లాడవచ్చు ననుకుంటాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—దానివల్ల వారికి మరింత ఉత్సాహము కలిగి, ఎక్కువగా అది controversy లోనికి దింపుతుంది. Any how hon. member must face the chair, address the chair.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తమవంక చూస్తునే ఉన్నాను. కాని అప్పుడప్పుడు సభలో కొందరు చెప్పిన విషయాలను గురించి వచ్చినప్పుడు, మాకు కూడ inspiration కలుగు తుంది. అందువల్ల కొద్దిగానైనా వారిపైపు చూచి చెప్పవలసి వస్తుంది.

అందువల్ల prohibition విషయము తీసుకుంటే, యిప్పుడు తెలంగాణనుంచి వచ్చే డబ్బు తక్కువగా ఉంటుంది గనుక, prohibition ప్రవేశపెట్టరేమని అంటారు. అదీ బాగానే ఉందికాని అసలు prohibition యిక్కడ తెలంగాణలో అమలు జరపడము జయప్రదము కాదంటారా? జరపలేమని అంటారా? అమలు జరపలేకపోతే, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని చోట్లలో కూడ వదిలి పేయండి. దానికి మేము ఒప్పుకుంటాము. లేదు, ఆర్థిక పరిస్థితులవల్ల దానిని ప్రస్తుతము ఆపి వేశామని అంటారా? Prohibition వల్ల యిదివరకు అను కొన్నదానికంటే, యిప్పుడు ఎక్కువ డబ్బు వచ్చింది. దానికి బదులుగా తెచ్చిన sales tax ద్వారా ఎక్కువ డబ్బు వస్తున్నది. అది ఇక్కడ తెలంగాణలో ఎక్కువగా వస్తున్నదా, అక్కడ ఆంధ్రలో ఎక్కువగా వస్తున్నదా? అనే సమస్య అటుంచి దీనికి మించిన డబ్బు వచ్చిందని ఆర్థిక మంత్రిగారు ఆ వివరాలు తెలియజేస్తే, నేను యీ సంగతి అడగకుండా ఉండేవాడిని.

కావి వచ్చినదనేది మాత్రము అందరూ ఒప్పుకొంటారు. 4 కోట్ల రూపాయలు ఇప్పుడు అదనంగా ఉన్నది. 4 కోట్ల రూపాయలలో prohibition వల్ల పోయేది 2 కోట్లకన్న ఎక్కువ ఉండదు.

శ్రీ కె. వెంకటరావు :—దీనికి దానికి సంబంధములేదని చెప్పుతూఉంటే మళ్లీ ఎందుకు చెప్పుతారు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు సంబంధం లేదని చెప్పుతున్నారు. అసలు sales tax బిల్లు తీసుకు వచ్చింది. ఆ ప్రాతిపదిక మీదే కదా! దానిమీద వచ్చే ఆదాయం చూసుకొని prohibition ను తీసెయ్యమని Finance Commision వారు చెప్పారు. అందువల్ల Central Government కూడా prohibition ను మార్చడానికి ప్రయత్నించడంలేదు. మనం దానికి తగిన డబ్బు చూపించడం లేదు కనుక ఉన్నవాళ్లకు తప్పి మిగిలిన వాళ్లకు prohibition ను నిర్బంధం అమలు జరపడంలేదు ఆదాయం రావాలనే ప్రాతిపదిక మీద sales tax ప్రారంభించినట్లయితే నాకేమి అభ్యంతరంలేదు. Prohibition కు మారుగా డబ్బు రావాలనే దానికి sales tax ను ప్రారంభించామని చెప్పారు. తండ్రికి బిడ్డ పుట్టినపుడు 20 సంవత్సరాలైనా, 30 సంవత్సరాలైనా, ఎప్పుడైనా వాడే తండ్రిగా ఉంటాడు. అదేవిధంగా ఈ sales tax యొక్క origin కూడా.

ఈ sales tax బీదప్రజలను రోజురోజుకు బాధపెట్టే పద్ధతిలో ఉన్నది. దుకాణందారు చీటీవ్రాస్తే ఆ చీటి అంతాకలిపే వ్రాస్తాడు. ఆ పన్నుమీద కూడా sales tax వసూలు చేస్తున్నారని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. రూపాయిపెట్టి వస్తువు కొంటే 3 పైసలు పన్నువేస్తాడు. అట్లాగే అన్ని tax లు వేస్తారు. చివరకు అతని దగ్గరకు వచ్చేటప్పటికి 4 వేల రూపాయలు పైన వచ్చినటువంటి tax కలుస్తుంది. ఈ రెంటికి కలిపి గవర్నమెంటు tax వేస్తున్నారు. పైకి మాత్రం ఈ tax ప్రజలమీద పడకూడదు అంటారు. ఇది indirect tax అని చెప్పుతున్నారు. Direct — consumer మీదే పడుతున్నది. దానిని రక్షించే విధానం గనుక మీరు ఆలోచిస్తే, ఎంత tax వేసినా ఫరవాలేదని, producer మీద కూడా పడకుండా ఉండేటట్లు చూడవలెనని మనవి చేస్తున్నాను. ఇదీ buisiness కు సంబంధించినది గనుక ఈ రెండింటిని కూడా ప్రాతిపదికగా చేయవలసిందని కోరుతూ ఇంతటితో ముగిస్తున్నాను.

*శ్రీ ఎస్. వెంకయ్య (అద్దంకి) :—ఉపాధ్యక్షా, ఈ sales tax లాంటి బిల్లును త్వరగా చట్టం చేసే పరిస్థితి ఏర్పడుతున్నందున అది సమగ్రంగా ఉండకపోవచ్చుననే అనుమానం కలుగుతున్నది. ఎన్నో వస్తువులమీద పన్ను వేయవలసిఉంటుంది. ప్రతి ఒక్కదాని మీద పన్ను పడినందువల్ల వచ్చే కష్టాలను గుర్తించుకొని, వసూలు చేసుకోడానికి సరైన విధానాన్ని అనుసరించి ఈ చట్టాన్ని తయారు చేసినట్లయితే బాగుంటుంది. ప్రస్తుత చట్టాలు విభిన్నంగా ఉన్నందున పని జరగడానికి ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించడానికి త్వరగా ఈ చట్టం చేయడం అవసరమే

అవుతుంది. అందువలన Select Committee జాగ్రత్తగా కొన్ని సవరణలను చేయడము అవసరమని మనవి చేస్తున్నాను.

[ *Mr. Speaker in the Chair* ]

చిన్న వ్యాపారులను ఈ పన్ను నుంచి మినహాయిస్తున్నామని అన్నారు. చిన్న వ్యాపారస్థుల లెక్కలను తయారు చేసుకోవలసిన అవసరం, చిన్న వ్యాపారస్థులకు ఒత్తిడి కలిగించే పరిస్థితులు ఈ చట్టం నుంచి తప్పింపబడుటకు జాగ్రత్తగా తగు సవరణలను తీసుకురావాలని కోరుతున్నాను.

పొగాకుకు sales tax ను కూడా వేయడం చాల విపరీతమైన విషయమని అనుకొంటున్నాను. అయితే ఇప్పుడు ఈ రెండు నెలలను వదలి పెట్టకుండా 11 పైసల రేటును 16 పైసలవరకు తీసుకు వెళ్లారు. విపరీతంగా పన్ను తీసుకుంటున్నారు. ఉత్పత్తి మీద, సిగరేట్లమీద కూడా ఏదో ఒక పన్ను తీసుకొంటూనే ఉన్నారు. Central Government వారు దీనిని ఈ list లో నుంచి తొలగించడానికి ప్రయత్నిస్తున్నారని విని సంతోషిస్తున్నాను.

ప్రస్తుతం తయారు చేయబడుతున్నటువంటి నేతివంట వాసనయో, రూపమో గలిగిన వనస్పతి లాంటి కృత్రిమమైన నెయ్యివల్ల గ్రామాలలో పాడి పరిశ్రమ దెబ్బతింటున్నది. దీనిమీద రూపాయికి 2 పైసలు మాత్రమే పన్ను వేయబడుతోంది. అయితే ఇది ఎవరికి అవసరమో నేను ఊహించుకో లేకుండా ఉన్నాను. దీనిని ఎక్కువగా హోటలులో ఉపయోగిస్తున్నారు. ప్రత్యేకించి పేదవాళ్లు అట్టే ఉపయోగించడం లేదు. ఇది ఆరోగ్యకరమని కూడా అనుకోడం లేదు. దీనిమీద హెచ్చు పన్ను వేసి పేదవాళ్ల చేతులలో ఉండే పాడి పరిశ్రమను ఎందుకు రక్షించ కూడదో, దీనిమీద అధిక ఆదాయాన్ని ఎందుకు రాబట్ట కూడదో, నేను ఊహించుకో లేకుండా ఉన్నాను. దీనిమీద పన్ను రెండుపైసలకన్న హెచ్చు చేయడంవల్ల ప్రజలకు లాభమేనని నేను అనుకొంటున్నాను. ఈ కృత్రిమ నెయ్యి ప్రతిహోటలులోను వాడబడడం మనం చూస్తూనే ఉన్నాము. దీనివల్ల అనారోగ్యం హెచ్చుతుందని చాలమంది అభిప్రాయపడుతున్నారు. అందువల్ల ఇది చౌకగా లేకుండా నెయ్యితో సమానమైన ధరలో ఉండేటట్లు చేయడం అవసరమని నేను భావిస్తున్నాను.

భూమిమీద పన్ను వేయబడుతున్నది. అలాగే భూమిలో ఉత్పత్తి అయ్యే వస్తువులమీద కూడా అనేక రకాలుగా పన్నులు వేయబడుతున్నాయి. ముఖ్యావసరాలైన వస్తువులమీదనైనా పన్ను వేయకపోతే ప్రభుత్వం నడిచేది ఎలాగా? అన్న అభిప్రాయంతో హెచ్చుగా పన్ను వేసినప్పటికి కూడా ఆహారవస్తువులమీద వేయడమువల్ల చౌకగా ఆహారధాన్యాలు అందించాలనే ఆశయానికే భంగం అని మనవి చేస్తున్నాను.

అత్యధిక పన్నులు వేసేముందు ప్రభుత్వం చేస్తున్న అత్యధిక ఖర్చులను తగ్గించుకోడానికి ప్రయత్నించడం చాల అవసరమని మనవి చేస్తున్నాను. ఆంధ్ర ప్రభుత్వంతో కలిసిపోయినప్పటికి,

మదాసు ప్రభుత్వంలో ఉన్న ఉద్యోగులకన్న రెండింతల సంఖ్య ఒక్కొక్క Departmentలో ఉన్నది. ఈ ప్రధానాధికారులందరు మనకు అవసరమా? అవసరంలేక పోయినట్లయితే ప్రజల మీద హెచ్చు పన్నులు వేసి బాధపెట్టి ఆర్జించిన డబ్బును ఈ ఉద్యోగులకు ఇచ్చుకుంటూ ఉండవలసినదేనా? అని ఆలోచించి నపుడు తక్షణం తగ్గించడం అవసరమనే విషయం స్పష్ట పడుతుంది. ప్రభుత్వ నిర్వహణకు ఎంతవరకు అవసరమో అంతవరకే ఉద్యోగులను ఉంచు కొంటే మంచిదిగాని అవసరానికి మించిన భారాన్ని మీద వేసుకోవడంవల్ల, అది ప్రజలను బాధపెట్టడమే అవుతుంది. ప్రభుత్వాన్ని నడిపేందుకు ఉద్యోగులు ఎంతవరకు అవసరమో ప్రభుత్వ వ్యయాన్ని ఎంతవరకు తగ్గించుకోడానికి అవకాశం ఉంటుందో జాగ్రత్తగా పరిశీలించేం దుకు ఒక కమిటీని నియమించవలెనని కోరుతూ ఉన్నాను. ప్రభుత్వంలో దుబారా వ్యయం ఉన్నదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. అటువంటప్పుడు ఈ క్రొత్త పన్నులు ఇచ్చుకోడానికి వారు బాధపడడమే గాకుండా ప్రభుత్వంమీద నిరసన కూడా బయలు దేరుతుందని మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం క్రొత్త పన్నులు వేయబోయే ముందు దుబారా వ్యయం తగ్గించుకోడానికి ప్రయత్నించ వలసిందిగా కోరుతూ Select Committee వారు సరైన సవరణలు చేయడానికి ప్రయత్ని స్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ కె. కోటిరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :—అధ్యక్షా, నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. 3వ Schedule లో పసుపుపైన purchase tax 6 నయాపైసలు అని వున్నది. 1955 వ సం. లో ఏ కారణంవల్లనోగాని పసుపువెల తగ్గి పోయింది. 1956లో మరీ తగ్గిపోయింది. 1957వ సం. లో అంతకంటెకూడా చాలా తగ్గిపోయింది (మా కడప జిల్లాలో పుట్టి అంటాము) పుట్టి పసుపు ఖరీదు నన్నూట ఏబది రూపాయలు. 1956లో ఇన్నూట ముప్పది రూపాయలు మొదలు కొని 180 రు. ల వరకు వచ్చినది. ఇప్పుడు 100 రు. ల వరకు వున్నది. 1955వ సం. లో చాలా వెల ఉండటంతో పసుపువేసిన రైతులు చాలా లాభం పొందినారు. దానికి ఏలాటి సందే హమూ లేదు. మనము ఆంధ్రరాష్ట్రంలో ఉండినప్పుడు 1956వ సం. లో పసుపుపైన, ఇంకా తక్కిన కొన్ని వస్తువులు పైన purchase tax ను impose చేసినప్పుడు (అప్పటికే ధర తగ్గి పోయింది. చాలవరకు) అయినప్పటికిన్నీ అంతకుముందు సంవత్సరాలలో ఉండే హెచ్చు ధరల వలన ప్రభుత్వంవారు హెచ్చుగా purchase tax ను వేసినారు. కొబ్బరి (టెంకాయలు) ఇటువంటికొన్ని వస్తువులపైన మూడు నయాపైసలు అప్పటికీ అర్ధణా వుండగా పసుపుపైన అర్ధణా వేసినారు. అప్పుడే నేను ఈ విషయమై ఆంధ్ర అసెంబ్లీలో మాట్లాడినాను. పరిస్థితులను బట్టి చూస్తే వెలలు చాలాతగ్గిపోయినాయి. ఇటువంటి సందర్భములో ప్రభుత్వంవారు పసుపుపైన అర్ధణావేయడం అంత ఉచితంకాదని చెప్పాను. అప్పుడు ప్రభుత్వంవారు ఏదో ఆలోచిస్తాము, తగ్గించడానికి ప్రభుత్వానికి power ఉన్నది గాబట్టి చేస్తామని చెప్పినట్లు నాకు జ్ఞాపకం ఐనప్పటికీ ఇప్పుడు సమయం వచ్చింది. ఇట్టి సమయంలో మంత్రిగారు దీని విషయమై దీర్ఘంగా ఆలోచిస్తారని అనుకొంటున్నాను. నిజంగా, క్రిందటి సంవత్సరం ఈ సంవత్సరంకూడా పసుపువేసినటువంటి రైతులు చాలా నష్టపోయారు. ఖర్చులు కూడా వెళ్ళలేదు. కడప జిల్లాలోని కొన్ని భాగాలలో శాశ్వత జలాధారాలు లేవు. బావులద్వారా

నీటిని పోసి పసుపును పెంచుతున్నారు. గుంటూరు జిల్లాలోని తెనాలి ప్రాంతంలో, కడప జిల్లాలోని కొంత భాగంలో నీటి కరువు తగ్గిపోయింది.

రాజంపేటలో హెచ్చుగా బావుల క్రిందనే సేద్యంచేసి పసుపు పంటపండింప బడుచున్నది. అక్కడ హెచ్చు భాగం పాలు క్రిందనే చేస్తారు. ఆ సంగతి ఇప్పుడు చెప్పవలసిన అవసరంలేదు. నా స్వంత అనుభవంతో ఈ విషయాలన్నీ చెబుతున్నాను. చాలామందీ రైతులు నష్టపోయారు. క్రిందటి సంవత్సరం పండించిన పసుపు ఇప్పటికింకా అమ్ముడు కాలేదు. ఈ సంవత్సరంకూడా పంట వచ్చినది. ఒక్క విషయం ప్రభుత్వంవారు అడుగవచ్చును. ధరలు తగ్గిపోతుంటే క్రిందటి సంవత్సరం చాలాభాగం వేసినారే ఎందుకు ఇన్ని ఎకరాలు వేసినారని అడగవచ్చు. దీనికి కారణం లేకపోలేదు. పసుపుకు మొట్టమొదట హెచ్చుగా వెల వున్నప్పుడు విత్తనం పసుపుతీసిపెట్టినారు విత్తనం పసుపు వున్నమూలమున తిరిగి చాలాభాగం వేయవలసి వచ్చింది. పోయిన సంవత్సరం వేసిన area లో ఈ సంవత్సరం తప్పకుండా సగం పోయిందని నా నమ్మకం. నేను కొద్దిగా వేయదలచుకొన్నాను, కాని క్రిందటి సంవత్సరం అనుభవంతో మళ్ళా మానుకున్నాను. చాలమందీ రైతులు నష్టపడ్డారు. కాబట్టి దీనిని దీర్ఘంగా ఆలోచించి ఆఖరుకు పూర్తిగా తీసివేస్తే మంచిదనుకుంటాను అయినప్పటికీ ఇది ఆరు నయాపైసలు అనడం చాలా అన్యాయం. మూడు నయాపైసలకయినా తగ్గించాలని, నాకోరిక. పసుపును export చేస్తే అప్పుడు ఏ కారణమువలన వెల హెచ్చు అయినదో, ఇప్పుడు ఎందువల్ల తగ్గిపోయిందో ఏ మహానుభావుడుకూడా చెప్పలేక పోతున్నాడు నేను కొంతమందీ market officers ను అడిగినాను. ఇంకా కొంతమందిని విచారించాను. నాకు సరైన జవాబు రాలేదు. ఈ సంవత్సరం తగ్గినప్పటికీ వచ్చేసంవత్సరం చాలా వెల వస్తుందేమో—ఈ సంవత్సరం Act లో తగ్గించినట్లయితే మళ్ళా హెచ్చించడానికి వీలులేదని మంత్రిగారు అంటారేమో వారికి power ఉన్నది. రైతులు మళ్ళీ లాభం పొందేటప్పుడు వారు హెచ్చు చేయవచ్చు. తగ్గించే అధికారం ఇస్తూ 9వ సెక్షనులో ఒకసారి Act లో వేసినప్పుడు మళ్ళీ తగ్గించడం అనేది సులభం కాదు. క్రిందటి సంవత్సరం నేను చెప్పాను. అప్పుడు ఆలోచిస్తామన్నారు. ఇప్పటికీ ఆలోచించలేదు. ఇది ఏదో క్రొత్తగా వచ్చింది. Consolidate చేస్తామన్నారు. ఇది సమయం కాబట్టి తప్పకుండా ఆలోచించి 6 నయాపైసలు నుంచి 3 నయా పైసలు వరకైనా తగ్గించవలెనని సూచిస్తూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ రాజాసాగి సూర్యానారాయణరాజు (నర్సీపట్నం—జనరల్) :—అధ్యక్షా, మీ ద్వారా రెండు విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తాను. ఇదివరలో బెల్లం, ధాన్యంకూడా General Sales Tax క్రింద turn over క్రింద వుండేవి. ఇప్పుడు రెండింటిమీదా purchase tax తీసుకు వచ్చారు. Single point purchase tax తీసుకువచ్చినందువల్ల market కు బెల్లంగాని, ధాన్యంగాని తీసుకుపోయినప్పుడు tax క్రింద కొంత తగ్గించి మిగతావి కొంటున్నారు. First point sales tax వల సాధారణంగా ఒక ఎకరం చెఱకుతోట వేసిన రైతులు 56 రూ. ల పన్ను చెల్లించవలసివస్తుంది. ధాన్యం అయితే 25 రూపాయలు చెల్లించవలసి వుంటుంది, ఈ మాదిరిగా రైతులమీద

indirect గా పన్నులు పడినాయి. ఇదివరకు turn over ఉన్నపుడు ఈ tax రైతులమీద పడేవి కాదు. ఇంతకు ముందు సత్యనారాయణరాజుగారు మాట్లాడుతూ చెఱకుమీద కూడా purchase tax వేయించాలన్నారు. ఇప్పుడిప్పుడే చెఱకుమీద ప్రతిఒక టన్నుకు 3 రూ. ల చొప్పున cane cess అని factory వారికి ఇస్తున్నారు.

Factory వాళ్ళు ఎప్పుడూ ఇవ్వలేదు. ఫ్యాక్టరీవారు బెల్లంధర నిర్ణయించినప్పుడు ఆ పన్నులు కొట్టివేసి చెఱకుకు మిగిలిన ధర యిస్తున్నారని ఇదివరకు మన్యం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగారు అన్నారు. ఇప్పుడు దీనిమీద purchase tax వేస్తే బెల్లంమీద వేసినట్లు గానే 60, 70 రు. లు అయిపోతుంది. ఇప్పుడు market లోని ధాన్యం తీసుకు వెళ్ళితే turn over 2,500 దాటితేనే పన్ను అని చెప్పారు. వారు కళాసీల పేరుతోనో, వారి గుమస్తాల పేరుతోనో, ఉద్యోగస్తుల పేరునో రసీదులు ఇచ్చి 50, 60 బస్తాలకుకూడా రసీదులు ఇచ్చి purchase tax indirect గా వసూలు చేస్తున్నారు. అందువల్ల purchase tax తీసేసి general sales tax గా మారిస్తే రైతునకు లాభంగాని, purchase tax లో single point పెట్టినట్లయితే రైతుకు నష్టం కలుగుతుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ధాన్యం మీద బియ్యంమీద కూడా purchase tax వేస్తున్నారని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారంటున్నారు. కాబట్టి ఎక్కువగా ధాన్యం పండించే రైతులు ధాన్యం తీసుకు వెళ్ళి బియ్యంగా మార్చి అమ్ముకునేందుకు అవకాశం వున్నది. ఒళ్ళమీద గాని, లారీలమీదగాని తీసుకుని వెడుతున్నప్పుడు త్రోవలో పట్టుకొని వారిదగ్గర రసీదుచూపించమని అడిగితే 2,3,5 బస్తాలు కొనుకున్నవాడు తీసుకు పోయేవాడు ఏమి రశీదు చూపించగలడు? బండి మీద జరుగుతున్నదని, బండిని ఆపుచేయువచ్చునన్నారు. అందువల్ల general sales tax అయినప్పుడు రైతులకు బాధ వుండదు. బియ్యానికి ఎక్కువ ధర వున్నది. ధాన్యానికి తక్కువ ధర ఉన్నది. బియ్యం అమ్ముకున్నప్పుడు రైతుకు లాభం వుంటుంది. కాని ధాన్యం అమ్ముకున్నప్పుడు లాభంలేదు. ప్రతి దానికి రైతు ఏమి account maintain చేయగలడు! రసీదు చూపించమని అడిగినప్పుడు రసీదు చూపించినట్లయితే వదిలిపెడదామని గోపాలకృష్ణయ్య గారు మాట్లాడేటప్పుడు సంజీవయ్యగారు చెప్పారు. producer కు ఈ లెక్కలన్నీ maintain చేయడం చాలా కష్టం. ఇదివరకు producer మీద ఏవిధమైన tax వుండదని చెప్పారు. తినుబడి పదార్థాలమీద tax పడదని చెప్పారు. ఇప్పుడు అన్ని taxes కూడా indirect గా producer మీదనే వేస్తున్నారు. రేపు ఇది Select Committee కు పోయినప్పుడు ఆలోచించాలని కోరుతున్నాను.

*శ్రీ టి. జి. తిమ్మయ్యచెట్టి (కోస్గి) :—అధ్యక్షా, ఈ Sales Tax Bill ను consolidate చేయడానికి ఏర్పాటు చేశారు. ఆంధ్రరాష్ట్రంయొక్క తెలంగాణాయొక్క ఈ చట్టాన్ని సమన్వయం చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. ఈ చట్టంలో

చాలా అవకతవకలు వున్నాయి. అనేక ఇబ్బందులు కూడా ఉన్నాయి. ఈ రెండు రాష్ట్రాల అనుభవమే కాకుండా ఇతర రాష్ట్రాల అనుభవంకూడా ఈచట్టం విషయంలో తీసుకొని వాటి నన్నింటిని సమన్వయపరచి consolidated Act గా చేస్తే చాలా బాగుంటుంది. కాబట్టి కొంత time యిచ్చి వచ్చే session లోపల చేస్తే చాలా బాగుంటుందని నేను సలహా యిస్తున్నాను.

మన ఆర్థిక మంత్రిగారు అది సాధ్యపడదు అంటున్నారు. ఇప్పుడైనా కాలము మించలేదు. ఉన్నవాంట్లోనే సక్రమముగా ఏర్పాటుచేసి, యీ 7½ వేల limit ను తెలంగాణాలో వుండే 10 వేల limit ను అదే ప్రకారముగా పెట్టి మన limit 3 వేలు తగ్గించ కుండా వుండే చిన్నవర్తకులను, చిన్నవ్యాపారస్తులను వారి లెక్కలకు యిబ్బందీ లేకుండా చేసినట్లు వుంటుంది. అందులో 2½ వేల orbit లోపల చాలా ఎక్కువమంది వచ్చి వారికి harass-ment కల్గుతుందే కాని దానివల్ల ప్రభుత్వానికి ఆదాయము చాలా తక్కువగా వుంటుంది కనుక limit ను ఎక్కువ చేస్తేనే బాగుంటుంది అని అనుకొంటున్నాను. గుడ్డల లోCoarse cloth, super fineఅనుvarietyల మీద, వాటిలోcoarse cloth మీద తగ్గించి యితర రకాలమీద ఎక్కువ పన్ను విధిస్తే బాగుంటుంది. బీదవాళ్లకు అనుకూల మైనది coarse cloth, medium cloth కనుక దానిమీద ఒక్కొక్క పైసా తగ్గిస్తే బాగుంటుంది అని అనుకొంటున్నాను.Appellate Tribunalను ముగ్గురు, నాలుగు మందిలో వేశారు కొన్ని సందర్భాలలోjudicial authority లేకుండానే ఇద్దరుగాని ఒకరు గాని విచారణ జరిపించవచ్చునని కూడా వుంది. అట్లా జరిపితే చాలా అన్యాయము జరుగుతుంది. Judicial Authority నిష్పక్షపాతముగాచేసేOfficer, Judicial Authority లేనిది యే tribunal కూడా వుండకూడదని దీనిలో నిర్బంధిస్తే బాగుంటుంది. Section 14 లో 'reopening of the cases గురించి చెబుతూ seven years' వ్యవధికి పెంచినారు. ఇదివరలో మద్రాసు యాక్టు వున్నపుడుreopeningకు 2 సంవత్సరాలు వుండేది ఈ సంవత్సరములో తీసిన case మరి రెండు సంవత్సరాల తరువాత అది తీయడానికి వీలు లేదని అది ఆ రెండు సంవత్సరాలలోపునే dispose of చేయాలనె rule వుండేది. మన ఆంధ్ర గవర్నమెంటు వచ్చిన తరువాత దానిని 3 సంవత్సరాలు చేసింది ఇపుడు దీనిని 7 సంవత్సరాలు చేయబోతున్నారు. ఇది చాలా ఘోరమైన విషయము. 7 ఏళ్ల తరువాత వుండేవాడెవడో పోయేవాడెవడో తెలియదు అది లెక్కలు చెప్పడానికి గుమస్తాలు కూడా వుంటారని చెప్పడానికి వీలులేని పరిస్థితులు వున్నాయి. కనుక దీనిని 2 సంవత్సరాలుగానే మారిస్తే బాగుం టుంది. Time ఎక్కువ చేసే దానివల్ల అనుకూలమేమీ ప్రభుత్వానికి వుండదు. మన కాంగ్రెసు విషయమే చూడండి.

మామూలుగాPrimary Membership December 31 వ తేదీకి ముగుసు దని అంటే ఆ నెలలోపు చురుకుగావుండేPrimary Membershipతెస్తాము. తరువాత చురుకుతనమువుండదు. అదీ మరి ఆరుమాసాలకు వాయిదా వేస్తే మరి 5 నెలలవరకు ఉపేక్ష చేస్తారు. కాని ఈ లోపున చేస్తామనే పద్ధతి వుండదు. అదే ప్రకారముగా దీనికి కూడా

7 సంవత్సరాల limit యిచ్చారంటే 6 ఏళ్ల 11 నెలలవరకు పడుకొని దానిమీద శ్రద్ధ చూపడు. చివరికి ఒకనెలలోపలే దీనియందు శ్రద్ధచూపి చాలా యిక్కట్లుపాలు అవవలసి వస్తుంది. కనుక కాలవ్యవధి పెంచడము వలన ప్రభుత్వానికిగాని, ఎవ్వరికికాని లాభం వుండదు. కాని harassment జాస్తి అయిపోతుంది. ఎదో జవాబు చెప్పడానికి అనుకూలమైన పరిస్థితి ఏర్పడుతుంది. కనుక Time limit ను తక్కువ చేయడమే చాల బాగుంటుంది. Single Point Tax బియ్యము వగైరాలకు వుంది. దాని జతకు ప్రత్తి గింజలు ఇంకా కొన్ని పదార్థాలు చేర్చిస్తే వ్యాపారస్తులకు అనుకూలముగా బాగుంటుంది ఇంక iron పై 2 పైసలు వేశారు. ముఖ్యముగా రైతుకు iron cart tyres చాలా అవసరం రైతు ద్వారానే పంటపండించే అవకాశం వుంది కనుక, చిన్నరైతులకు ఉపయోగించే iron tyres సాయం చేసినట్లు అవుతుంది కనుక tyres మీద complete గా exemption ఇస్తే బాగుంటుంది అని కోరుతున్నాను.

Section 2 లోపల turn over క్రింద చేర్చే దానిలోపల ఒక పట్టాను 10 రూపాయలకు కొంటే 2 రూపాయలు బండి వానికిగాని, యితర ఖర్చుల క్రిందగాని ఖర్చు అవుతుంది. పట్టు మొత్తము 12 రూ. లు కనుక tax 12 రూ. ల మీద వసూలు చేయాలని. 10 రూ. ల పదార్థమైతే 10 రూపాయలే వసూలు చేయడానికి వీలు లేదని వుంది. అయితే actual గా sales tax అనేది పదార్థము మీద వుండవలసినదే Miscellaneous expenses క్రింద వుండే వాటిని వాటిలో చేర్చుకోకుండా commodity యొక్క actual price కు మాత్రమే వసూలు చేసి, ఆ clause తీసివేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

*శ్రీ బి. వి. శివయ్య (మరుటవారు) :—అధ్యక్షా, ఈ sales tax న్ను సమన్వయ పరచడానికి తెచ్చిన బిల్లును గురించి మాట్లాడే సందర్భములో పూర్వము ఆంధ్ర రాష్ట్రములో ఒక కమిటీ నివేసి తర్జన భర్జనలు చేసి అసమగ్రముగా తెచ్చిన బిల్లు కంటె, నిపుణులను పెట్టి కళా వెంకటరావుగారు ఈ బిల్లును తెచ్చినందుకు సంతోషము. శాసనసభ ముందు తీసుకొనివచ్చినపుడు కొన్ని సలహాలు ఇవ్వాలని తోస్తున్నది. Turn over మీద పన్ను వేశారు. అతను ఏ business చేసినా సరేకానివ్వండి, ఏ వస్తువు అమ్మకం గాని, కొనుగోలు గాని చేస్తున్నప్పటికి section (1) క్రింద ప్రతి చిన్న వ్యాపారస్తునికి తన turn over మీద పన్ను కట్టాలని వుంది. అదే వ్యాపారస్థుడు, అదే అమ్మకానికి 5 (3) క్రింద (6) క్రింద, 5 (2) క్రింద యింకా రకరకములైన పన్నుల యివ్వవలసి వుంటుంది. అతను ఏమైన ఒక process మార్చాడా? grading పెట్టుకొన్నాడా? ఏమైనా manufacture చేశాడా? ఒకరు అమ్మిన తరువాత రెండవవారు అమ్ముట జరిగిందా? విచక్షణ లేకుండా ఒకేసారి అమ్మినందుకు

turn over మీాద పన్ను వేస్తున్నారు. అదే వస్తువును అమ్మినందుకు మళ్లీ యింకో రకముగా యింకో Schedule క్రింద యింకో Section క్రింద పన్నులు వున్నాయి. ఈ విధముగా ఒకే చోట కాకుండా యిన్ని సారులు పన్నువేయడము చాలా అన్యాయము అని అనుకొంటున్నాను. రెండవది ఇదివరకు ఆంధ్రరాష్ట్రములోను ఇంతకు ముందు మద్రాసు రాష్ట్రములోను కూడా vegetable vendors చెడిపోయిన వస్తువులకి కొన్ని మినహాయింపులు చట్టములో పేర్కొన్నారు. ఈ మినహాయింపుల, విషయం చూస్తే యీా చట్టములో మాత్రము అలాంటి vegetable vendors గాని, లేకపోతే త్వరలో చెడిపోయే పదార్థాలకు యీా sales tax మినహాయింపు అనేది కనపడటము లేదు. ప్రతివాడు register చేసుకోవాలని, accounts చెప్పి turn over మీాద పన్ను చెల్లించాలని వుంది. కాని అలాంటి పదార్థములకు పన్ను మినహాయింపు అనేది కనపడటములేదు. Vegetables యీారోజు మార్కెటులోకి వచ్చి వుంటాయి. మరుసటి రోజుకు అవి చెడిపోతూ వుంటాయి. వాటన్నింటిని తాను కొనుక్కొన్నాడు కాబట్టి అతడు పన్ను కట్టాలి అనడము మంచిది కాదు. అది చెడిపోనివ్వండి చెడిపోనివ్వకపోనీండి అతను అమ్మనివ్వండి, అమ్మనీయక పోనీయండి అనే పద్ధతి ఒకటి ఏర్పడింది. పాల విషయములో కూడా అంతే. పాల Society లు Union లు కొత్తవి ప్రోత్సహించి పెట్టాలని మూడు ప్రదేశాలలో ప్రవేశ పెట్టారు. (1) కర్నూలు, (2) గుంటూరు (3) విశాఖపట్టణములోను పెట్టారు ఈ మూడింటిని ప్రోత్సహించాలని ప్రభుత్వము అర్థిస్తూనే వుంది ఇంకా అప్పులు ఇచ్చి సహాయం చేయాలని అనుకుంటున్నది. కాని Co-operative Union లు అమ్ముకునే పాలమీాద కూడ పన్ను వసూలు చేస్తూనే వున్నారు. ఈ విషయాన్ని క్రిందటిసారి అసెంబ్లీలో మంత్రిగారి దృష్టికి తెచ్చాము. పాలు ఉదయము తెచ్చినది మధ్యాహ్నానికి విరిగి పోతాయి. ఆ పాలు feeder society నుంచి తెచ్చుకున్నాడు కాబట్టి వారు పన్ను కట్టాలని అంటున్నారు. మొత్తము Union దగ్గర పాలు తెచ్చిన యెడల, అవి తరువాత విరిగిపోయినా సరే అమ్ముకుపోయినా సరే పన్ను మాత్రము వేస్తున్నారు. ఇది చాల అన్యాయముగా వుంది. Union కు నష్టము వస్తోంది. ఈ విషయాన్ని లోగడ Commercial Taxes Minister గారికి చెప్పడం జరిగింది. కాని మద్రాసు రాష్ట్రములో వుండగా వారికి ఒకసారి exemption యిచ్చాము, తరువాత తిరిగి impose చేశాను, మేము విచారిస్తాము, దీని pros and cons విచారించి మేము తగు సహాయము చేస్తామని చెప్పారు. కాని సమగ్రమైన బిల్లు తెచ్చేటప్పుడు అలాంటి దేమీా చూపించ లేదు. తరువాత ఇంకొకటి. ఈ బిల్లును మనం సమగ్రదృష్టితో తీసుకొని వచ్చినప్పుడు అన్నివర్గాల వారికి సంతృప్తికరముగా వుండే మాదిరిగ తీసుకొని రావాలని కూడా ప్రభుత్వం ఆశిస్తుంది. అలాంటప్పుడు section 28 (3) లో యీా documents పుస్తకాలు ఒక వ్యాపారి తమ సక్రమమైన లెక్కలు చూపించ లేదను కొన్నప్పుడు Magistrate వుత్తరువు ప్రకారము ఒక Officer వచ్చి కొట్లు, దుకాణము, ఇల్లు ఒకేచోట అయిన సందర్భాలలోగూడ పుస్తకాలను పట్టుకొని తీసుకొని వెళ్ళవచ్చును.

అవి వారి వద్ద అట్టిపెట్టుకోవచ్చునని వుండి. ఇలాంటివారు కొంతమంది పన్నుల కొరకు లెక్కల సక్రమముగా చూపించకుండా వున్న సందర్భాలు లేకపోలేదు. కాని ఇష్టము వచ్చినంత కాలము ఆఫీసరు ఆ పుస్తకాలను తనవద్ద వుంచుకోవచ్చునని వుండడము చాలా అక్రమాలకు అవినీతికి దారి తీస్తుంది. ఒక time limit పెట్టాలి. 10 రోజుల గడువో లేక 15 రోజులో వుంచుకొని యిచ్చివేసెయ్యాలని మన legislation లో వుంటే చాలా బాగుంటుందని సూచన చేస్తున్నాము.

మరొక విషయుం ఏడు సంవత్సరముల్లైనా సరే ఏడు సంవత్సరముల లోపల ఉండే కాతాలను accounts వెదికి search ఎక్కడ్డైనా ఎగవేత వున్నా తప్పడు కాతాలను చూపించడం జరిగినా పన్నును తక్కువగా నిర్ణయించడం assess జరిగినా తిరిగి కేసులను revise చేసి పన్నులు రాబట్టే అధికారం కూడా ఈ బిల్లులో ఇచ్చారు. ఏడు సంవత్సరాలక్రిందట మా తండ్రిగారో ఎవరో తప్పడు లెక్కనిచ్చి వ్యాపారంచేసి వుండవచ్చును. నేను ఇప్పుడు నా వ్యాపారం చేసుకుంటూ వుంటే ఏడు సంవత్సరాలక్రితం తప్పడులెక్కలమీద బ్రతికివున్నవారి సెత్తిన పన్ను వేయడం అన్యాయం. ఇలాంటి సందర్భాలలో మినహాయింపు యివ్వాలని అధ్యక్షులవారి ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటరావు:—ఏడు సంవత్సరాల తరువాత ఆస్తి పుచ్చుకోవచ్చునా?

*Sri M. Rajeswara Rao*: Mr. Speaker, Sir, I rise to speak in support of the Bill, and in doing so I would like to make one or two suggestions in regard to the constitution of the Tribunal contemplated in the Bill.

At the outset I would like to congratulate the hon. Finance Minister for bringing forward a consolidated Bill. It is too premature to make any comments on the merits of the Bill since it is going to the Select Committee. But, in regard to the constitution of Appellate Tribunal as contemplated in the Bill I would like to say this. On more than one occasion I made my mind clear to the hon. Finance Minister and I would like to reiterate once again the stand I have taken on this. This position to some extent has been clarified by an hon. Member of this House, Sri Gopalarao Exbote, and I am completely in agreement with him so far as vesting of appellate jurisdiction is concerned. Sir, I have always been opposed to any scheme of investing appellate jurisdiction with persons who have no legal knowledge and who are unacquainted with jurisprudence of law. We are already in the process of separating judiciary from the executive and the principle underlying such a scheme is that people who do not know

the elementary principles of jurisprudence should not be put to the task of interpreting the law. Therefore, I would like to make it clear that, when we are going to invest appellate jurisdiction with any person, we must think whether that person knows anything about law and is in a position to interpret the law. For this reason, I would request the hon. Finance Minister to reconsider this position in regard to vesting of appellate jurisdiction with persons who do not know law, *i.e.*, Deputy Commissioners and the Board of Revenue. I hope the hon. Finance Minister would take up this question at the Select Committee stage.

Then, with regard to the composition of the Tribunal as contemplated in the Bill I would like to suggest one thing. Instead of constituting three members into a Tribunal, we can conveniently invest this jurisdiction to the District Judges. Now, in Andhra Pradesh we are having separation of judiciary from the executive and we have got already two District Judges, one Additional District Judge and one District Magistrate. And it is the experience of lawyers like me that the Additional District Judges have absolutely no work whatsoever and they are idle. It is for this reason that the Estate Tribunals were abolished as contemplated in the Estates Abolition Act and single judges constituted into Tribunals. Similarly we can invest this appellate jurisdiction under the Sales Tax Bill by constituting the District Judges as Tribunals. By this we can achieve a number of results. At present the parties are put to the task of going to one place for hearing appeals. Further there is absolutely no scope for development of a case because most of the persons who are directly concerned with the Tribunals are persons who do not know law. Of course, there is one judge; but there are other members also, one Revenue Board member and another auditor. The Hon. Finance Minister was telling me the other day that because it mainly concerns with accounts, persons who have got some knowledge in accounts should also be there. But I only submit that this is not a correct view. Already we are now filing accounts suits and we are taking the advice of auditors and we are guided by other people. Similarly, there is absolutely no difficulty even if there is no auditor as such in the Tribunal. Further there is absolutely no scope for development of case law. Now that we are vesting the jurisdiction with every District Judge the cases in every district will have to go to the District Judge of that district. Further there will be any amount of opportunity for lawyers to get acquainted with

law. Now it has become the monopoly of few people who sit at one place and monopolise this to the detriment of others. I say this, not in the sense that we are not profited by it, but because we are not having an opportunity to go into it and study its implications. Therefore, I would request the hon. Finance Minister to reconsider this question. Absolutely there is no difficulty about it. I am not suggesting about the original jurisdiction as such as contemplated in the Bill. But so far as the appellate jurisdiction is concerned, I would request the hon. Minister to reconsider this and see whether the present additional District Judges cannot be constituted into Tribunals for the purpose of this Sales Tax Bill also With these few words, Sir, I conclude.

*శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—అధ్యక్షా, నేను ఒకటి రెండు విషయాలు మాత్రం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి నిలబడుతున్నాను. మన ఆర్థిక మంత్రిగారు చెప్పినట్లు బహుశాః జూన్ ఒకటవ తేదినుంచి బట్టమీద, పంచదారమీద, పొగాకుమీద, ఎక్సైజుపై surcharge ఇండియా ప్రభుత్వంవారు వేయవచ్చును. అంతవరకు మాత్రమే ఈ పన్నులు అమలులో ఉంటాయి. కాని మనం ఒకచోట అమ్మకపు పన్నును వేసే పద్ధతిని single point sales tax అమలు చేయడంవల్ల బట్టల వ్యాపారంలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. చిల్లర వర్తకుల్కు ఎక్కడాకూడా మిల్లు బట్టల అమ్మకంమీద పన్ను చెల్లించవలసినఅవసరం లేదు. కాని ప్రత్యేకంగా మిల్లు బట్టలనే అమ్మేటటువంటి వర్తకులు ఎక్కడా ఉండరు. వారు కొద్దిగానో గొప్పగానో నేతబట్టలుకూడా అమ్ముతుంటారు. వెనుక చేనేత బట్టలకు మినహాయింపు ఇచ్చినప్పుడు ప్రత్యేకంగా exclusive చేనేత బట్టలు అమ్మకం చేస్తున్నవారికి మాత్రమే పన్ను లేకుండా చేశారు. దీనివల్ల ఈ రోజున మిల్లు బట్టలు అమ్మకం చేస్తున్న యావన్మంది చిల్లర వ్యాపారస్థులు కూడా చేనేత బట్టలమీద అరకాని అమ్మకం పన్ను ఇవ్వవలసి వస్తోంది. ఈ చిక్కు పరిస్థితిని తొలగించడానికి ఈ చట్టంలో ఏ విధంగా అవకాశం ఉన్నదిన్నీ; లేదా తిరిగి సెక్షను 8 క్రింద కాని సెక్షను 9 క్రింద కాని తిరిగి విశదీకరించి (clarify) మినహాయింపు చేయడానికి ఎంతవరకు అవకాశం ఉన్నదిన్నీ ప్రభుత్వం పరిశీలన చేసి ఈ చిక్కు సమస్యను వెంటనే పరిష్కారించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. శ్రీ కోటిరెడ్డిగారు మాట్లాడుతూ, పసుపుధరలు పడిపోయాయి; అందువల్ల కొనుగోలు పన్ను తగ్గించాలని చెప్పారు. ఉన్న పరిస్థితులను బట్టి ప్రభుత్వం పరిశీలన చేయవచ్చును. బహుశాః పసుపుమీద అట్టే కొనుగోలు పన్ను ప్రభుత్వానికి రావడం లేదని నేను అనుకుంటున్నాను. ఇక్కడ పండిస్తున్నవారే సరాసరి ఉత్తరాదికి తమపేరనే ఎగుమతి చేసుకుంటున్నారు. అక్కడ దానిని వారు అమ్మకంచేసుకుంటున్నారు. ప్రభుత్వానికి ఎక్కడా కొనుగోలు పన్ను చెల్లించవలసిన పరిస్థితివారికి ఏర్పడడం లేదు. మన ప్రభుత్వం గమనించినదో లేదో గాని దీనిని ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను. ఇలాంటి పరిస్థితే ధాన్యమునకుకూడా ఏర్పడినది. ధాన్యం పండించే రైతులకు సరియైన ధరరావడం లేదు. ఒకవైపు ధాన్యంపై కొనుగోలు పన్ను మరొక వైపు బియ్యంపై అమ్మకపు పన్ను వేస్తున్నారు.

దీనిని అంత రైతు ఒక్కడే భరిస్తున్నాడు అని కొంతమంది మిత్రులు చెప్పారు. దీనిని భరిస్తున్నది వినియోగ దారులు, consumers గాని, సరాసరి రైతు భరిస్తున్నది లేదు. పెద్దరైతులు ఎవ్వరూ కొనుగోలు పన్ను చెల్లించడం లేదని నేను బాహాటంగా చెబుతున్నాను. వారు ధాన్యాన్ని మిల్లులలో ఆడిస్తారు. వారు, మిల్లరులు ఏకమై ధాన్యం కొనడంలో కాని బియ్యపు అమ్మకంలో కాని ప్రభుత్వానికి అటు కొనుగోలు పన్ను, ఇటు అమ్మకపు పన్ను రాకుండా యావత్ప్రయత్నాలు చేస్తున్నారు. ధనవంతులైన రైతులు మిల్లరులు కూడా ఇదే చేస్తున్నారు. వీరికి ప్రక్కతాళం వేస్తున్న అధికారులు కూడా చాలామంది ఉన్నారు. రైతుల దగ్గరనుంచి మిల్లరుల దగ్గర నుంచి కొనుగోలు పన్ను వసూలు చేయడం అసాధ్యం అని తోచి కాబోలు ప్రభుత్వం బియ్యంమీద అమ్మకపు పన్నును వేసినది. జరుగుతున్న అన్యాయం నివారించడానికి కట్టుదిట్టమైన మార్గాల అనుసరించాలేకాని అవసరమైనా పెద్దవారిని పట్టుకోడానికి సాధ్యంకాక చిన్నవారిని బాధ పెట్టే విధానం మాత్రం ప్రభుత్వం అనుసరించి ప్రయోజనం లేదు.

Purchase tax సరిగా వసూలుకావడం లేదు. బియ్యం అమ్మకం మీద సరైన విధంగా purchase tax వసూలు చేయడానికి ఎలాంటి కట్టుదిట్టాలు తీసుకోవాలో అవసరం అయితే మన చట్టంలో ఎలాంటి సవరణలు పొందుపరుచుకోవాలో ప్రభుత్వానికి కావలసిన సలహా యిచ్చినారు. ఇంకా నిపుణులున్నారు. ప్రభుత్వ శాఖోద్యోగులున్నారు. ముఖ్యంగా మన ఆర్థిక మంత్రిగారికి అన్ని విషయాలు తెలుసును కాబట్టి ఆ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని నేను కోరుతున్నాను. ఒక వంక భారీ పరిశ్రమలకు కుటీర పరిశ్రమలు తట్టుకో లేవని అటు ఇండియా ప్రభుత్వం అంగీకరించింది, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలూ అంగీకరించినాయి. దీనికొరకు All India Cottage and Village Industries Board పెట్టారు. Handicraft Board వీరంతా కుటీర పరిశ్రమలు సహకార ప్రాతిపదిక మీద నిర్వహించాలని చిన్నచిన్న చేతివృత్తులు చేసుకునే వారందరికీ ఆర్థిక పరిస్థితులు చక్కబెట్టాలని అవతల ఇండియా ప్రభుత్వమో యివతల రాష్ట్ర ప్రభుత్వాలో ప్రత్యేకంగా యీ బోర్డులన్నీ ఆలోచిస్తున్నాయి. అలాంటి పరిస్థితులలో Cottage Industrial Co-operatives మినహాయించడానికి ఎందుకు ప్రభుత్వం పూనుకోవడంలేదో నాకు బోధపడడం లేదు. బొమ్మలు తయారు చేసుకునే వారికి చాపలు, బుట్టలు అల్లేవారికి దంతపు పనివారికి, గానుగనూనె పరిశ్రమకు, యింకా చిన్నచిన్న పరిశ్రమలకు ప్రభుత్వం కావలసినంతగా subsidy యిచ్చి అప్పు యిచ్చి, పెట్టుబడులు యిచ్చి, పరికరాలుంటే యిచ్చి యీ వృత్తులన్నింటినీ ప్రోత్సహించాలని, భారీ పరిశ్రమలపోటీకి యివి పతనమై పోతున్నాయని ఒకవైపున అంటూ మరొకవైపు వాటిమీద పన్నుల భారాన్ని తీవ్రంగా మోపుతున్నారు. దంతము, కొమ్ము పరిశ్రమలలో ధనవంతులు వాటిని కొనేమాట కూడ నిజమే. కనీసం Cottage Industrial level లో నైనా పన్ను లేకుండా చేసి తరువాత మధ్యవర్తకుల దగ్గర పన్ను వసూలు చేసే విధానం ఆలోచించాలి. కాని మొత్తం మీద కొమ్ము పరిశ్రమ, దంతం పరిశ్రమ, నూనె తీసుకునే వారిపైన చాపలు అల్లుకునే వారిపైన చెప్పులు కుట్టుకునేవారిపైన యిలాంటి చిన్నచిన్న పరిశ్రమలన్నింటిపైన ప్రభుత్వం ప్రత్యేకమైనట్టువంటి సానుభూతి చూపాలి. అలాంటి సానుభూతి ప్రభుత్వానికి లేదనికాదు. అయితే ఏదో పన్నులు వసూలు కావాలి కాబట్టి మొత్తం మినహాయింపులు హెచ్చుగా ఉండడమే జరిగితే

కావలసినంతగా, ఆశించినంతగా ఆదాయం రాదు. ఈ ఆలోచనలో ప్రభుత్వం వెళ్లుతున్నప్పటికీ సాధక బాధకాలు గమనించి యీ కుటీర పారిశ్రామికులు చాలా చిక్కులు పడుతున్నారు కాబట్టి పన్ను తగ్గిస్తే ప్రభుత్వానికి తగ్గిపోయే ఆదాయం లేదు. ప్రత్యక్షంగా కావలసినంత సహాయం యిస్తున్నారు ; సహకార సంఘాలు నిర్మించుకోండి అని సానుభూతితో ఆ చిన్న పరిశ్రమలు సంరక్షించడానికి ప్రభుత్వం ప్రయత్నం చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పోతే యిందులో కమీషను ఏజెంట్లు గురించి ఒక సెక్షను ఉన్నది. నేను చదివాను. కాని నాకు బాగా అర్థం కాలేదు. ఇదంతా బహుశః ఒకరికోసము యిక్కడ ఏమయినావని పంపించినట్లు బుజువు చేసినట్లయితే అమ్మకం పన్ను లేదంటున్నారు. లెక్కలు ఆ విధంగా నమోదు చేయడమే తప్ప సాధ్యమైనంత వరకు మనరాష్ట్రంలో నుంచి యితర రాష్ట్రాలకు ఎగుమతి చేసే అనేక వాణిజ్య పంటలను కూడా సరాసరిగా కమీషను ఏజెంట్లు పేరులోటి లక్షలకొలది రూపాయలు పెట్టుబడి పెట్టి సరాసరికాని యితర రాష్ట్రాలకు సరుకు అమ్మకం చేయడమే జరుగుతుంది తప్ప అక్కడ కొను కున్నవారున్నట్లు కొన్నట్లు సప్లయి చేసినట్లు దానిమీద సేల్సుటాక్సు లేకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వమును నష్టపరిచేటటువంటి విధానం మాత్రమే అమలులోవున్నది. కాబట్టి కమీషను ఏజంటు వ్యవస్థలో చాలా కట్టుదిట్టాలు అమలు జరిపి మనకు ఏ విధంగాను ఒకపైసకూడా నష్టం రాకుండా చూడవలసిన అవసరం వున్నదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రత్యేకంగా మిరప కాయలు ఎగుమతి అవుతున్నాయి. అనేక రకాలైన ఉల్లిపాయలు ఎగుమతి అవుతున్నాయి. ఇతర pulses ఎగుమతి అవుతున్నాయి. వీటన్నిటికీ కూడా అనుకున్నంతగా ఆశించినంతగా ఒకపైస కూడా ప్రభుత్వానికి రాబడి రావడం లేదు. వారంతా చాలా పెద్ద ధనవంతులు. కాబట్టి అధికారులకు కనువిప్పుచేసి ప్రభుత్వాన్నిపెడదారిని పట్టించే శక్తి సామర్థ్యాలూన్నాయి. అటువంటి ధనవంతులను తగు జాగ్రత్తలో పెట్టి మామూలుగా వారి దగ్గరనుంచి రావలసినంత పన్ను వసూలు చేయించడానికి, కమీషను ఏజెంట్లకు ఎటువంటి మినహాయింపులు యివ్వడం న్యాయము కాదని అది కూడా పరిశీలన చేయాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా ! ఇంత ముఖ్యమైనటువంటి బిల్లు యింత త్వరగా ఎక్కువ టైము లేకుండా పాసు చేయించాలని మంత్రిగారు ప్రతిపాదించడం ఏమాత్రం సవ్యంగా లేదని మాత్రం మీద్వారా వారికి తెలియచేయదలచుకున్నాను. సేల్సుటాక్సు చట్టంలో ఆంధ్ర యాక్టులో కొన్ని మార్పులు హైదరాబాదు యాక్టులో కొన్ని మార్పులు చేయవలసి వచ్చింది. ఈ రెండూ క్రోడీకరించి మరోచట్టం తీసుకురావడం జరిగింది. దీనినంతా క్షుణ్ణంగా సభ్యులు పరిశీలన చేసి స్టడీ చేయడానికి కావలసినంత వ్యవధి ఏమైనా యిచ్చారా అంటే అది లేదు. ఏవో చిన్న చిన్న చట్టాలు శాసనసభ ప్రారంభం కాక పూర్వం యిళ్ళకు పంపించారు. గాని దీనిని కూడా అదేవిధంగా యిళ్ళకు పంపించివుంటే చదువుకుని వచ్చి దాంట్లో ఏ ఏ మార్పులు చేయాలో వెంటనే సూచించడానికి అవకాశం వుండేది. కాని మంత్రిగారు ఏదైనా సరే పన్నుల చట్టాలు వచ్చినప్పుడు సభ్యులు వాటిని క్షుణ్ణంగా విమర్శ చేయడానికి అవకాశం లేకుండా యీ చట్టాలు pass చేయడం జరుగుతున్నది. కోటానుకోట్ల రూపాయలు పన్ను వేసేటప్పుడు ఈ పద్ధతి అవలంబించారు. మామూలు కాముల నుంచి నయా పైసా మార్పులో సుమారు 80 లక్షలు అదనంగా మన ఆంధ్రప్రదేశ్ ప్రజానీకంమీద వేయబోతున్నారు. అటువంటి

చట్టాలను ఏమాత్రం వ్యవధి లేకుండా pass చేయించటానికి అభ్యంతరం తెలియజేస్తున్నాను. దీని రిపోర్టు, తక్షణమే 19వ తారీఖులోపున అందజేయాలనే సూచన సరిగ్గా లేదని మాత్రం విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకు పూర్వం కబురు చేశాను. మన అసెంబ్లీ లైబ్రరీలో బొంబాయి సేల్సుటాక్సు యాక్టు లేదు. దానికి దీనికిగల వ్యత్యాసం చూద్దామంటే వీలయింది కాదు. బొంబాయి సేల్సుటాక్సు యాక్టులో కొన్ని అభివృద్ధి కరమైన క్లాజులున్నాయి. చిన్న చిన్న వ్యాపారస్తులను మినహాయించి వున్నారు. దాని విషయం మంత్రిగారితో చర్చించడానికి కూడా అవకాశం లేకుండా ఆ చట్టం దొరకలేదు. Law Department లో వున్నదన్నారు. దానిని వెదకి తెప్పించాల్సిన అవసరం వున్నది. అంతేకాదు పోనీ యీ బిల్లును వంపించినప్పుడు హైదరాబాదు యాక్టులో నున్న provisions ఆంధ్రయాక్టులో నున్నటువంటి provisions ఒకదానిప్రక్క యింకొకటి అచ్చు వేయించి అందజేశారా అంటే అదీలేదు. ఈనాడు వెంటనే pass చేయించడానికి సెలెక్టు కమిటీకి వంపించి రెండు రోజులలో pass చేయిస్తాము అని చెప్పడం మాత్రం సరిగా లేదని వారికి తెలియచేస్తున్నాను. ఏ జూనులోనో పన్ను వసూలు చేయాలంటే మే నెలలో సమావేశం అవుతున్నాం గనుక అప్పుడుచేస్తే బాగుంటుంది గనుక యిప్పటికి దీనిని వాయిదా వేస్తే బాగుంటుంది. తొందరగా pass చేయడం సబబు కాదని విన్నవించుకుంటున్నాను. తరువాత మా పార్టీ తరఫున మాట్లాడిన శ్రీ సత్యనారాయణగారు చాలా విషయాలు చెప్పారు. కాంగ్రెసు పార్టీవారగు శ్రీ ఎక్బోటేగారు అనేక విషయాలు చెప్పారు. చాలామంది ఇతర సభ్యులు కూడా అనేక విషయాలు చెప్పారు. అవన్నీ చర్చించాలంటే ఎంత time అవసరమో మీరు కూడా ఆలోచించాలని మిమ్ములను నేనుకూడా కోరుతున్నాను. ముఖ్యమైన విషయాలు సత్యనారాయణగారు చెప్పారు. విదేశాలనుండి మోటారు కారులు వచ్చినప్పుడు వాటిమీద సేల్సు టాక్సు చాలా తక్కువగా వున్నది. ఎక్కువ వేయండని చెబితే అనేక duties అవి భరిస్తున్నాయి. యింకా ఎక్కువ వేస్తే ఎక్కువైపోయి భరించలేరని చెబుతున్నారు. వారికి ఒక్క విషయం తెలియజేస్తున్నాను. ఒక్క మోటారుకార్లమీద 5 నయాపైసాలు వేశామనుకొండి. ఇంకో 5 నయాపైసాలు వేస్తే కార్లవాడకం తగ్గితే తగ్గవచ్చును గాని దానిమీద మన ప్రభుత్వానికి తక్షణం ఎక్కువ ఆదాయం రావడానికి వుపయోగపడుతుంది. కనుక వాటికి పన్ను ఎక్కువవేయడానికి ప్రభుత్వం ప్రయత్నల చేయాల్సిన అవసరం వున్నది.

అంతే కాదు Electric goods వున్నాయి. కొన్ని ఇక్కడే తయారవుతున్నాయి. వాటిమీద పన్ను తక్కువగా వుంది. వాటిని మన ఆహార పదార్థాలలో పోల్చి చూచుకొన్నట్లయితే వాటిపై పన్ను తక్కువగా వుంది. Sales Tax Comosition, structure చూచినట్లయితే పెద్ద పెద్ద commodity goods కు అంటే పెద్ద పెద్ద ధనవంతులు ఉపయోగించే వస్తువులకు ఎంత పన్ను వేయాలో అంతపన్ను వేయకుండా వుండటము, మామూలు ప్రజానీకము మీద ఎక్కువ పన్ను వేయటము సర్వ సాధారణముగా జరుగుతోంది. వీని లోవుండే ప్రాధమిక విషయాన్ని మాత్రం అంగీకరించ లేకుండా వున్నాము. ఈ రోజున ప్లైనింగ్ అనేది ఆంధ్రదేశములో ఎక్కువగా జరుగుతున్నది. ప్లైనింగు ద్వారా ఎక్కువ ఆదాయము రానటానికి వీలు వున్నది. జగ్గయ్యపేటలో అనేకమంది

లక్షలకొలది రూపాయలు సంపాదించుకుంటున్నారు. అక్కడ రాయి త్రవ్వించి అమ్మించటమే వారు చేస్తున్న పని. చాలా తక్కువ పెట్టుబడిలో లక్షలు సంపాదించేవారు చాలామంది వున్నారు. మన మిత్రులలో కూడా వున్నారేమో తెలియదు. ఈ విధంగా లక్షలు సంపాదించుకుంటేవుంటూ ఉండే వ్యాపారస్థుల నుంచి ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తోంది? చాలా తక్కువ వస్తోంది? ఇటువంటి వాటిమీద ప్రజ్ఞ, విశేషాలు చూపించి అదనంగా ఆదాయము సంపాదించటానికి ప్రయత్నము చేస్తారా అంటే అది లేదు.' Mi a iron ore వగైరాలన్నింటిమీద మూడు దమ్మిడీలు salestax వేస్తున్నారు. ఇవన్నీ పెంచే అవసరమున్నది. ఇవన్నీ పెంచితే మనకు ఎక్కువ ఆదాయము వస్తుంది. మోటారుకారుమీద పన్ను ఎక్కువ వేయాలంటే. వాటికి విదేశాలనుండి వచ్చేప్పుడే ఎక్కువ పన్నులు పడుతున్నాయి. అందువల్ల ఎక్కువ పన్ను వేసినట్లయితే ఇంకా ఎక్కువ ధర అవుతుంది. కనుక యింకా మోటార్లమీద ఎక్కువ చేయమని చెప్పారు. విదేశాలకు పోయే సరుకు మీద ఎక్కువ పన్ను వేస్తారా అనేదానికి సమాధానం ఏమిస్తారో చూడవలసి వున్నది. ఇంతకు పూర్వం ఎక్స్ టేగారు చెప్పారు సెక్షన్స్ 9, 39, 41 గురించి వాటన్నింటిరూల్సు మేకింగ్ పవర్ క్రింద ప్రభుత్వము ఎక్కువ అధికారము తీసికోవటము ఏమాత్రము సమంజసము కాదని, ముఖ్యంగా పన్నువేసే సందర్భములో, ఆర్థికమంత్రిగా వున్నప్పుడు ఆయన ఆర్థికమంత్రిగా జ్ఞప్తిపెట్టుకోగల్గుతాడు. కాని ప్రజల దృష్టి వుండదు పన్నులు పెంచే విషయం వచ్చినప్పుడుగాని, పన్ను రద్దు చేసేదానికి ప్రభుత్వము అధికారము తీసికోటవము సరియైనది కాదు. అది అపోహాలకు దారి తీస్తుందని నేను వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. వారికి సంబంధించిన ఏ విషయమైనా శాసనం ఆమోదింపబడిన తర్వాత చేస్తే బాగుంటుందని నేను వారికి మనవి చేస్తున్నాను.

Country tobacco చాలా ముఖ్యమైన విషయం అనేక చోట్ల country tobacco పండించేవాళ్ళు అనేక ఇబ్బందులకు గురి అయిపోతున్నారు. పంటలు పండక పండిన పంట దెబ్బ తినటంవల్ల నష్టాలు వచ్చి అనేక ఇబ్బందులకు గురిఅయిన స ంఘటనలు అందరకు తెలుసు. ఏ ముహూర్తాన ఈ sales tax Act పెట్టారో గాని ఆ రాజగోపాలాచారిగారు, అది అనేక రూపాలుగా, హనుమంతుని తోకలాగా ఏదో విధంగా పెరుగుతూనే వుంది. గోపాలరెడ్డిగారు ఉపన్యాసాలలో చెబుతూ వుంటారు. ప్రజల్కు పన్ను భరించే స్థితిలో లేరని ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా చెప్పారు అయినప్పటికీ కళా వెంకటరావు గారు 80 లక్షల పన్ను పెంచటానికి బిల్లు తీసుకు వచ్చారు. అందువల్ల ఆ విషయాలన్నీ మనం ఆలోచించాలి.

పసుపువంట గురించి చెప్పారు. పసుపువంటలో అనేక మంది లక్షలు గడించినమాట వాస్తవమే. కాని ఇప్పుడు పంటలు దెబ్బతిని పోతున్నాయి. ఇటువంటి ఒడుదుడుకులు వచ్చినప్పుడు రైతును ఏ విధముగా రక్షించాలి. అనే విషయాన్ని సాకల్యంగా చర్చించాలి. అందువల్ల కొన్ని నిర్దుష్టమైన సూత్రాలను ప్రవేశపెట్టే అవసరం వున్నది. Taxation Enquiry Committee వుండి. వారు కొన్ని సూచనలు చేశారు. ఇప్పుడు మనము కొత్తగా చట్టాన్ని consolidate చేసి తీసుకురాబోతున్నాము. తీసుకు వచ్చి ఆ Taxation Enquiry Committee ఏ

సూచనలు చేసిందో, వాటినీ ఎంతవరకు అమలు జరుపగలిగాము, ఎంతవరకు అమలు జరుపలేదు ? అమలు జరుపలేకపోతే ఎందువల్ల జరుపలేదు ? అనే విషయాలన్నీ సాఫల్యంగా ఉపన్యాసం చెప్పే టప్పుడైనా కళా వెంకటరావుగారు మాట్లాడి వుండవలసినది . రోజు రోజు ఏదో ఒక ముఖ్యమైన చట్టము చర్చిస్తూ వుంటాము. ఒక చట్టం consolidate చేసి తీసుకువచ్చి పెట్టారు. రెండురోజులు కాకపోతే మూడురోజులు కూర్చుని దాని విషయం తేల్చుకోవాలి. అనే దృష్టి పోయి "ఏదో విధముగా నాకు డబ్బు కావాలి, ఇప్పుడు pass కాకపోతే 80, 90 లక్షల నష్టం వస్తుందే కనుక తక్షణం pass చేయండి, opposition వారువ్యతిరే కించినా నాకు బలం వుందే, నేను pass చేసు గొంటాను" అని కళా వెంకటరావుగారు చెబుతారు. అలా చేసినట్లయితే మేము ఇక్కడ ఎందుకు కూర్చునట్లు? ఇక్కడ కూర్చుని అనుభవాలను చెబుతూ, విమర్శించి, అనేక ఆరోపణలు చేసినా, వాటిని ప్రభుత్వం గణన లోనికి తీసికోకుండా ఈ విధముగా చట్టం తరువాత చట్టం తీసుకుపోవటం జరుగుతుంది. బొంబాయి ఆక్టులోవున్న 7500 turn over ను 30 వేలకు చేస్తారట. 7500 turn over వుంటే ఎంత పోయిందో అతనికి వచ్చే ఆదాయము ఎంతో చూసుకోవలసిన అవసరమున్నది. దాన్ని పెంచటానికి వీలు వుంటుందా అనే విషయము ఆలోచించాలి. ఈవిషయంగూడా మంత్రిగారు దృష్టిలోపెట్టుకోవాలని కోరుతున్నాను. హైదరాబాదు సేల్సుటాక్సు బిల్లువుంది. దానినింతవరకు మేము చూడలేదు. ఆంధ్రలో వుండగా చూసే అవసరము రాలేదు. ఇప్పుడు మార్చబోతున్నాము. కనుక పఠనము చేయవలసిన అవసరమున్నది. Taxation structure ఏ విధముగా వున్నది ఏ రేటులో వుందే. అనే విషయము మాకు తెలియాలి. ఈ బిల్లు ప్రకారము హైదరాబాదులో పన్నుఎంత ఎక్కువ చేయబోతున్నారో మంత్రిగారు చెప్పలేదు. హైదరాబాదులో ఎంత ఎక్కువ చేయబోతున్నారో. ఆంధ్రలో ఎంత చేయబోతున్నారని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. వారు చెప్పటం మాములు డబ్బులోంచి నయాపైసలలోనికి మార్చటమువలన 80లక్షల రూపాయలు అదనంగా వేస్తున్నారు. ఆంధ్రలో Taxation stucture ఇదివరకు వున్నదానికి ఇప్పుడు పెట్టబోయే దానికి ఎంత వ్యత్యాసము వున్నది. అనే విషయము చెప్పారా ? అదే constutional point రాజేశ్వర రావుగారు raise చేశార దానిని accept చేయమని కాదు నేను చెప్పేది. దానికి వారు సూచించింది హైదరా బాదులో వుండే దానిని, దీనికి వ్యత్యాసము కల్పిస్తోందని చెబుతున్నాను. ఆ వ్యత్యాసం ఏమైనా వున్నదా ? ఇప్పుడుమీరు మార్చినందువల్ల తెలంగాణా ప్రాంతములోని ప్రజానీకానికి ఏ విధంగా effect కాబోతుందనేది సూచించారా అంటే అదిలేదు. ఇవన్నీ లేకపోయినా ఒక్క విషయము పట్టాభిరామారావుగారు తేల్చివేశారు. ఆంధ్రరాష్ట్రములో ఖచ్చితముగా sales tax వసూలు చేసినట్లయితే అదనముగా రెండుకోట్లు నేనుతీసుకు రాగలనని చెప్పారు. ఇంతవరకదీ ఆచరణలో జరగటములేదు. పోనీ దానిని కట్టుదిట్టం చేయటానికి ఏమైనా సవరణలు కల్పిస్తున్నారాయంటే దీనిలో అవి లేవు. ఎగవేసే షావుకార్లు ఎగవేయటము, యింకా అనేక కారణాలవల్ల మనం చర్చలు తీసికోక పోవటం దైనందిన విషయం. ఈ విధముగా మన ప్రభుత్వ పరిపాలన జరుగుతుంది. అందువల్ల సమగ్రమైన చట్టం రావాలని మేము సూచిస్తున్నాము. ఎంత సూచించినా కొన్ని విషయాలను ఎదుర్కోవలసి యున్నది. వాటిని ఏమైనాసరే చట్టంతో

లేకుండా చేయవలసిన అవసరం వుందని తెలియ చేస్తున్నాను. ధరలు విపరీతముగా పెరుగుతున్న ఈ రోజులలో వాటిని ఎలా కంట్రోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాలకు కాని, కేంద్ర ప్రభుత్వమునకు కాని ఒక పాలసీ లేని రోజుల్లో యింకా మీరు Sales Tax ఎక్కువ చేస్తూ ధరలు పెంచుకొంటూ పోతామంటే ఎట్లా కుదురుతుంది? ప్రజానీకం ఎట్లాభర్తీభరిస్తుందని మిమ్మల్ని అడుగుతున్నాను. 19 తేది, 18 తేదీ లోపుగా రిపోర్టుకావాలి. నా యిష్టం వచ్చినట్లు సాగిస్తానంటే అది సరైన పద్ధతికాదు. ఎసెంబ్లీసమావేశాలున్నప్పుడు Select Committee కూర్చోవటము సరైన పద్ధతి కాదు. సభ్యులకు time వుండదు. దానిలో పాల్గొనే అవకాశము వుండదు. అందువల్ల ఎసెంబ్లీలేని రోజుల్లో సెలక్టు కమిటి వేయవలసిన అవసరం వున్నదని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏమైనా మార్పు చేయాలంటే సెలక్టు కమిటిలోనే మార్పులు చేయించండి. Hyderabad Sales Tax Act, Andhra Sales Tax Act లేకపోయాయి, అనేక చోట్ల ఏ పద్ధతులు వున్నాయో, అవన్నీ ఇవ్వకుండా ఏదో ఒకటి చేసేయండి అంటే అది సరైన పద్ధతికాదు. ప్రజలు మనలను ఎందుకు ఎన్నుకున్నారో, ఆబాధ్యతను నెరవేర్చినవారం కావటము లేదని నేను వారికి మీ ద్వారా తెలియజేస్తూ దానిని సెలక్టు కమిటీకి పంపించటానికి నేను అంగీకరిస్తున్నాను. ఇంకా దానికి time fix చేయలేదనుకొంటాను. ఈ బిల్లును గురించి సమగ్రంగా పరిశీలించడానికి వ్యవధికావాలి. 19వ తారీఖు లోపలనే మాకు సెలక్టు కమిటి రిపోర్టు యివ్వాలంటే అది సాధ్యమయ్యే విషయంకాదు. ఈనాముల బిల్లు విషయంలో ఏ విధంగా టైమ్‌లిమిట్‌ను ఫిక్సుచేసుకొని ఆలోపున మనం రిపోర్టు యివ్వాయలేకపోయినప్పుడు తరువాత House ముందుకువచ్చి మాకు టైమ్ extend చేయవలెనని కోరవలసివచ్చిందో అదేవిధంగా యిప్పుడు కూడా కోరవలసివస్తుందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేయవద్దు. అందరియొక్క సహకారం కావాలని మాటలలో చెబుతూ ఆచరణలో నిరాకరించబోకండి. హర్రీ బర్రీ చేయవద్దు. అర్థరీనీ ఆలోచించనివ్వండి. మీ సభ్యులను కూడా ఆలోచించి ఓటు చేసేదానికి అవకాశమివ్వమని విజ్ఞప్తి చేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ కె. వెంకటరావు :—అధ్యక్షా! శ్రీ వెంకటేశ్వర్లుగారికి యింత పూచీ, బాధ్యత రాజకీయంగా వచ్చినందుకు చాలా సంతోషం. అయన నేను 1946 నుంచి శాసనసభలో వున్నాం చాలా సార్లు యింతకంటే పెద్ద బిల్లులనుకూడా చర్చించడం జరిగింది. కాబట్టి ఒకరి సంగతి యింకొకరికి బాగా తెలుసు. ఆయన "నేను అంగీకరించను, నేను అంగీకరించను" అని అంటే చాలా వుదారంగా "మేము అంగీకరించము, మేము అంగీకరించము" అని అర్థం చేసుకున్నారు. ఇక్కడ "నేను." కు స్థానంలేదు. ప్రజాస్వామికం అన్న శబ్దాన్ని మనం ఎప్పుడైతే ప్రయోగం చేశామో అప్పుడు ప్రభుత్వ పరిపాలన అన్నది పార్టీ పద్ధతిని, పార్టీ ఆదర్శాలప్రకారం నడుస్తుంది, ప్రతిపక్షానికి గౌరవం యివ్వాలి. వారుచెప్పేనది వినాలి. వినడానికి అభ్యంతరం లేదు. అంగీకరించడానికి అంతకన్నా యిబ్బందిలేదు. గాని నా ప్రతిపక్షం యొక్క హక్కులను నేను వినియోగించుకొని 19 తారీఖులోపున రిపోర్టు ఎలావస్తుందో నేను చూస్తానంటే, ఎలా రాదో నేను తెప్పించి చూస్తాను. ఈ రకమైన ఛాలెంజి చేసేటటువంటి ప్రవృత్తితో ప్రభుత్వం సహకారం యివ్వడంలేదు సహకారం పుచ్చుకోవడం లేదు అని చెప్పినట్లయితే, దేశహితైక కార్యంక్రింద రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం అట్టి చర్యలు తీసుకోవడం తప్పదని నేను వారికి మొట్టమొదట మనవి చేస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—దీనిలో ఛాలెంజ్ లేదు. వున్నవిషయాలనే చెప్పారు.

శ్రీ కె వెంకటరావు :—కొన్ని విషయాలు తొందరలో చేయవలసి వుంటుంది. వాటిని గురించి నేను నిన్న నా ఉపన్యాసంలో చెప్పాను. సేల్సుటాక్సు, సింగిల్‌పాయింట్ పర్‌ఛేస్ టాక్సువంటిది ఆంధ్రప్రాంతంలోను తెలంగాణా ప్రాంతంలోను కూడా వున్నది. అంటే రెండు సింగిల్ పాయింట్ టాక్సెస్ ఒకే వస్తువుమీద ఒకే రాష్ట్రంలో యివ్వడం తటస్థిస్తున్నది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండుచోట్ల పన్నులు ఒక ఏడాది వరకు పుచ్చుకోవచ్చు. దానిని మనం మరచిపోయినట్లయితే రెండుచోట్ల రెండు పన్నులు వసూలుచేస్తూ వుండేవాళ్ళం. అపుడు యీ బిల్లు రావలసిన అవసరం లేకుండా వుండేది. మాకు రావలసిన డబ్బు మాకు లభిస్తూవుండేది. కాని యీ శాసనసభ అవతల ప్రజలువున్నారన్న సంగతి మాకు తెలుసు. హెచ్చు మంది ప్రజల యొక్క మరీ హెచ్చుమంది యొక్క సానుభూతిని మేము పొందామని ప్రపంచానికి తెలుసు. అందుచేత వదే పదే ప్రజలు వున్నారు. ప్రజలను మరచిపోకండి. ప్రజలు అవతల వున్నారనడం మంచిది కాదు. ఈ ప్రజలు ఎక్కడ వున్నారో నాకు కనిపించడంలేదు. కనిపించే ప్రజలు నా దృష్టిలోనూ వున్నారు. వారికి మామీద నమ్మకంవున్నది. మామీద వారికి నమ్మకం వున్నంత కాలంవరకు యీ శాసనసభారంగంలో వెంకటేశ్వర్లుగారు పేద ప్రజానీకం, బీద ప్రజానీకం అని యింత ఉద్రేకంగా మాట్లాడకుండా ఆ ప్రజల యొక్క సానుభూతిని బయట సంపాదించుకొని వుంటే బాగుండేది.

ఈ బిల్లును ప్రతిపాదిస్తూ నేను కొన్ని విషయాలు మనవిచేశాను. యీ బిల్లులో ఫలానా ఫలానా తప్పువున్నదని, అది దిద్దినట్లయితే తాత్కాలికమైన లాభమొస్తుందని, చెప్పినట్లయితే బాగుంటుంది. ఆ విషయాలన్ని చర్చించి, శాసనసభకు సహాయపడడం న్యాయంగాని, యిక్కడ లేనటువంటి విషయాలన్నిటినీ చర్చలోకి తీసుకువచ్చి వాటినిగురించి మాట్లాడి, ఉన్న 5 నిముషాల కాలం ఖర్చుపెట్టి యీ బిల్లును కానివ్వం, తొందర పడుతున్నారని చెబితే అది న్యాయమైన విషయంగాదని మనవి చేస్తున్నాను. ఐతే నేను మొదట సత్యనారాయణ గార్కి కృతజ్ఞుడను. సత్యనారాయణగారు కొన్ని ముఖ్యమైన విషయాలను గురించి మాట్లాడారు. యీ బిల్లుపై చర్చలో మొదట సత్యనారాయణగారు ఆఖరున వెంకటేశ్వర్లుగారు, మాట్లాడారు. యిద్దరూ ఒకే పార్టీవారు, వెంకటేశ్వర్లుగారు బిల్లును గురించి చెప్పిన విషయాలేమిటో సత్యనారాయణగారు చెప్పిన విషయాలేమిటో ఆలోచించుకోండి. పోలికలు తేవడం న్యాయంకాదని నాకు తెలుసు. అంతకంటే నేను ఎక్కువ చెప్పను. సత్యనారాయగారు బిల్లును సమగ్రంగా చదువుకొని వచ్చారు. వారికితోచిన సలహాలు చెప్పారు. వాటిని సెలెక్టు కమిటీలో ఆలోచిద్దాం. తరువాత యీ బిల్లు శాసన సభకువస్తుంది. శాసనసభవారు ఆమోదిస్తే, శాసనసమవుతుంది. ఆమోదించక పోతే పోతుంది. దానికి యింత రాద్ధాంత సిద్ధాంతాలు చేయడం అవసరములేదని మనవి చేస్తున్నాను సెలెక్టు కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత నేను ఎలాగా సభముందు మాట్లాడాలి. అందువల్ల కొన్ని ముఖ్యమైన విషయాలను గురించి మాట్లాడతాను. ఈ బిల్లులో 3 ప్రధానమైన అంశాలున్నాయి; ఇది ప్రస్తుత బిల్లు కాదు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు ఏకమవడంవల్ల మనకు రెండు శాసనాలు అమల్లోవున్నాయి. వాటిని సమన్వయం చేయడం తప్పడం లేదు. ఇప్పుడువున్న కష్టాలను

తొలగించడం కోసమే యీ బిల్లును తీసుకువచ్చాను. ఈవిధంగా సమన్వయం చేయడంతో రెండు ప్రధానమైన మార్పులు చేయవలసివచ్చింది. మిగిలినవన్నీ రెండు శాసనాలలోను వున్నవే, కొత్తగా ఒక అక్షరం గాని, ఫుల్‌స్టాపు, గాని, కామాగాని, పెట్టలేదు. ఈ బిల్లులోకి కొత్తగావచ్చిన 3 విషయములలో ఒకటి మనకు అంతగా సంబంధించినదికాదు, ఈ మధ్య వచ్చిన సెంట్రల్ సేల్సుటాక్సు ఆక్టులో వారు కొన్ని డెఫినిషన్సును ప్రత్యేకంగా మంచి సామర్థ్యంతో చేయడంవల్ల వాటిని మనం ఎడాప్టు చేస్తున్నాము. ఇంతేకాకుండా డిక్లేర్డుగుడ్సు మంచి సామర్థ్యంతో చేయడంవల్ల వాటిని మనవిఅని కొన్నిటిని వారు తమ అధీనంలోకి తీసుకుంటున్నారు. అదీ జూలై నెలనుంచి అమల్లోకి తీసుకుంటున్నామంటున్నారు. అంతవరకు వాటినిగురించి మనం డీల్ చేస్తామని చెబుతున్నాను

ఇక తక్కిన రెండు విషయములున్నాయి. వాటిలో ఒకటి టరన్‌ఓవర్ గురించి. రెండవది బేసిక్ రేట్ గురించి, టరన్‌ఓవర్ కనీసం ఎంత వుండాలి, అనే విషయంలో వెనుకటి చట్టములలో తెలంగాణాలో 75 వందల రూ. అని, ఆంధ్రలో 10 వేలరూ. అని వున్నది. ఇప్పుడు ఉభయప్రాంతములలో కూడా 75 వందల రూ. లే వుండవలెనని సూచించాము. ఇక రెండవది బేసిక్ రేట్ గురించి, ఇప్పుడు దశాంశ నాణెముల పద్ధతి (నయాపైసా) వచ్చింది. యిది మన చేతులలో లేదు. నాకుకూడా ఎకౌంట్సు బాగారావు. ఇంత ఫైనాన్సు మినిష్టరునూ కన్వర్షన్ టేబుల్ను జేబులోనే నోట్‌బుక్‌లో పెట్టుకొని చూచుకుంటున్నాను. ఆ విధంగానే యిచ్చి పుచ్చుకోనే వ్యవహారం నడుస్తోంది. ఈ కన్వర్షన్ టేబుల్లో 3 పైసలంటే రెండు నయాపైసలని వున్నది. ఇండియా అంతకు ఒక దోవ, మనకింకొక దోవ ఎలా వుంటుంది? ఐతే సరిగా లెక్క కట్టేనట్లయితే 3 పైసలకు 1.5625 నయాపైసలవుతుంది. యీ మిగిలిన నయాపైసలో భాగం ఎవరికి పోవాలన్నదే యిప్పటి ప్రశ్న. గత అరగంటనుంచి ఏ షావుకార్లమీద రాళ్ళు రువ్వుతున్నారో ఆ షావుకార్లకే పోవలసివస్తుంది కాని యింకెవరికీ రాదు. వారు రూపాయి సరుకు కాని 1.5625 నయాపైసలు యిస్తానంటే ఆ వర్తకుడు నాకు మిగిలిన 0.4375 నయాపైసకు ఎట్టి నాణెం యిస్తాడు? ఇదీ ఎవరికి లాభం? కొనుక్కొనేవానికా, ? అమ్ముకొనే వానికా అనే విషయం ఆలోచించుకోకుండా ఉండడం మంచిదిగాదు. ఐతే 3 పైసల పన్నును రెండు నయాపైసలు చేయడంవల్ల ప్రభుత్వానికి 80 లక్షలు అదనపు ఆదాయమొస్తుంది. దైవ కృపవల్ల ఏ యితర పన్నులు వేయకుండా 80 లక్షలు తెచ్చుకున్నట్లయితే బడ్జెట్‌లో లోటు ఆమేరకు తగ్గుతుంది. ఇదియైనా అంచనా మాత్రమే. ఈ అంచనా నాకు తెలియదు, ఎంత ఆదాయమొస్తుందో మీదటికి చెబుతాను, అంటే అందరూ సంతోషించేవాళ్ళే. కాని గవర్నమెంటువారికి 80 లక్షలు వస్తుందన్నట్లయితే అపోజిషన్ సభ్యులలో కొంతమందికి కష్టంగా వుంది. కొంతమందికి సంతోషంగాకూడా వుంది. వారు బాగా మాట్లాడారు. కాని వున్న విషయాలు మనసులో పెట్టుకోకుండా ఎలాగదేశాన్ని ముందుకు తీసుకుపోవడం? ప్రతిపక్ష సభ్యులు అనేకరకమైన విమర్శలు చేస్తారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 6 కోట్లు ఖర్చుపెట్టే బదులు 5 కోట్లే ఖర్చు పెట్టి ప్రభుత్వం ప్రజలను నష్టపరుస్తుందని ఒక ప్రక్కన, లేకపోతే యింకొకచోట వంతెనవేయడంలేదని లేక ఎవరికో పెట్టుబడి పెట్టలేదని విమర్శన చేస్తారు. మరొక వంక పన్నులు హెచ్చు చేస్తున్నారని, విమర్శిస్తారు. ఒకచోట చెవికోయాలని, రెండోచోట ముక్కుపెంచాలంటే ఎలా సాధ్యమవుతుంది? రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అని విషయాలనూ సమగ్రంగా ఆలోచించుకోవాలి. ఈ సేల్సుటాక్సు విధానం బీరకాయ పీచు

వంటిది. ఒకే రాష్ట్రంలో ఒకచోట మల్టీపాయింట్ టాక్సు యింకొకచోట సింగిల్ పాయింట్ టాక్సు అనేక స్థాయిల్లో పన్నులు విధింపబడడం వల్ల గజిబిజిగా వుంటుంది 3 నెలలు కష్టపడి ఎక్స్‌పర్ట్‌ల కమిటీ వేసి, అన్ని విషయాలు బాగా ఆలోచించి యీ బిల్లు తీసుకువచ్చాం. ఏదో కొత్తపన్ను వేస్తుంటే ఎందుకువేస్తున్నారని అడగవచ్చు. కాని వున్న పన్నునే సమగ్రంచేసు కుంటూవుంటే దానిని విమర్శించడం అన్యాయమని మనవి చేస్తున్నాను.

అందువల్ల ఈ **arguments** ఏమీ లాభంలేదు. ఈవేళ మనకు ఉన్న పరిస్థితులలో ఏమిచేసుకొని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలి అనేది ఆలోచించాలి. ఈవేళ పన్నులు వేయాలంటె ఎవరికీ ఏమీ సరదాలేదు. ఒక పన్నువేస్తే మనము మాత్రం భాగస్వాములు కామా? "క్రిందటి ఏడు నేను, మామేనల్లుడు ఒకటే కుటుంబంలో ఉంటూ 700 రూపాయలు పన్ను ఇచ్చేవాళ్లము. కాని ఈ ఏడేమో ఇనామ్సు మీద **tax, water tax** ఇంకా ఏదో **surcharge** ఇవన్నీ కలిపి 1,600 రూపాయలు ఇచ్చాము. మా మయ్యా" అని మా మేనల్లుడు నాకు **Accounts** చెప్పాడు. అందుచేత ఈ పన్ను ఇంకొకరి మీదనేకాదు. మామీద కూడా పడుతుంది. కనుక మన మందరము కలిసి చేసుకోవాలనే ఉద్దేశంతోటి దీనిని ముందుకు తీసుకు వెళ్ళాలి. అసలు ఈ **tax** చాలా చిన్నది. ఈవేళ దేశములో **prices** ఎక్కువ అవుతున్నాయని **argue** చేస్తున్నారు. కొంతవరకు ఎక్కువ అవుతున్నాయి. బజారుకు వెళ్ళితే తెలుస్తూనే యున్నది. దీనికి వేరే **demonstration** • అక్కరలేదు. అందరికి తెలిసిందే. కాని ఈ వేసిన్న పన్నువల్ల హెచ్చు అయినటువంటి ఖరీదు (**cost of living**) **taxable points** లో 354 నుంచి 408 అయితే, ఈ హెచ్చుకు ఈ వేసిన అరపైసా, నయాపైసా, కారణమా? ఇదే 354 నుంచి 408 **points** వరకు పెంచిందా? ఈ మాత్రపు అంకెలు ప్రజలకు తెలుసు. వాళ్ళకు తెలిసినంత మనకు తెలియదు. అందువల్ల **exaggerated version** ఇస్తే లాభంలేదు. తరువాత ప్రతి దానికి తెలంగాణా అని, ఆంధ్ర అని వేరుగా అనుకోవడం సరికాదు. ఇప్పుడు తెలంగాణా, ఆంధ్ర ఇవి రెండుకాదు, ఒకటే. మారి పోయాము అప్పుడే. తెలంగాణా వెనుకబడింది, బాగుచేయాలని అంటున్నారు. ప్రతి రోజూ నేను వెనుకబడి ఉన్నాను. అనుకొంటే వచ్చేదాకా వెనుకబడే ఉంటాను. కనుక ఆవిధంగా అనుకోకుండా ముందుకు వెళ్ళిననాడే ఆంధ్ర ప్రదేశ్ వచ్చినందువల్ల లాభము చేకూరుతుంది. ముందుకు వెళ్ళకపోతే ఏమీ లాభంలేదు. ఆవిధంగా అయితే ఆంధ్ర అక్కరలేదు, తెలంగాణా అక్కరలేదు. అందువల్ల ఈ **calculations,** విమర్శలు చేయడం న్యాయంకాదని నేను మనవిచేస్తున్నాను. ఉదాహారణకు-ఒక విషయం చెప్పుతున్నాను. ధాన్యంమీద పన్ను తీసివేశామనుకోండి. సరే, మనకు పొయ్యేది పోతుంది, 40 లక్షల రూపాయలు. అదిఅటు ఉంచండి. **Result** ఏమవుతుంది? ఈవేళ ధాన్యం **export** చేయడంవల్ల మనకు సరిపోయేటటువంటి తిండి దొరకడంలేదనే విమర్శ కూడ ఉన్నది. పన్ను తీసివేస్తే, మద్రాసులో పండేదానికంటే, మనము అమ్మేది తక్కువ అవుతుంది. **C.P.** లో దానికంటె తక్కువ అవుతుంది. ప్రతివాడు వచ్చి ఇక్కడే కొనుక్కొనిపోతాడు. తరువాత మనకు **finance conditions** తప్పేదేమి లేదు, ఇంత పండించుకొనే దేశములో కూడా. అందువల్ల, ఆవతలవున్న పరిస్థితి, ఇవతలఉన్న

పరిస్థితి, రెండూ మనము చూచుకోవాలి. తరువాత luxuries మీద heavy గా tax వేయడం గురించి చెప్పారు. వాటిమీద heavy గా వేయడానికి నాకు అభ్యంతరంలేదు. కాని, దానికి కూడ limit ఉన్నది. Law of diminishing returns అనేది universal, గా ఉన్న knowledge. ఇది globe అంతటా కూడా అనుభవంలోకి వచ్చే విషయము. ఈవేళ దాన్ని మనము మారుస్తామంటే, అది తగ్గకుండా పోతుందా? ఈ విషయంలో నా అనుభవమొకటి చెప్పుతాను. సిగరెట్లమీద, అయిదు అణాలకుపైగా ఉన్నవాటి మీద ఇదివరకు ఉన్నదానికంటె పన్ను తగ్గించాము. దీనిలో ఎవరు చూసుకోలేదేమో అనుకొంటాను. ఎందుచేత తగ్గించవలసి వచ్చిందో మనవిచేస్తాను. ఆంధ్రలో వీటిపై నేను heavy tax వేశాము. అప్పడు ఆంధ్రలో ఈ సిగరెట్లను కొనుక్కోవడం మానివేశారు. హైదరాబాదు నుంచో, ఢిల్లీనుంచో తెచ్చుకొంటున్నారు. నేను సిగరెట్లు త్రాగకపోయినా, ప్రయాణం చేసేటప్పడు ఇతర ప్రయాణీకులు ఈ విధంగా ఇతర ప్రదేశాలనుంచి తెచ్చుకొంటూ ఉండినది స్వయంగా చూశాను. వారి attach case లో 10, 12 డబ్బాలకు తక్కువ లేకుండా ఉండడం చూచాను అందుచేత, ఆ point దాటి పైకిపెళ్ళితే మనకు నష్టము వస్తుంది, tax రాదు. ఇప్పడు చూడండి, ఇది తగ్గించిన దానివల్ల గత సంవత్సరం వచ్చిన tax కంటె ఈ సంవత్సరం ఆఖరుకు దానిమీద వచ్చేటటువంటి tax ఎక్కువతుంది. అందువల్ల ఆ point scientific study ప్రకారం వేయవలసి ఉంటుంది. తరువాత సత్యనారాయణగారు మాట్లాడుతూ రాష్ట్రము ఒకటి, ఇండియా ఒకటి అని రెండు లెక్కలమీద వారు వెళ్ళారు. దీనికి నా అభ్యంతరం ఉన్నది. మనకు coal ఉన్నది. Tobacco ఉన్నది. మనము tax వేస్తామంటే అది సరియైన దృక్పథంకాదు. నేను మొదట భారతీయ పౌరుడను, తరువాత ఆంధ్ర పౌరుడను. ఈ రెండింటిని conflect లోకి తీసుకురాకూడదు మనము రాష్ట్రములో ఎన్ని ఎంతోనేసి ఉన్నాము? ఈ రాష్ట్రములో బట్టలు నేసే మిల్లులు ఎన్ని వున్నాయి? వాటికి పెట్టుబడి పెట్టాలంటే ఎంత కావాలి? నీవు coal ఇవ్వను అంటె, బొంబేనుంచి ఆ సరుకు నేను ఇవ్వను అంటాడు. అందుచేత సమగ్రమైనటువంటి పద్ధతిలో దేశం యొక్క అభివృద్ధి మొత్తంమీద వచ్చేటట్లు చేసుకోవాలి కాని ఇంకో రకంగా కాదని మనవిచేస్తున్నాను. తరువాత taxable minimum గురించి మాట్లాడారు. ఈ విషయం వస్తుందని మొట్టమొదటే తెలుసుకొని ఈ విషయం-గురించి మనవిచేశాను. ఈ form ను simplify చేస్తాము. దీనికి ఏదో ఒక రేటు మీద కాంపౌండు చేసుకొని, appeal తిరిగి అక్కరలేకుండా వ్యవహారం చేస్తామని మొట్టమొదట ఉపన్యాసంలోనే చెప్పాను అది గ్రహించి ఉంటారని అనుకొన్నాను గాని, ఏదో విమర్శచేయడం అలవాటు గనుక దీనినికూడా దానిలోనే కలిపివేశాను. తరువాత బి. నరసింగరావుగారు మాట్లాడుతూ మధ్యతరగతుల కష్టాలుగురించి చెప్పారు. వారు సౌమ్యంగా చెప్పారు. మూడు నాలుగు వస్తువుల మీద tax ఎక్కువచేయమని, కొన్నిటిమీద తగ్గించమని వారు సలహాలుచెప్పారు. ఈ విషయమై

పదేపదే విచారిస్తూ, వారి చెప్పిన సలహాలు record లో పెట్టుకొంటానని మనవి చేస్తున్నాను. గోపాలరావు ఎగ్బోటేగారు ప్రధానంగా procedure గురించి, appeal గురించి, Tribunal గురించి చెప్పారు ఈ విషయాలు రేపు Select Committee వారు ఆలోచిస్తారు. మళ్ళీ దీని మీద చర్చ అక్కరలేదు. అన్నిటికంటే ముఖ్యంగా Tribunal లో ఇద్దరు మెంబర్లుకు qualifications పెట్టవలసిందని, గవర్నమెంటువారు చేసినటువంటి taxes table మీద పెట్టవలసిందని చెప్పారు. అది table మీద పెట్టడానికి అభ్యంతరం ఉంటుందని నేను అనుకోను. Advisory Committee వేయవలసిందని అన్నారు. అది వేయడానికి నాకు అభ్యంతరంలేదు. వేయడానికి అంగీకరించానని మొన్న కూడా చెప్పాను. Section 41 power to remove defects. ఇది Universal section. నేను ఎరిగి ఉన్నంత వరకు, ఇప్పటికి 20 సంవత్సరాలుగా శాసనము అయిన ప్రతి Act లో కూడ ఉన్నది. కనుక ఇదీ తీసివేయడం న్యాయమా కాదా అనేది కూడా ఆలోచించవలసి యున్నది. రామాచార్లు గారు కొన్ని సలహాలు చెప్పారు. Government మీద tax ఎలా వేయాలనే విషయం చెప్పారు. ఆ విషయం కూడా Select Committee లోనో, లేక తరువాత ప్రభుత్వమో ఆలోచిస్తుందని ఇదివరకే వారికి మనవిచేశాను. ఇప్పుడు ఉన్న బాధల్లో ఒక character విషయంలోఉన్నది. ఎందుకు వెళ్ళి ఆ కొట్టులోకి దూరుతావు, ఎందుకు లెక్కపెడతావు, అంటె, అది character లో ఉన్నలోపము పన్నుఇచ్చేవాడు సరిగా ఇచ్చి, వసూలుచేసేవారికి కూడా సరియైన character ఉన్నట్లయితే అసలు దీనిలో పది సెక్షన్లు తీసివేయవచ్చు. ఆ రెండూలేవు. వాటికి ఎవరూ guarantee ఇవ్వరు. భీమవరంలో ఒక సొసైటీ పెట్టుకొని, వాళ్ళలో ఎవరైనా తప్పుచేస్తే వాళ్ళలోనే వారు fine వేసుకొని ప్రభుత్వానికి వచ్చే పన్ను పోకుండా చేస్తున్నారు. ఆ విధంగా అందరు చేస్తే ఈ సెక్షన్లు ఎందుకు? ఈ విధంగా ఉంటే, మళ్ళీ ఈ మాటు నేను అసెంబ్లీకి వచ్చినప్పుడు, మినిస్టరుగానే ఉండి, ఇది నా charge లో ఉండడం తటస్థిస్తే, నేను కొన్ని sections తీసివేయడానికి నాకేమి అభ్యంతరం లేదు. ఈ penal clauses అన్ని తీసివేస్తాను. Penal clauses are intended only for a criminal. ఈవేళ మన Penal Code లో 500 పైచిలుకు penal sections ఉన్నాయి. అవన్నీ ఇక్కడ కూర్చొన్న పెద్దమనుష్యులకోసం పెట్టారా? నేను మంచి పెద్దమనిషిని, ఈ sections అన్నీ ఎందుకుపెట్టారు అంటే నేనేమి చెప్పను. దొంగతనం చేస్తే ఆ section apply అవుతుంది. These are intended for wrong conduct. Criminals అని అనను. Wrong conduct ను check చేసే కోసం కొన్ని అధికారాలు లేకపోయినట్లయితే, ఈ వ్యవహారం ముందుకు సాగే మార్గంలేదు. ఇవన్నీ అనుభవం మీద పెట్టిన విషయాలు గనుక, దాన్ని గురించి మనం ఆలోచించుకోవచ్చు. తరువాత కోటిరెడ్డిగారు Turmeric గురించి చెప్పారు. Turmeric ధర పడిపోయిన

విషయం నిజమే. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పితే సోదరీమణులు క్షమించాలని మనవి చేస్తున్నాను చాలా మంది స్త్రీలు పసుపు వ్రాయడం మానివేసి మగవాళ్ళకు సమానంగా face powder వేయడంవల్ల పసుపు యొక్క ధర తగ్గిపోయింది అంతే కంటె ఏమీలేదు. కాని దీనిని విదేశాలలో కొన్ని పదార్థాలలో కలుపుతున్నారు అయితే ఈ ఏడు Suez canal block అవడంవల్ల turmeric ధరలో కొంత extraordinary fall వచ్చినమాట నిజమే. మళ్ళీ త్వరలో recoupe అవుతుందని అనుకొంటున్నాము. Permanent గా పడి పోతుందేమో, 40, 50, వందరూపాయలకు పైగా లేచేది లేదు. అంటె 6 నయాపైసలు ఎలా మార్చాలనే విషయము ప్రభుత్వం ఆలోచిస్తుంది. ప్రభుత్వానికి అధికారం ఉన్నది. సమయాను కూలంగా తప్పకుండా ఆలోచిస్తారని మాత్రము నేను కోటిరెడ్డిగారికి మనవిచేస్తున్నాను తరువాత సూర్యనారాయణరాజుగారు బెల్లంమీద single purchase point tax వేయడంవల్ల ఎక్కువౌతుందని అన్నారు. ఎక్కువ అవడానికికాదు వేయడము. ఈ విషయం మొన్ననే మనవిచేశాను. పదివేల బస్తాలు ఒక మిల్లులో ఒక ప్రక్కన పెడతాను. 5 వేల బస్తాలు ఒక ప్రక్కన ఉంటాయి పదివేల మీద మనకు tax వస్తుంది. మిగిలిన అయిదువేలు సూర్యనారాయణరాజుగారింట్లో వివాహమట. అక్కడికి పంపించామంటారు. కాని అదే రాత్రి లారీకి ఎక్కించి మద్రాసు వెళ్ళిపోతుంది, హిందూపుర ద్వారానో, నెల్లూరు ద్వారానో. 'దీనిని check చేసుకోవద్దు. దీనికి ఒకటి చేశాము. West Godavari లో main exporting centre లో, ఈ మధ్యన నాలుగు నెలలో మాకు 30 లక్షల రూపాయలు tax ఎక్కువ వచ్చింది. అందువల్ల దీనికి తగినటువంటి check ఇంకా ఎక్కువచేయాలి. దానిని గురించి మేము తగిన చర్య తీసుకొంటామని వారికి మనవిచేస్తున్నాను. ఎప్పుడైనా దీనికి కూడా ధరలు పడిపోవడం జరిగితే అప్పుడు దీన్ని గురించి ఆలోచించవచ్చు. తరువాత మిగిలినవన్నీ rate of taxes ను గురించిన suggestions కు ఇవన్నీ సెలెక్టు కమిటీవారు ఆలోచిస్తారు. రాజేశ్వరరావుగారు మళ్ళీ 'లా గురించి మాట్లాడారు. లాయర్ల మీద interest రాజేశ్వరరావుగారికి ఉండటం న్యాయమే. వారికి కొంచెం పని కల్పించాలి. forms ఇవ్వాలి. ఇవన్నీచేయాలి District Judges ను పెట్టాలన్నారు. దానివల్ల వచ్చేనష్టం cost of litigation ఎక్కువగుతుంది. ఇది ఎంత తగ్గిస్తే అంత మంచిదని నా కోరిక. ప్రధానమైన కారణం, uniform interpretation రాదు. ప్రతి కేసు మీద హైకోర్టుకు reference కు వెళ్ళాలి. అన్నమాట. లేకపోతే వేసినది ఒప్పుకొని యిచ్చుకోవాలి. Procedure ఏదైనా cumbesome గా ఉంటే స్టేజెస్ తగ్గించుటకు ఆలోచించటానికి నాకు అభ్యంతరంలేదు. గాని డిస్ట్రిక్టు్సకు jurisdiction యిచ్చి దీనిని భాగించుటకు వీలులేదని మనవిచేస్తున్నాను. మిల్లర్సు గురించి, పెద్ద రైతుల గురించి ప్రగడ కోటయ్యగారు చెప్పినది యిప్పుడు నేను చెప్పిన సమాధానంతో ఉన్నది. తరువాత Cottage Industries గురించి hand pounded rice గురించి ఇదివరకు నా దృష్టి కి తీసుకువచ్చారు. దానిని గురించి ప్రభుత్వం ఆలోచించి తగ్గ చర్య తీసుకుంటుంది. కొంతమంది చర్చలో ఏమి జరుగుతుందో చెప్పమని, "ఎందుకు

చెప్మన్నా కాదంటేనే నేను ఏమిచెప్పను 1953 సం. లో గోదావరిలో 65.4″ వరద వచ్చింది. గత సంవత్సరం 47′ వచ్చింది. ఈ ఏడు ఎంతవస్తుందో చెప్పటం కళా వెంకటరావు తరం కాదు— అక్కడ పుట్టి పెరిగినా కూడ. కొన్ని natural causes కూడా ఉంటాయి. ఇవ్వాళ land revenue 60 లక్షలు వస్తుందని అనుకొంటాము. తుపానులు పట్టి, వానలు కురిసి, వడగళ్ళు పడితే ఆదాయం తగ్గిపోతుంది. సకాలంలో వర్షాలు కురిసి బాగా పంటలు పండితే పాత బకాయి కూడా వసూలు అవుతుంది. ఇవన్నీ nature మీద ఆధారపడి ఉన్నాయి

సేల్సు టాక్సు బిల్లు వస్తోందని నేను 15 రోజుల క్రితం చెప్పాను. Press లో వచ్చింది. గౌరవ సభ్యులు అంతా పత్రికలు చదివేవారే కదా? అందులో చదువుకోవచ్చును. ఇక్కడకు వచ్చి కూర్చొన్న తరువాత పుస్తకాలు పట్టుకువచ్చి చదవడమంటే బాగుండదు. మనం ముందు prepare అయిఉండాలి. దీనిని గురించి information కావాలంటే మా వద్ద ఉన్నది ఈ పేరాసుకుగాని, సెలెక్టు కమిటీవారికిగాని యివ్వటానికి అభ్యంతరం లేదు. కాని pinpoint చేసి యిదే పైకి పట్టుకురమ్మంటే, ఏ commodity మీద ఎంత tax అయినదంటే, నా తరం కాదు చెప్పటానికి. Single Point Tax అయితే గాని లేకపోతే turn over లో కలిసిపోతుంది. ఉప్పు, పప్పు, మిర్చి, పంచదార వీటన్నింటికి కలిపి turn over ఉంటుంది. దీనికెంతయినదీ చెప్పమంటే ఎవరితరమూ కాదు చెప్పటానికి. ఎక్కడో ఆ విధంగా చేస్తున్నారంటే మాకు అంత సామర్థ్యంలేదు. అటువంటి సంజాయిషీ తయారు చేయుటకు వీలులేదు. General గా కావలసిన సంజాయిషీ యివ్వటానికి అభ్యంతరం లేదు.

*Mr. Speaker* : The question is :

"That the Andhra Pradesh General Sales Tax Bill, 1957 be referred to a Select Committee consisting of the following Members :

1. Sri Kala Venkata Rao.
2. ,, S.B.P. Pattabhirama Rao.
3. Dr. B. Gopala Reddy.
4. Shri D. Sanjivayya.
5. ,, H. Ramalinga Reddy.
6. ,, P. Gopalu Reddy.
7. Sri T.G. Timmaiah chetti.
8. ,, Vasudev Krishnaji Naik.
9. ,, Seetaiah Gupta.
10. ,, K. Satyanarayana,

11. Sri P. Sundarayya.
12. ,, Pillalamarri Venkateswarlu.
13. ,, Ch. Rajeswara Rao.
14. ,, B. Rathnasabhapathi.
15. ,, B. Rama Reddi

The motion was adopted.

*Mr. Speaker* : The Select Committee will present its report before 19-4-1957. I nominate Sri Kala Venkata Rao as Chairman of the Select Committee.

*The House then adjourned till Half Past Eight of the Clock on Wednesday, the 17th April* 1957.